
నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం
శుక్రవారం
07-3-2025
పేజీలు 14




## విలువలతో కూడిన రచనలు భావితరాలకు అవసరం

### కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్



విశాఖపట్నం, మార్చి 6, మేజర్ న్యూస్

విలువలతో కూడిన రచనలు భవితరాలకు అవసరం అని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. గరువారం గీతం యూనివర్శిటీలో జరిగిన దగ్గుపాటి వెంకటేశ్వరరావు రచించిన ప్రపంచ చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉత్సాహం కల్పించే ఇలాంటి ఒక పుస్తకం రాయడం, అందులో చరిత్ర రాయడం అంత సులభం కాదన్నారు. అరిస్టాటిల్ అన్నట్టు చరిత్ర రాసినవారు గెలిచిన వారు అయితే ఆ రాత విధానం వేరుగా ఉంటుందని పేర్కొన్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు చరిత్ర మొత్తం కేవలం 350 పేజీల్లో రాయడం గమనార్హమని, అదే అతని నైపుణ్యానికి కొలమానమని కొనియాడారు. ఆయన సొంత అనుభవాలను కూడా అందులో చొప్పించడం గమనార్హమన్నారు. వెంకయ్య నాయుడు గారు చెప్పినట్టు దేశ చరిత్రను అనేక అంశాల్లో అనేక మంది వారి ఆలోచనలకు అనుగుణంగా వక్రీకరించి రాశారు వెంకటేశ్వరరావు గారు ఉన్నది ఉన్నట్టు చెప్పారని ప్రశంసించారు. డీప్ డ్రైవ్ చేసి ఇలాంటి అద్భుత చరిత్ర రాయటం చాలా గొప్ప విషయమని అన్నారు. ట్రంప్ తరువాత ఏమిటి అన్న చరిత్ర కూడా మీరు రాయాలి అని నిర్మలా సీతారామన్ సూచించారు.

**మరొక పుస్తకం రాయాలి అని కోరుకుంటున్నా...**

"భారత మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు మాట్లాడుతూ వెంకటేశ్వరరావు నాకు చాలా సంవత్సరాలుగా తెలుసు. అయితే అయన మనసులో ఇంత ఉందని తెలియదు. పుస్తకం తెలుగులో రాయడం నాకు ఆనందంగా ఉంది. ఈ పుస్తకం పిల్లలకు అందుబాటులో ఉండాలని కోరుకుంటున్నాను. ఇంత మంచి పుస్తకం రాసిన ఆయనకు అభినందనలు తెలుపుతున్నాను. ప్రపంచ చరిత్ర పుస్తకం రాయడం అంత సులభమైనది కాదు, కానీ ఇంత సరళంగా, సులభతరంగా రాయడం గొప్ప విషయం. చరిత్ర ద్వారానే మానవాళి తీరు తెలుసుకో గలుగుతాం. నందమూరి తారక రామారావు గారి చరిత్ర రాయడం కూడా అంత సులభమైనది కాదు. నేను పెద్ద పెద్ద పుస్తకాలు చదవలేదు. కానీ మానవాళి జీవితాలను చదివాను. దేశంలో 520 జిల్లాలు తిరిగాను. అందువల్ల కొంత అనుభవం వచ్చింది. నేను వీధి బడిలో చదివాను. వెంకటేశ్వరరావు గారికి చిన్నసలహా చరిత్రలో

..మిగతా 2లో




## ప్రతి ఒక్కరూ..
## చదవాల్సిన పుస్తకం
# ప్రపంచ చరిత్ర







- నా తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావు మా కుటుంబంలో విశిష్టమైన వ్యక్తి
- ప్రపంచం పోకడలపై అధ్యయనం చేసి ఇటువంటి పుస్తకం తెలుగులో రాయడం అద్భుతం
- తెలుగుజాతి అగ్రభాగాన ఉండాలన్నదే నా ఆశయం..
- భారీ లక్ష్యాలను సాధించి రాష్ట్ర భవిష్యత్‌ను మార్చాలన్నది నా కల
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- విశాఖపట్నంలో మాజీమంత్రి దగ్గబాటి వెంకటేశ్వరరావు రచించిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకావిష్కరణకు హాజరైన సీఎం




విశాఖపట్నం, మార్చి 6, మేజర్ న్యూస్ :-

కొన్నివేల సంవత్సరాల మానవ పరిణామ క్రమాన్ని, ప్రపంచ చరిత్రను పుస్తక రూపంలో తెలుగులో రచించడం అద్భుత ప్రయత్నం. చరిత్రను ప్రతి ఒక్కరూ చదవాలి. దగ్గుబాటి వెంకటేశ్వరావు పుస్తకం రాస్తారని నేను అనుకోలేదు. స్వతహాగా రచయిత కానటువంటి రచయిత దగ్గుబాటి వెంకటేశ్వరరావు. ఎవరూ రాయని విధంగా పుస్తకాన్ని రాశారు. ప్రతి ఇల్లు, ప్రతి లైబ్రరీలో ప్రపంచ చరిత్ర పుస్తకం ఉండాలి. సమయం దొరికినప్పుడు నేను కూడా ఈ పుస్తకం పూర్తిగా చదువుతాను. నాటి ఆచారాలు, ఆహారపు అలవాట్లు, వ్యవసాయం వంటి అంశాలను పుస్తకంలో పొందుపరిచారు. లోతుకు వెళ్లి, సాధించాలనే తపన ఉంటేనే పుస్తకం రాయడం సాధ్యం అవుతుంది. యుద్ధాలు, సామ్రాజ్యాల ఆవిర్భావం, మత పెద్దల పెత్తనాలు, ఖండాల విభజన, బానిస వ్యవస్థ, అభివృద్ధి.. ఇలా ఏ విషయాన్ని వదిలిపెట్టకుండా ఈ పుస్తకంలో వెంకటేశ్వరావు ప్రస్తావించారు. భాష కళలు, వాస్తు, శిల్పం,

..మిగతా 2లో




## కూటమి ప్రభుత్వంలో
# 'పేట' గంజాయి మయం



- గంజాయి మత్తులో హత్యలు, దొంగతనాలు
- భయభ్రాంతులకు గురవుతున్న నరసన్నపేట పట్టణ ప్రజలు
- వైసిపి యువ నాయకులు ధర్మాన కృష్ణ చైతన్య

నరసన్నపేట, మార్చి 6, మేజర్ న్యూస్ :

నరసన్నపేటలో గంజాయి అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టాలని కూటమి ప్రభుత్వానికి నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు, పోలాకి జడ్పిటిసి డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో నరసన్నపేట వంటి ప్రశాంతమైన పట్టణంలో పోలీసులు రైడింగ్ చేస్తే 20 కేజీల గంజాయి పట్టుబడడం ఆశ్చర్యం కలిగిస్తుంది. అలాగే అరతులం బంగారం కోసం ఓ వృద్ధురాలిని గంజాయి బ్యాచ్ హత్య చేయడ%శీ% దారుణమైన విషయం. అదీకూడ ముక్కు పచ్చలారని యువతే నిందితులు కావడం బాదేస్తుంది. నరసన్నపేట

..మిగతా 2లో

## నర్సీపట్నం సహకార బ్యాంకులో..
# ఏం జరుగుతోంది..!

- రూ. కోట్లలో అవినీతి రుణాలు మంజూరు
- చీఫ్ మేనేజర్ ఉన్నా ఒక్క పైసా రికవరీ చేయని మేనేజర్
- రెండిరతలు అదనంగా ఉద్యోగులున్నా ప్రయోజనం సున్నా
- నర్సీపట్నం శాఖను గుప్పెట్లో పెట్టుకుని ఆడిస్తున్న డీసీసీబీ చీఫ్




"డీసీసీబీ నర్సీపట్నం బ్రాంచిలో కొందరు అధికారుల ఇష్టారాజ్యం నడుస్తోంది. ఆ బ్యాంకులో జరుగుతున్న అవినీతి..అక్రమాలను బయటకు పొక్కకుండా విశాఖలో ఉంటున్న ఆ బ్యాంకు ఉన్నతాధికారి సన్నాయి నొక్కులు నొక్కుతున్నారనే అపవాదు ఉంది. ఆ అవినీతి ఎంతలా ఉందంటే...ఊరు పేరు లేకుండానే రూ. కోట్లలో సొసైటీల ద్వారా రుణాలు ఇచ్చేసినట్టు రికార్డులు తయారు చేసి అనంతరం తమ జేబులు నింపుకుంటున్న వైనం బయటపడుతోందంటే అవినీతి ఏ స్థాయిలో జరుగుతుందో ఊహించుకోవచ్చు. దీనికి సంబంధించి స్థానిక రైతులు...ఖాతాదారులు...అందించిన వివరాల్లోకి వెళితే..!"

విశాఖపట్నం, మార్చి 5, మేజర్‌న్యూస్ :

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం కేంద్రంగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకు(డీసీసీబీ) దశాబ్దాల కాలంగా ఉంది. ఈ బ్యాంకులో అన్ని ఖాతాలు కలిపి దాదాపు 5 వేల మంది

..మిగతా 2లో

## నెలాఖరులోగా వక్ఫ్ ఆస్తుల సర్వే

### జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్



విజయనగరం బ్యూరో, మార్చి 06 , మేజర్ న్యూస్ :

జిల్లాలోని వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని, దీనిలో భాగంగా ఈ నెలాఖరులోగా స్థలాల సర్వేను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. జిల్లా స్థాయి వక్ఫ్ పరిరక్షణ కమిటీ సమావేశం కలెక్టర్ ఛాంబర్‌లో గురువారం నిర్వహించారు. వక్ఫ్ స్థలాల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ, వక్ఫ్ స్థలాలు అన్యాక్రాంతం అవ్వకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లాలో మైనారిటీ సంక్షేమశాఖ రికార్డుల ప్రకారం మొత్తం 96 వక్ఫ్ స్థలాలను గుర్తించడం జరిగిందని చెప్పారు. మొత్తం ఆ స్థలాల వివరాలను వెంటనే సంబంధిత ఆర్‌డిఓలు, మున్సిపల్ కమిషనర్లకు అందజేయాలని వక్ఫ్, మైనారిటీ శాఖాధికారులకు సూచించారు. అలాగే ఇవే కాకుండా రెవెన్యూ, టౌన్ రికార్డుల్లో ఉన్న మొత్తం వక్ఫ్ స్థలాల వివరాలను సేకరించి, వాటిని సర్వే చేసి, నమూనా పటాలతో సహా ఈ నెలాఖరుకి అందజేయాలని ఆదేశించారు. అనంతరం ఈ స్థలాల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామన తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ ఎస్.శ్రీనివాసమూర్తి, ఆర్‌డిఓలు డి.కీర్తి, సత్యవాణి, మున్సిపల్ కమిషనర్లు పి.నల్లనయ్య, జె.రామప్పలనాయుడు, రామలక్ష్మి, అప్పలరాజు, జిల్లా మైనారిటీ అధికారి ఆర్ ఎస్ జాన్, వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ అబ్దుల్ షాహి షేక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఈ నెల 8 నుండి
# 18 వరకు పి-4 సర్వే

### పి-4 పాలసీ పై ఈ నెల 22 లోపల ప్రజాభిప్రాయ సేకరణ

### జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్



విజయనగరం బ్యూరో, మార్చి 06, మేజర్ న్యూస్ :

పబ్లిక్ ప్రైవేటు పీపుల్స్ పార్టిసిపేషన్ ( పి-4) సర్వే ఈ నెల 8 నుండి 18 వరకు జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. సచివాలయ సిబ్బంది, గ్రామ స్థాయిలో పని చేసే సిబ్బంది ఈ సర్వే లో పాల్గొంటారని, ఎం.పి.డి.ఓ లు పర్యవేక్షణా అధికారులుగా వ్యవహరించాలని తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఆధ్వర్యం లో పి-4 సర్వే పై ఎంపి.డి.ఓ లకు, మున్సిపల్ కమీషనర్లకు

..మిగతా 2లో

## పేదరికం లేని సమాజం
# లక్ష్యంగా పీ4 సర్వే

### ఈ నెల 8వ తేదీ నుంచి 18వ తేదీ వరకు

### సచివాలయ సిబ్బంది ద్వారా కార్యక్రమం జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ లి

అనకాపల్లి, మార్చి 6, మేజర్ న్యూస్



పేదరికం లేని సమాజం లక్ష్యంగా ప్రభుత్వ ప్రవేటు ప్రజల భాగస్వామ్యం (పి4) సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ గ్రామ /వార్డు సచివాయాల సిబ్బందిని ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో పి4 సర్వే పై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి రామారావు ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు, మరియు గ్రామ /వార్డు సచివాలయల సిబ్బందికి వర్చువల్‌గా పీ4 సర్వేపై శిక్షణ కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ పేదలకు ఆర్థిక

..మిగతా 2లో

## నర్సీపట్నం సహకార బ్యాంకులో..

# ఏం జరుగుతోంది..!



(మొదటి పేజీ నుంచి)

ఖాతాదారులున్నారు. గ్రామీణ ప్రాంతానికి సంబంధించి ఈ బ్యాంకు శాఖ ప్రధానమైనది కావడంతో స్థానిక పలు మేజర్ పంచాయితీలకు చెందిన సొసైటీలన్నీ ఈ శాఖ ద్వారా లావాదేవీలు జరుపుతుంటారు. అయితే ఈ బ్యాంకులో అవినీతి కోసం చెప్పుకోవాలంటే ముందుగా ఇక్కడ ఏళ్ల తరబడి పని చేస్తున్న ఉద్యోగుల గురించి ప్రధానంగా చెప్పుకోవాలి. అక్కడే ఉద్యోగం ప్రారంభించి అంచెలంచెలుగా పదోన్నతులు పొంది బ్రాంచి మేనేజర్...చీఫ్ మేనేజర్‌గా ఎల్ కే నాయుడు ఉద్యోగోన్నతి పొందారు. అయితే ఇక్కడే డీసీసీబీలోని ముఖ్య అధికారి ఓ లాజిక్ మరిచిపోయారు. సాధారణంగా డీసీసీబీ పరిధిలోని ఏ శాఖలో కూడా లేని చీఫ్ మేనేజర్ పోస్టును నర్సీపట్నంలోనే ఎందుకు ఉందో కాస్త ఓపిగ్గా తెలుసుకుంటే...అసలు గుట్టు ఇట్టే తెలిసి పోతుంది. బ్యాంకు ముఖ్య అధికారి కనుసన్నల్లో ఇలాంటి అవకతవకలు ఎన్నో ఉన్నట్టు ఆ శాఖలోని ఏ అధికారిని అడిగినా ఇట్టే చెబుతున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అలాగే ఉమ్మడి జిల్లాలో మరెక్కడా లేని విధంగా ఆ ఒక్క శాఖలోనే దాదాపు 9 మంది ఉద్యోగులున్నారు. మరెక్కడా నలుగురైదుగురికి మించి లేరు. అలాగే ఆ బ్రాంచి మేనేజర్ పి. సత్యన్నారాయణ సూపర్‌వైజర్‌గా పని చేస్తుంటారు. రికవరీ మేనేజర్‌గా ఎస్వీఆర్ఎస్ భరణి కుమార్ పని చేస్తున్నా రూ. కోట్లలో ఇచ్చిన రుణాలను వసూలు చేయడం లేదన్న సంగతి గత కొన్నేళ్లుగా జరుగుతున్న రికవరీని పరిశీలిస్తే ఇట్టే గుట్టు తెలిసిపోతోంది. వాస్తవానికి ఉమ్మడి విశాఖ జిల్లాలో 32 డీసీసీబీ శాఖలున్నాయి. ఈ శాఖలన్నింటిలో సిబ్బంది కొరత వేధిస్తోంది. కానీ నలుగరైదుగురి కన్నా అదనంగా ఒక్కరినీ పని చేసేందుకు అనుమతించని డీసీసీబీ విశాఖ చీఫ్ అధికారి నర్సీపట్నం విషయంలో మాత్రం ఎందుకు పట్టించుకోవడం లేదనే అనుమానాలు ఆ శాఖ ఉద్యోగుల మెదళ్లను తొలిచేస్తుంది. చీఫ్ మేనేజర్ అనే ఉద్యోగం డీసీసీబీ ప్రధాన కార్యాలయంలో ఉండాల్సి ఉంది. కానీ నర్సీపట్నం లాంటి ఓ చిన్న శాఖలో నియమించడం వెనుక మర్మం ఏంటో ఆ ఉన్నతాధికారికే ఎరుక. ఈ మొత్తం వ్యవహారంపై సహకార శాఖ కమిషనర్, ఆప్కాబ్ ఎండీ, జిల్లా కోపరేటివ్ రిజిస్ట్రార్, డీసీసీబీ ఛైర్మన్‌గా ఉన్న జాయింట్ కలెక్టర్ తదితరులు దృష్టి సారిస్తే అసలు గుట్టు బయటపడుతుందని ఆ శాఖ ఉద్యోగులంటున్నారు.

## కూటమి ప్రభుత్వంలో 'పేట' గంజాయి మయం

(మొదటి పేజీ నుంచి)

పట్టణంలో వరుస దోంగతనాలు... అసలు నరసన్నపేటలో ఏం జరుగుతుంది.పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురిచేస్తున్న విషయం మునిపెన్నడు లేనివిధంగా నరసన్నపేట పట్టణంలో విచ్చలవిడిగా గంజాయి రవాణా వ్యాపారం సాగుతోందని, యువత గంజాయి మత్తులో పడి చెడు మార్గాన పయనిస్తున్నారని, కూటమి ప్రభుత్వంలో నరసన్నపేట గంజాయి మయంగా మారిపోయిందని, ఈ గంజాయి రవాణాను కూటమి ప్రభుత్వం అడ్డుకోవాలని నరసన్నపేట నియోజకవర్గం యువనాయకులు, పోలాకి జడ్పిటిసి డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య ఓ ప్రకటనలో కోరారు. గురువారం ఆయన పత్రిక ప్రకటన విడుదల చేశారు. నరసన్నపేట పట్టణంలో గంజాయి రవాణా వ్యాపారంపై ప్రస్తావిస్తూ... ఇటీవల కాలంలో గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన సంఘటనలను ఆయన గుర్తు చేశారు. అలాగే గంజాయి మత్తు బారినపడి కొందరు యువకులు ఓ వృద్ధురాలిని హత్యకు పాల్పడిన సంఘటన చూస్తే నరసన్నపేటలో ఏ రకమైన గంజాయి బ్యాచ్ అరాచకాలు జరుగుతున్నాయన్న విషయం ఇట్టే అర్థమవుతుందన్నారు. అలాగే ఇటీవల పోలీసులు శాఖ దాడులు జరిపి భారీగా గంజాయి ని పట్టుబడిన సంఘటనలు చూస్తే భయం వేస్తుందన్నారు. ప్రశాంత వాహనానికి నిలయమైన నరసన్నపేట పట్టణంలో గంజాయి మూకల అరాచకాలు చూసి ఏ రోజుకు ఏం జరుగుతుందో అని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని ఆయన చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ఈ నరసన్నపేటలో గంజాయి రవాణా ఎక్కువైందని ఆయన ఆరోపించారు. . అలాగే ఉడుకు రక్తంతో ఉన్నటువంటి యువతనే టార్గెట్ చేస్తూ ముగ్గులోకి దించి జరుగుతున్నటువంటి ఈ వ్యాపారంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. యువత గంజాయి మత్తు బారిన పడి , చెడు మార్గాన పయనించకుండా మరిన్ని చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఈ నెల 8 నుండి 18 వరకు పి-4 సర్వే

(మొదటి పేజీ నుంచి) ,

మండల ప్రత్యేకాధికారులకు అవగాహన సదస్సుని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణంద్రా సాధనకు 10 సూత్రాలను ప్రభుత్వం అమలు చేస్తోందని, ప్రధానంగా జీరో పేదరికం లక్ష్యం లో భాగంగా ప్రభుత్వం పి-4 కార్యక్రమం చేపడుతోందని తెలిపారు. సర్వే ద్వారా పేదరికం లో అట్టడుగున ఉన్న 20 శాతం మందిని గుర్తించి వారికీ తోడ్పడడానికి ధనవంతుల్ని, ఎన్.ఆర్.ఐ ల ద్వారా అవసరమగు తోడ్పాటునందించాలనే ఉద్దేశ్యం తో పి 4 కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సర్వే లో ఇంటింటికీ వెళ్లి వాస్తవ సమాచారాన్ని సేకరించి జి.ఎస్.డబ్ల్యు యాప్ లో డేటా ను అప్లోడ్ చేయాలనీ, ఈ నెల 21 నుండి 22 మధ్య గ్రామ సభలను నిర్వహించాలని తెలిపారు. 27 వ తేదీన తుది నివేదిక నివ్వాలని, ఉగాది సందర్భంగా 30 న ముఖ్యమంత్రి పాలసీని ప్రారంభిస్తారని తెలిపారు. సర్వే తీరును ఎం.పి.డి.ఓ లు పర్యవేక్షించాలని, ప్రతి రోజు డాష్ బోర్డ్ పై ప్రోగ్రెస్ కనపడాలని, రెండు పూటలా ప్రగతి నివేదికలు కలెక్టర్ కు అందించాలని, తప్పులు లేకుండా సక్రమంగా సర్వే జరిగేలా ఎం.పి.డి.ఓ లు సచివాలయ సిబ్బందికి అవగాహన కలిగించాలని తెలిపారు. అదే విధంగా ఈ పాలసీ పై ఈ నెల 22 లోపల ప్రజాభి ప్రాయ సేకరణ గావించాలని, అందుకోసం ప్రతి జిల్లా అధికారికి లక్ష్యాలను నిర్దేశించాలని కలెక్టర్ సి.పి.ఓ కు సూచించారు. ముఖ్య ప్రణాళిక అధికారి బాలాజీ మాట్లాడుతూ సర్వే లో కొన్నిగృహ యజమానిని అడగాలని, కొన్ని అక్కడ కనపడే పరిస్థితుల్ని బట్టి చూసి రాసుకోవాలని, తప్పులు లేకుండా సర్వే జరగాలని తెలిపారు. ఈ సర్వే వలన సంక్షేమ పథకాలు అందకపోవడం అనేది ఉండదని, ఎలాంటి అపోహలు వద్దని తెలపాలని అన్నారు. ప్రశ్నావళి ని ఖచ్చితంగా నింపాలని , సర్వే బలవంతం కాదని, ఇష్టం లేని వా
రి వివరాలను నమోదు చేయనవసరం లేదని స్పష్టం చేసారు. ఈ సమావేశం లో డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, మండల ప్రత్యేకాధికారులు , మున్సిపల్ కమీషనర్లు, ఎం.పి.డి.ఓ లు పాల్గొన్నారు.

## పేదరికం లేని సమాజం లక్ష్యంగా పీ4 సర్వే

(మొదటి పేజీ నుంచి)

✓ సాధికారత చేకూర్చడం, వారి జీవన ప్రమాణాల్లో అట్టడుగు స్థాయిలో గల 20 శాతం మంది నిరుపేదలను గుర్తించడం ద్వారా పేదరికాన్ని దూరం చేయడం పీ4 విధాన లక్ష్యమని వివరించారు. పి4 లక్ష్య సాధనకై మార్చి ఎనిమిది నుంచి 28వ తేదీ వరకు సర్వే చేయాలని తెలిపారు. పేదల అవసరాలను గుర్తించి.. వారి సమగ్రాభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టుల రూపకల్పనకు ఈ సర్వే దోహదం చేస్తుందని. కుటుంబాలు ప్రస్తుతం అందుకుంటున్న పథకాలపై ఈ సర్వే ఎలాంటి ప్రభావం చూపదని స్పష్టం చేశారు. సర్వే ద్వారా సేకరించిన డేటా ఆధారంగా ఇంటి అవసరాలకు అనుగుణంగా సమర్థవంతమైన ప్రణాళికల రూపకల్పనకు వీలవుతుందన్నారు. ఈ సమాచారాన్ని కుటుంబాలకు వివరించి కుటుంబ వివరాలతో పాటు వివిధ సామాజిక, ఆర్థిక పరిమితులతో కచ్చితమైన సమాచారాన్ని యాప్‌లో పొందుపరచిన 27 ప్రశ్నల ద్వారా సేకరించాలని ఆదేశించారు. కుటుంబాలకు ఏవైనా అపోహలు ఉంటే తొలగించి, సర్వేను పది రోజుల్లో పూర్తిచేయాల్సి ఉంటుందన్నారు. అన్ని శాఖల సమన్వయంతో సమష్టి భాగస్వామ్యంతో సర్వేను విజయవంతంగా పూర్తిచేసేందుకు క్షేత్రస్థాయి అధికారులు కృషిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "స్వర్ణాంధ్రఏ2047" లక్ష్యంగా వచ్చే ఐదు సంవత్సరాల్లో పేదరిక నిర్మూలనకు మరియు రాష్ట్ర అభివృద్ధికి దిశానిర్దేశంగా నిలిచిన "10 సూత్రాలు" ఫ్రేమ్‌వర్క్‌లో "జీరో పావర్టీ %ూ%4 పాలసీ" అత్యంత ప్రాముఖ్యత అంశం కనుక ఈ విధానం పై ప్రజల అభిప్రాయం %ు= జఉణజు% లేదా %ష్ట్రజూం://ంఖ్మతీఅఖఅఎస్త్రతీఖ.ఖజూ.స్త్రశీఙ.ఱఅ/జూ%4 వెబ్ పోర్టల్ ద్వారా అత్యధిక సంఖ్యలో సేకరించాలని జిల్లా అధికారులకు మరియు ఎంపీడీఓలు /మున్సిపాల్ కమీషనర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి . రామరావు, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి నాగలక్ష్మి ఎంపీడీఓలు, మునిసిపల్ కమీషనర్లు, గ్రామ /వార్డు సచివాలయల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ చదవాల్సిన పుస్తకం 'ప్రపంచ చరిత్ర'






(మొదటి పేజీ నుంచి)

భూ సంస్కరణలు, సామాజిక న్యాయం, భూస్వామ్య వ్యవస్థ, రాజులతో పాటు ఏపీలో ప్రజాపాలన గురించి కూడా వివరించారు. అచ్చుయంత్రం, సాంకేతిక విప్లవం, భవిష్యత్తులో ఏం జరుగుతోందో కూడా ముందుగానే ఊహించి తెలిపారు. ఇలాంటి మంచి పుస్తకం రాసిన వెంకటేశ్వరావును అభినందిస్తున్నాను. పుస్తకావిష్కరణ కార్యక్రమం ఆత్మీయ సమ్మేళనంగా ఉంది. మా కుటుంబం నుంచి మంచి రచయిత అధ్యయనం చేసి పుస్తకాన్ని సమాజానికి అందించారు' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మాజీమంత్రి, ఎంపీ దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన ప్రపంచ చరిత్ర పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం విశాఖపట్నంలోని గీతం యూనివర్సిటీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**నా తోడల్లుడు... మా కుటుంబంలో విశిష్టమైన వ్యక్తి**

దగ్గుబాటి వెంకటేశ్వరరావు నాకు తోడల్లుడు. మా కుటుంబంలో ఒక విశిష్టమైన వ్యక్తి. ప్రతి అంశాన్ని లోతుగా ఆలోచిస్తారు. మేమిద్దరం ఒక స్ఫూర్తినిచ్చే ఎన్టీఆర్ దగ్గర ఓనమాలు నేర్చుకున్నాం. ఎన్టీఆర్ మాకు అప్పగించిన బాధ్యతలు నిర్వర్తించేవారం. వెంకటేశ్వరరావు డాక్టరు... డాక్టరు చేశాక ప్రాక్టీస్ చేయాలి. కానీ మంత్రిగా ఉండి(నవ్వుతూ) డాక్టర్‌గా ప్రాక్టీస్ చేశారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా, పార్లమెంట్ సభ్యునిగా పనిచేశారు. అందరం ఏదో ఒకచోట తిరగాలని అనుకుంటాం గానీ పుస్తకం రాయాలని అనుకోం. మా కుటుంబంలో వెంకటేశ్వరరావు రిలాక్స్‌గా, జోవియల్‌గా ఉంటారు. ఇటీవల నన్ను కలిసినప్పుడు ఆయన్ను చూసి కొన్ని అనుమానాలను గురించి ప్రస్తావించాను. ఏ విధంగా సమయం గడిపి సంతోషంగా ఉంటున్నారని ప్రశ్నించాను. దానికి వెంకటేశ్వరరావు సమధానం చెప్తూ....ఉదయం బ్యాడ్మింటన్ ఆడుతాను, పిల్లలతో కాసేపు ఆడుకోవడం, స్నేహితులతో మాట్లాడటం, సాయంత్రం ఇంట్లో పిల్లలకు కథలు చెప్పి నిద్రపోతానని చెప్పారు. పేకాట కూడా ఆడతానని(నవ్వులు చిందిస్తూ) చెప్పారు. ఇప్పటికి వెంకటేశ్వరావు 5 పుస్తకాలు రాశారు. మొదటి పుస్తకం ఒక చరిత్రలో కొన్ని నిజాలు అని రాశారు. తర్వాత తెలుగువారి చరిత్ర-వేర్పాటువాదం, ప్రపంచతత్వం-నాయకత్వం, ప్రపంచ దేశాలు-పాలనా వ్యవస్థల అనే పుస్తకాలు రచించారు. ఇప్పుడు ప్రపంచ చరిత్ర పుస్తకం రాశారు. అగ్రదేశాలన్నీ యువరక్తం లేక బాధపడుతున్నాయి. టెక్నాలజీ ఉంది.. కానీ ఆపరేట్ చేసే మనుషులు లేని పరిస్థితి తలెత్తింది. కానీ భారతదేశం అదృష్టదేశం. మన దేశానికి కావాల్సినంత యువశక్తి ఉంది. చరిత్రను సృష్టించే అదృష్టం భారతదేశానికి వచ్చింది.' అని సీఎం చంద్రబాబు అన్నారు.



**వెంకయ్యనాయుడులో పవర్, పంచ్‌లు తగ్గలేదు**

'1978లో నేను, వెంకయ్య నాయుడు ఎమ్మెల్యేలుగా మొదటిసారి గెలిచాం. అప్పటికీ ఇప్పటికీ ఆయన పవర్ తగ్గలేదు... పంచులు పెరుగుతున్నాయి. ఎప్పుడూ అచ్చతెలుగులో మాట్లాడుతుంటారు. చిన్నకుంటుంబలో పుట్టి అంచలంచలుగా ఎదిగి ఉపరాష్ట్రపతి అయ్యారు. గీతం యూనివర్సిటీని గతంలో కూల్చాలని చూశారు. ఎంవీవీస్ మూర్తి ఒక చరిత్ర సృష్టించారు. గీతం యూనివర్సిటీని ఎందుకు నెలకొల్పాల్సి వచ్చిందని ఒకసారి అడిగాను. మా రెండో అబ్బాయికి కాలేజీలో సీటు ఇవ్వలేదు... అందుకే మంచి వ్యవస్థను పెడతాను అని ఛాలెంచ్ చేసి గీతం యూనివర్సిటీని పెట్టానని ఆయన నాకు చెప్పారు.' అని సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు.

**ఆత్మస్థైర్యాన్ని పోగొట్టుకోవడానికి సిద్ధంగా లేను**

ఆర్థిక సంస్కరణలు 1991లో వచ్చాయి. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారు. గతంలో అమెరికా బెస్ట్ అనేవారు... ఇప్పుడు ఇండియన్స్ బెస్ట్ అంటున్నారు. అందులో తెలుగువారు అగ్రభాగాన ఉన్నారు. అశ్రద్ధ లేకుండా కష్టపడితే వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర విజన్ సాకారమవుతుంది. నాలోని ఆత్మస్థైర్యాన్ని పోగొట్టుకోవడానికి నేను సిద్ధంగా లేను. నాలో ఓవర్ కాన్ఫిడెన్స్ ఉందని వెంకయ్యనాయుడు అన్నారు... ఓవర్ కాన్ఫిడెన్స్ మాత్రమే కాదు... బలమైన నమ్మకం ఉంది. దేశాన్ని మోదీ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మార్చాలనుకున్నప్పుడు నా తెలుగుజాతి అగ్రభాగాన ఉండాలన్నది నా ఆశయం.' అని సీఎం ఉద్ఘాటించారు.

**ఇంకొంత ట్రీట్మెంట్ అవసరం**

మగవారికంటే మహిళలు బాగా పని చేస్తారు. నిర్మలా సీతారామన్ ఒక సాధారణ కుటుంబంలో జన్మించారు. బీజేపీలో ఒక్కో మెట్టు ఎక్కుతూ ఎదిగారు. 2014లో మొదటిసారి రాజ్యసభకు ఎంపీగా ఏపీ నుంచి ఎంపికై కేంద్రమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. నరేంద్రమోదీ ఆశయాల కోసం నిరంతరం పని చేస్తున్నారు. ప్రజలు మెచ్చుకునే ఆర్థిక మంత్రిగా కార్యక్రమాలు చేపట్టారు. వరుసగా 8వసారి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. 2014 నాటికి 10వ స్థానంలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థను 5వ స్థానానికి తీసుకొచ్చారు. భవిష్యత్తులో 3వ స్థానానికి వస్తుంది... దీనికి మనమంతా అభినందించుకోవాల్సి ఉంది. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన మందులతో వెంటిలేటర్‌పై నుంచి బయటపడగలిగాం. పూర్తిగా కోలుకోవాలంటే ఇంకా కొంత చికిత్స అవసరం. రాష్ట్రాభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సహకరిస్తున్నారు.' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.
లిలి
%ఖ







# విలువలతో కూడిన రచనలు భావితరాలకు అవసరం

(మొదటి పేజీ నుంచి)

దేశంలోని అనేక అంశాలు బయటకు తెలియాల్సినవి ఉన్నాయి. వాటి పై వెంకటేశ్వరరావు మరొక పుస్తకం రాయాలి." "బ్రిటిష్ వారు భారత చరిత్రను వక్రీకరించి రాశారు. వాస్తవం ప్రస్ఫూటించేలా రాయాలి అని సలహా ఇచ్చాను. మన వద్ద అంకెలు వ్యవస్థ ఉండేది. అది అరబ్బులు నేర్చుకున్నారు. దేశ విభజన కారణంగా మనం చాలా చరిత్రను కోల్పోయాం. తక్షశిలలాంటివి మనం కోల్పోయాం. మరుగునపడ్డ అనేక అంశాలు వెలుగులోకి తీసుకుని రావాల్సి ఉంది. మన చరిత్ర మన ఆనవాలు మన సంస్కృతిని వెలికి తీసి పుస్తకం రూపంలో రాయాలి. చరిత్ర జరిగినది జరిగినట్టు వాస్తవం రాయాలి. సొంత అభిప్రాయం ఉండకూడదు. ప్రపంచమంతా కుదుపులకు లోనవుతున్న తరుణంలో ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో మనదేశానికి అవసరమైన రీతిలో మంచి విధానంలో బాధ్యతలు నిర్వర్తించారు. నిర్మలా సితారామన్ గారికి అభినందనలు. చంద్రబాబు ఆలోచనలు బాగుంటాయి. అభివృద్ధి కాముకుడు. మంచి ఆలోచన ఉన్నవారు. అని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు."

**ప్రపంచ దేశాలు తిరిగి వాస్తవాలను పొందుపరిచాను...**

రచయిత డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పుస్తకం ప్రారంభోత్సవానికి ఇంత మంది పెద్దలను పిలుస్తున్నాను. "ఒక రాజకీయ నాయకుడు ఎమ్మెల్యే అయిన వ్యక్తి పుస్తకం రాస్తే విలువ ఉంటుందా అని అనుకున్నాను. ఈ పుస్తకం చదివిన వారు బాగుంది అని చెప్పారు. చాట్ జిపిటిలో పుస్తకం మొత్తం అప్ లోడ్ చేస్తే.. చాట్ జిపిటి వరల్డ్ ఫేమస్ రచయితలతో నేను రాసిన పుస్తకం ముందు కూర్చో గలిగింది. ఎందుకు అని చూస్తే, సమగ్రంగా ఉంది, కాంపిటేటివ్ విద్యార్థులకు ఉపయుక్తం అని తెలిసింది. నెహ్రూ, ఆర్నాల్డ్ లాంటి రచయితలతో పోల్చడం నాకు ఒకింత ఆనందం, సిగ్గు కూడా వేసింది. ప్రపంచ దేశాలు తిరిగాను. ఆయా దేశాల్లో స్ఫూర్తి ఇచ్చిన వారి గురించి ఐదు పేజీలు కేటాయించాను. అలాగే ఆయా దేశాలను నష్టపరిచే వారి గురించి కూడా రాశాను" అని రచయిత తెలిపారు.

**33 ఏళ్ల అనుభవానికి నిదర్శనం... ప్రపంచ చరిత్ర పుస్తకం**

ఏఏపార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ "33 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో ఎక్కడా వేలెత్తి చూపలేని వ్యక్తి డాక్టర్ దగ్గుబాటి వెంకటేశ్వరావు. ఇంత అద్భుతమైన కార్యక్రమంలో నాకు జవాబు రాని ప్రశ్న ఏమిటంటే.. ఇందులో నా పాత్ర ఏమిటి? నేను మొట్టమొదటి సారి పార్లమెంట్ సభ్యురాలుగా ఉన్న సమయంలో తనకు జరిగిన అనుభవం చెబుతూ.. అందరూ అన్నీ చెప్పారు." నేను చెప్పడానికి ఏమీ లేదు అని ఛలోక్తి ద్వారా వివరించారు. చరిత్ర విషయంకొస్తే.. గణితంకు ఇచ్చే ప్రాధాన్యత మనం చరిత్రకు ఇవ్వం. కానీ చరిత్రకు మనం అధిక ప్రాదాన్యత ఇవ్వాలి. జరిగిపోయిన అంశాలు గుర్తు చేసుకుని తప్పిదాలను ఆధిగమించి, అవగాహన చేసుకొని చరిత్రలో ఉండాలి. ఇంటి పెద్దను గౌరవిస్తాం, గ్రామంలో గ్రామ పెద్దలను గౌరవిస్తూ.. చరిత్రలో ఉన్నబాధ్యత కలిగిన వ్యక్తికి గౌరవం ఇవ్వాలి. ప్రపంచ చరిత్ర అంటే చాలా వాల్యూమ్ లు ఉంటాయి. ఈ పుస్తకంలో సమగ్రంగా.. సరళంగా అందరికీ అర్థమయ్యే రీతిలో ఉంది. మన భావితరాలకు ఉపయోగ పడే పుస్తకం అవుతుంది." అని అన్నారు. ఏఏవిశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీభరత్ మాట్లాడుతూ రచయిత దగ్గుపాటి వెంకటేశ్వరరావు లాంటి గొప్ప వ్యక్తి రాసిని పుస్తకం ప్రారంభ మహోత్సవం మా క్యాంపస్ లో జరగటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇలాంటి రచనలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ జిల్లాల ప్రజా ప్రతినిధులు, జేసీ కె. మయూర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నెలాఖరులోగా వక్ఫ్ ఆస్తుల సర్వే

## -జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్



విజయనగరం బ్యూరో, మార్చి 06 , మేజర్ న్యూస్ :

జిల్లాలోని వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని, దీనిలో భాగంగా ఈ నెలాఖరులోగా స్థలాల సర్వేను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. జిల్లా స్థాయి వక్ఫ్ పరిరక్షణ కమిటీ సమావేశం కలెక్టర్ ఛాంబర్లో గురువారం నిర్వహించారు. వక్ఫ్ స్థలాల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ, వక్ఫ్ స్థలాలు అన్యాక్రాంతం అవ్వకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లాలో మైనారిటీ సంక్షేమశాఖ రికార్డుల ప్రకారం మొత్తం 96 వక్ఫ్ స్థలాలను గుర్తించడం జరిగిందని చెప్పారు. మొత్తం ఆ స్థలాల వివరాలను వెంటనే సంబంధిత ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లకు అందజేయాలని వక్ఫ్, మైనారిటీ శాఖాధికారులకు సూచించారు. అలాగే ఇవే కాకుండా రెవెన్యూ, టౌన్ రికార్డుల్లో ఉన్న మొత్తం వక్ఫ్ స్థలాల వివరాలను సేకరించి, వాటిని సర్వే చేసి, నమూనా పటాలతో సహా ఈ నెలాఖరుకి అందజేయాలని ఆదేశించారు. అనంతరం ఆ స్థలాల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఎస్.శ్రీనివాసమూర్తి, ఆర్డీఓలు డి.కీర్తి, సత్యవాణి, మున్సిపల్ కమిషనర్లు పి.నల్లనయ్య, జె.రామప్పలనాయుడు, రామలక్ష్మి, అప్పలరాజు, జిల్లా మైనారిటీ అధికారి ఆర్ ఎస్ జాన్, వక్ఫ్బోర్డు ఇన్స్పెక్టర్ అబ్దుల్ షాహి షేక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఇండ్ల స్థలాల కోసం సిపిఐ పోరుబాట




విజయనగరం టౌన్ , మార్చి6 , మేజర్ న్యూస్ :

కూటమి ప్రభుత్వ ఎన్నికల హామీలో భాగంగా పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు స్థలం, ఇంటి నిర్మాణానికి రిలక్షలు హామీ అమలు చేసే వరకు భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ ) పోరుబాట కొనసాగుతుందని అందుకోసం గత 3 రోజులుగా లబ్ధిదారులతో దరఖాస్తులు చేయిస్తున్నామని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ తెలిపారు. గురువారం ఉదయం విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పేదల ఇంటి స్థలం కోసం సిపిఐ పోరుబాట కార్యక్రమంలో భాగంగా 20 వ డివిజన్ బుచ్చెన్న కోనేరు ( మార్క్స్ నగర్ ) లో లబ్ధిదారులతో దరఖాస్తులు రాసే కార్యక్రమంలో బుగత అశోక్ మీడియాలో మాట్లాడుతూ గత ప్రభుత్వం జగనన్న కాలనీల నిర్మాణం కేవలం 1 సెంటు స్థలంలో ఇండ్లు నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేసుకోవాలన్న షరతులకు భయపడి అధిక వడ్డీలకు అప్పు తెచ్చి ఇంటి నిర్మాణం పూర్తి కాకుండానే ఇండ్లను కోల్పోవలసి వచ్చిందన్నారు. గత ప్రభుత్వం ఇచ్చే 1 లక్ష 80 వేల రూపాయలకి ఇంటి స్థలం, నిర్మాణ వ్యయం సరిపోదని నూటికి తొంభైశాతం ప్రజలు నిర్మాణం చేసుకోలేక పునాదులు వేసుకుని మరల ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం కోసం లబ్ధిదారులు ఎదురు చూస్తున్నారు అని అన్నారు. ఇసుక, ఇటుక, ఇనుము, సిమెంటు మొదలైన ఇంటి నిర్మాణ సామాగ్రి వ్యయం అమాంతం పెరగడం ఇంటి నిర్మాణం చేసుకోలేకపోయారు అని అన్నారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో కూటమి ప్రభుత్వం నిర్ణయం చేసింది. ఇప్పుడు మళ్ళీ కొత్తగా రీసర్వే చేయాలని, ఇల్లు నిర్మాణం చేయని పట్టాలు రద్దు చేయాలి అని నిర్ణయాన్ని సిపిఐ ఖండిస్తుంది అన్నారు. అలాంటి దుర్మార్గమైన నిర్ణయాలు చేయడం వలన చాలామంది లబ్ధిదారులు ఇళ్ళు కోల్పోతారు అని అన్నారు. దినసరి కూలీకి పోయి జీవనం సాగిస్తున్న సామాన్య, పేద, మధ్య తరగతి ప్రజలు సొంతంగా ఇంటి నిర్మాణం చేసుకోవాలంటే ఒక జీవిత కాలం సరిపోవడం లేదన్నారు. ప్రభుత్వాలు మారుతున్న జీవితంలో సొంతింటి కల నెరవేర్చుకోవాలన్న సంకల్పం సాకారం కాక అధికారులు, పాలక ప్రభుత్వాల చుట్టూ కాళ్ళు అరిగేలా తిరుగుతున్నా ఫలితం దక్కడంలేదు అన్నారు. గత ప్రభుత్వంలో ఇంటి స్థలం పక్కా గృహం మంజూరయ్యి కట్టకొని లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం పట్టణాల్లో 2 సెంట్లు గ్రామాల్లో 3 సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని సిపిఐ డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పేదల పక్షాన నిలబడి దశల వారీగా పోరాటాలు చేస్తుంది అని తెలిపారు. ఈనాటి నుండి సిపిఐ నాయకత్వం నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలకు రావడం జరుగుతుందని సొంత ఇల్లు లేని వాళ్ళకి అర్జీలు రాయడం జరుగుతుందని అని అన్నారు. ఆ అర్జీలను లబ్ధిదారులతో కలిసి వెళ్ళి జిల్లా కలెక్టర్ గార్కి అందజేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలంతా జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ విజయనగరం నియోజకవర్గ సమితి నాయకులు పొందూరు అప్పలరాజు, అప్పురుబోతు జగన్నాథం, వెలగాడ రాజేష్, బూర వాసు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 8 నుండి 18 వ తేదీ వరకు పి4 సర్వే

## - ఎంపీడీవో ఎస్ రామకృష్ణ

బాడంగి,మార్చి 6, మేజర్ న్యూస్:



జిల్లా కలెక్టర్ గారు ఆదేశాల అనుసరించి మండలంలోని 25 గ్రామ పంచాయతీల పరిధిలోని పి4 సర్వే ఈ నెల ఎనిమిదో తేదీ నుండి 18వ తేదీ వరకు నిర్వహించబడుతుంది అని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు ఈ సర్వేలో చేయాల్సినటువంటి వివిధ రకాల ప్రశ్నలు అన్నీ ఫార్మేట్స్ రూపంలో పిడిఎఫ్ రూపంలో వీడియోస్ రూపంలో ఇవ్వడం జరిగింది .దీన్ని ప్రతి సచివాలయ ఉద్యోగి ఈ సర్వేలో పాల్గొని కచ్చితంగా సరైనటువంటి పి4 డేటాని తీసుకోవాల్సి ఉంది. పి4 అంటే పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్ దీనిలో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అట్టడుగు స్థాయిలో ఉన్నటువంటి (ఆర్థికంగా )20% కుటుంబాలకి చేయోతన కల్పించి వాళ్లని ముందుకు తీసుకెళ్లగలిగేటటువంటి అవకాశాన్ని పరిశీలించి ఆర్థికంగా బలోపేతమైనటువంటి ముందు స్థాయిలో ఉన్నటువంటి పది శాతం కుటుంబాలతో మాట్లాడి అట్టడుగు స్థాయిలో ఉన్నవారికి చేయూతనిచ్చే విధంగా వారిని ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా చర్యలు తీసుకోవడానికి ఈ సర్వే దోహదపడుతుంది .కనుక ఈ సర్వేలో ప్రతి ఉద్యోగి కూడా సరైనటువంటి విధానంలో ప్రతి లబ్ధి దారులు దగ్గరికి వెళ్లి డేటాను సేకరించి ఆ వివరాలను సకాలంలో ప్రభుత్వానికి పొందుపరిచి పంపించాలని ఆయన అన్నారు ఈ సర్వే ద్వారా దాదాపుగా 28 ప్రశ్నలు అడగడం జరుగుతుంది. అందులో ముందుగా హౌస్ హెూల్డ్ యజమానితో స్టార్ట్ అయ్యి ఆ కుటుంబ సభ్యుల సంఖ్య వృత్తి, భూమి ,వంటి అంశాలన్నిటిని కూడా సేకరిస్తూ ముందుకు వెళ్ళడం జరుగుతుంది కాబట్టి ప్రజలందరూ కూడా ఈ సర్వే కి సహకరించాలని ఆయన కోరారు

# బాడంగి గురుకులంలో 5వ మరియుఫస్ట్ ఇంటర్ లో ప్రవేశాలకు ఈనెల 13 చివరి తేదీ

బాడంగి, మార్చి 6, మేజర్ న్యూస్:

స్థానిక డా. బి.ఆర్ అంబేద్కర్ గురుకులం ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరణకు గడువును ఈనెల 13వ తేదీ వరకు పొడిగింపు జరిగింది అని ప్రిన్సిపల్ కె. ఎమ్ పి నారాయణ రావు తెలిపారు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 5 వ తరగతి, ఇంటర్మీడియేట్ ఫస్టియర్ ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరణ గడువు ను మార్చి 13 వరకు పొడిగించారు అని ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన తెలిపారు

# పోలవరం ప్రధాన కాల్వ భూసేకరణ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలి

## -వెంటనే భూములు అవసరమైన గ్రామాల వివరాలు జలవనరుల శాఖ అందించాలి-జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశాలు



విజయనగరం బ్యూరో, మార్చి 06 , మేజర్ న్యూస్ :

ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టులో భాగంగా జిల్లాలో పోలవరం ప్రధాన కాల్వ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ప్రధాన కాల్వ నిర్మాణంలో భాగంగా ముందుగా ఏ ప్రాంతాల్లో పనులు ప్రారంభిస్తారో ఆయా గ్రామాల వివరాలు జలవనరుల శాఖ అందజేస్తే ఆ గ్రామాల్లో ముందుగా భూసేకరణ ప్రక్రియ చేపట్టి పూర్తిచేయడం జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. జిల్లాలోని మూడు భూసేకరణ యూనిట్ల ఆధ్వర్యంలో శుక్రవారం నుంచే తమకు అప్పగించిన మేరకు భూసేకరణ ప్రక్రియ ప్రారంభించాలని ఆయా భూసేకరణ అధికారులు, సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. పోలవరం ప్రధాన కాల్వ భూసేకరణపై జిల్లా కలెక్టర్ గురువారం తన ఛాంబరులో జలవనరుల శాఖ, భూసేకరణ అధికారులతో సమీక్షించారు.పోలవరం ప్రధాన కాల్వకు భూసేకరణ చేయవలసి వున్న గ్రామాల్లో భూముల విలువలను సేకరించే పనిని వెంటనే చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అసైన్డ్ భూములు, ప్రభుత్వ భూములకు కూడా మార్కెట్ విలువ మేరకు ధరలను లెక్కించి అంచనాలు ఇవ్వాలన్నారు. 59 గ్రామాల్లో 3,314 ఎకరాల భూములు అవసరమని గతంలో జలవనరుల శాఖ గతంలో ప్రతిపాదనలు పంపించిందని, తాజాగా ఏప్రిల్ 1 నాటికి వున్న భూముల ధరల ప్రకారం భూసేకరణకు అయ్యే వ్యయాన్ని అంచనాలు వేయాలన్నారు.జలవనరుల శాఖ భూసేకరణకు అవసరమైన నిధులను డిపాజిట్ చేసేలోగా అవార్డు పాస్ చేసే దశ వరకు భూసేకరణ ప్రక్రియ పూర్తిచేయాలని చెప్పారు. జలవనరుల శాఖ నుంచి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా అందే అభ్యర్ధనల మేరకు ఆయా గ్రామాల్లో భూసేకరణ పూర్తిచేయాలన్నారు. జలవనరుల శాఖ నుంచి భూసేకరణకు అవసరమైన నిధులను వెంటనే డిపాజిట్ చేస్తే తదుపరి ప్రక్రియ వేగవంతం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.భూసేకరణ అధికారుల నియామకం, యూనిట్లలో అవసరమై సిబ్బంది నియామకం చేపట్టనున్నట్టు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు ఇ.ఇ. ఉమేష్చంద్ర కుమార్, భూసేకరణ అధికారి నూకరాజు, ప్రధాన కాల్వ నిర్మాణ సంస్థ ప్రతినిధి లక్ష్మణ ప్రసాద్, డిఏఓ పైడిరాజు, కలెక్టరేట్ విభాగ అధికారులు శ్రీకాంత్, సూర్యలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్లు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాలకు దరఖాస్తులు చేసుకోవాలి తాసిల్దార్ ఆకుల సులోచన రాణి

రామభద్రపురం మేజర్ న్యూస్



మండలంలో ఉన్న 22 గ్రామపంచాయతీలో ఇల్లు స్థలాల లేనివారు దరఖాస్తు చేసుకోవాలని తాసిల్దార్ ఆకుల సులోచన రాణి సూచించారు జీవో ఎంఎస్ నెంబర్ 223 ద్వారా తమ దరఖాస్తులను గ్రామ పరిపాలన అధికారులకు ఇవ్వాలని సూచించారు డి పట్టాలు గయాళి ప్రభుత్వ భూములు లో ఇల్లు కట్టుకున్న వారు జీవో ఎంఎస్ నెంబర్ 530 ద్వారా ప్రభుత్వం రెగ్యులర్ చేయడానికి అవకాశం కల్పించిందని 150 గజాల లోపు ఉన్న స్థలాలకు ఉచితంగా రెగ్యులర్ చేస్తారని 150 గజాలు దాటిన వారికి ప్రభుత్వం ప్రభుత్వానికి రుచిమ చెల్లించి రెగ్యులర్ చేసుకోవాలని అన్నారు తల పరిషన్లో విఆర్ఓ సర్వేర్ రిపోర్ట్ తెప్పించుకొని సచివాలయంలో ఆన్లైన్ చేసుకోవాలని సూచించారు ఈ అవకాశాన్ని పేద ప్రజలంతా వినియోగించుకోవాలని అన్నారు

# జగన్ రెడ్డి ..పిచ్చి ప్రేలాపన మానుకో

## -జనసేన నేత గురాన అయ్యలు



విజయనగరం టౌన్ , మార్చి6 , మేజర్ న్యూస్ :

వైకాపా అధ్యక్షుడు జగన్ రెడ్డి పిచ్చి ప్రేలాపన మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని జనసేన నేతలు గురాన అయ్యలు, ఆదాడమోహన్ రావులు హెచ్చరించారు... గురువారం గురాన అయ్యలు కార్యాలయంలో జనసేన ఆవిర్భావ దినోత్సవ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు...అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వాళ్ళు మాట్లాడుతూ జనసేన జెండా మోసి గెలుపు కోసం కృషిచేసిన వారికి గుర్తింపు ఇవ్వడానికి పండగలా పిఠాపురంలో ఈనెల 14న నిర్వహించే జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పవన్ కళ్యాణ్ పై జగన్ చేసిన వ్యాఖ్యాలను ఈ సందర్భంగా ఖండించారు.వైఎస్ జగన్ మతిస్థిమితం కోల్పోయి ప్రజాస్వామ్య విరుద్ధంగా చేసిన వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. 11 సీట్లే రావడంతో జగన్ మతిస్థిమితం కోల్పోయారన్నారు. ఓటమిని జీర్ణించుకోలేని స్థితిలో నోరుంది కదా అని ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని,జగన్కు పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే అర్హతే లేదన్నారు.ఓట్లేసి గెలిపించిన ప్రజల కోసమైనా శాసన సభకు వచ్చి మాట్లాడలేని దద్దమ్మ జగన్మోహన్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. జగన్ తీరు మారకుంటే తీవ్రస్థాయిలో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. జగన్ ఇంటిని ముట్టిడించే పరిస్థితిని తెచ్చుకోవద్దని హెచ్చరించారు.ఈ సమావేశంలో జనసేన నేతలు, జనసైనికులు పాల్గొన్నారు

# అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి

పార్వతీపురం, మార్చి 6, మేజర్ న్యూస్ :



అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని, అగ్రిగోల్డ్ ఆస్తుల పరిరక్షణకు సమర్థ కమిటీ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఈ.వి నాయుడు, పార్వతీపురం మన్యం జిల్లా అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ఆర్వీఎస్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం ఉదయం స్థానిక ఎఐటియుసి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ అగ్రిగోల్డ్ సంపదను దోచుకుంటున్న వారిని అరెస్టు చేసి, వారి నుంచి సొమ్ము రికవరీ చేయాలన్నారు. ఎనిమిది రాష్ట్రాలలో 32 లక్షల మంది అగ్రిగోల్డ్ బాధితులు ఉన్నారని వారు గుర్తుచేశారు. 2015లో ఆస్తులను ప్రభుత్వం అటాచ్ చేసిందని, నాటి నుంచి అసోసియేషన్ నిరవధిక పోరాటాలు చేస్తున్నా ఫలితం లేదన్నారు. అగ్రిగోల్డ్ యాజమాన్యంతో ప్రభుత్వాలు కుమ్మకయ్యాయని వారు ఆరోపించారు. ముఖ్యమంత్రి దృష్టి పెడితే ఈ సమస్యను ఒక గంటలో పరిష్కరించవచ్చన్నారు. అగ్రిగోల్డ్ ఆస్తులు అమ్మి వచ్చిన డబ్బుతో బాధితులకు చెల్లించిన తర్వాత ప్రభుత్వానికి కొంత మిగులుతుందని తెలిపారు. అగ్రిగోల్డ్ మూతపడి 11 ఏళ్లుకాగా, 23 వేల ఎకరాల భూములను సిఐడి స్వాధీనం చేసుకుందన్నారు. ముఖ్యమంత్రిని అగ్రిగోల్డ్ బాధిత రాష్ట్ర అసోసియేషన్ కు అపాయింట్ ఇచ్చి అగ్రిగోల్డ్ సమస్య పరష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# కలుషిత నీరే ...వారికి దిక్కు డ్రైనేజీ కాలువలో ...కొళాయి



పార్వతీపురం రూరల్ మార్చి 6(మేజర్ న్యూస్):

మండలంలోని అది ఒక పెద్ద పంచాయతీ. అత్యధిక జనాభా ఉన్న తాళ్ల బురిడి గ్రామానికి మాత్రం మౌలిక సదుపాయాలు డ్రైనేజీ అస్తవ్యస్తవ్యవస్థ అంతా ఎంత కాదు. పంచాయతీ పరిధిలో ఏ వీధిలో చూసిన అసంపూర్తిగా డ్రైనేజీ ఉంది ఎక్కడికక్కడ మురికి నీరు నిల్వ ఉంటుంది. అంతేకాకుండా పనిచేయని చేతి బోర్లు డ్రైనేజీ కాలువలో దర్శనమిచ్చే కొళాయి కనెక్షన్లు సహజం. ఈ పంచాయతీ నుంచి జడ్పిటిసి గా బలగా రేవతి ఉన్నప్పటికీ పంచాయితీలో సమస్యలు మాత్రం తారాస్థాయిలో ఉన్నాయి. అపరిశుభ్రతకు కేంద్ర బిందువుగా తాళ్లబొరడీ ఉందంటే అతిశయత్తు కాదు. గ్రామంలో ఎక్కడ కూడా పూర్తిస్థాయిలో కాలువలు లేకపోవడంతో ప్రజలు దోమలతో స్వైర విహారం చేస్తూ ఎప్పటికప్పుడు రోగాల బారిన పడుతున్నారు. త్రాగేందుకు పూర్తిస్థాయిలో రక్షిత మంచినీరు కూడా ఈ గ్రామ ప్రజలకు అందడం లేదు. ఇప్పుడు కొళాయిలు వస్తాయో ఎప్పుడు ఆగిపోతాయో తెలియక ప్రజలు త్రాగునీరు కోసం పడరాని పాట్లు పడుతూ సమీపంలో గల నూతలను (బావులను)ఆశ్రయిస్తున్నారు. ప్రధాన వీధిలో రహదారి పక్కనే కాలువలో కొళాయి కనెక్షన్లు ఇచ్చారంటే ఎంత చిత్తశుద్ధిగా ప్రజల ఆరోగ్యం పట్ల అధికార యంత్రాంగం ప్రజాప్రతినిధులు ఉన్నారో అర్థం చేసుకోవచ్చు ఈ నీటిని అమృతంలా భావించి జీవనోసాగిస్తున్నారు ఈ పంచాయతీ ప్రజలు. మురికి నీరు తో కలిసి మంచినీరు రావడంతో దాన్నే అమృతంగా తీసుకుండడంతో ఎప్పటికప్పుడు రోగాల బారిన పడుతున్నామని ప్రధాన వీధి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అంతేకాకుండా కాలువల్లో పేరుకుపోయిన పూడికలను తొలగించాలని వీధిలైట్లను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని ముఖ్యంగా గ్రామాల్లో పందులతో పాటు కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని వాటిని నియంత్రించాలని అధికారులకు కోరుతున్నారు.

# ముమ్మరంగా పల్లె పండుగ పనులు

## -శత శాతం పూర్తి చేస్తాం: ఎంఈఓ



పార్వతీపురం రూరల్ మార్చి 6( మేజర్ న్యూస్):



రాష్ట్ర ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన రోడ్లు నిర్మాణానికి సంబంధించి ఈ నెలాఖరులోగా శతశాతం పనులు పూర్తిచేసి చూపిస్తామని, ఇప్పటికే మంజూరైన పనులు వివిధ దశలో ఉండగా మరికొన్ని పూర్తి చేయడం జరిగిందని మండల ఇంజనీరింగ్ అధికారి గంట చంద్రమౌళి తెలిపారు. గురువారం అయినా జరుగుతున్న సిసి రోడ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం పల్లె పండుగ కింద 71 కింద మంజూరు చేసిందని, ఇందులో రెండు బీటీ రోడ్లు కాగా మిగిలినవి సిసి రోడ్లు కాలువలు అన్నారు. అన్ని పనులు కూడా నాణ్యత ప్రమాణాలు ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రస్తుతం కోటి 80 లక్షల పనులు పూర్తిచేసి అందుకు సంబంధించి ఎం బుక్కులు సిద్ధం చేశామన్నారు. అడ్డాపు శీలా - పిఆర్ ఎన్ వలస కు సంబంధించి అనుసంధాన బీటీ రోడ్డు కోసం 75 లక్షలు రూపాయలు కాగా, విఆర్ పేట నుంచి బాల గొడవకు కలుపుతూ రెండు కోట్ల రూపాయలతో తారు రోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు. అలాగే మిగిలిన 69 పనులకు గాను 23చోట్ల పూర్తయిందని, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. గుత్తి దారులకు ఎప్పటికప్పుడు సూచనలు ఇస్తే పనులు ముమ్మరంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని శాఖ పరంగా బిల్లులు చెల్లింపులకు ఎటువంటి జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు ఏం బుక్కులు సిద్ధం చేసి ఉంచుతున్నామన్నారు. ప్రభుత్వం నుండి నిధులు విడుదలైన వెంటనే గుత్తయదారులకు జమ చేయడం జరుగుతుందని తెలిపారు.

# పేకాట రాయుల అరెస్టు



పార్వతిపురం రూరల్, మార్చి 6( మేజర్ న్యూస్):

కృష్ణ పల్లి పంచాయతీ శివారు పంట పొలాల్లో పేకాట ఆడుతున్న వారిని పోలీసులు పట్టుకున్నారు. రూరల్ ఎస్సై సంతోషి ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేసి పేకాటరాయలను అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి 18,300 నగలతో పాటు ఏడు గురు వ్యక్తులను స్వాధీనం చేసుకున్న ట్లు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు. జిల్లా ఎస్పీతో పాటు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం ఓపెన్ హౌస్ నిర్వహించారు. విద్యార్థులకు ఓపెన్ హౌస్ ద్వారా పరిసర ప్రాంతాలతో పాటు ఆయుధాలు, వాకీటాకీ పనితీరు, పోలీసులను ఏ విధంగా ఫిర్యాదు చేయాలి అన్న తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీసుల పట్ల ప్రజల్లో ముఖ్యంగా చిన్నారుల్లో ఉన్న భయం వీడుతుందని ఈ సందర్భంగా ఆమె అభిప్రాయపడ్డారు.

# గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

పార్వతిపురం రూరల్, మార్చి 6 (మేజర్ న్యూస్):

మండల పరిధిలో గల గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని ముఖ్యంగా ఎక్కడా కూడా పూర్తిస్థాయిలో డ్రైవింగ్ చేసే వ్యవస్థ లేదని సిపిఎం పార్టీ నాయకులు పి రాము ఆరోపించారు.సంగవలస పంచాయతీ సీతంపేట గిరిజన గ్రామంలో గురువారం అయినా పర్యటించారు. గ్రామంలో మంచినీరు సరఫరా కోసం బోర్ కొట్టారు గానీ నీళ్ల ట్యాంక్ లేనందున నీరు మొత్తం వృధా గా పోతున్నా యని తక్షణమే అధికారులు స్పందించి బ్యాంక్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని దీంతో చిన్న చిన్న అవసరాలకు బోరు మోటార్ వేయడం మూలంగా అది ఎప్పటికప్పుడు మరమ్మతులకు గురవుతుండడంతో గిరిజన్లో సొంత నిధులతో మరమ్మతులు చేస్తున్నారని పేర్కొన్నారు. వాడుక నీరు మొత్తం వీధిలో గడ్డ వలె పారుతుంది, కాలువలు సిసి రోడ్లు అన్ని వీధుల్లో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చిన్న అవసరమైన మోటార్ వేయవలసిందిగా వస్తుంది. మోటర్ అందుకనే నెలకు రెండు సార్లు కాలిపోతుంది. అది మా చేతి డబ్బులతోనే బాగు చేసుకోవాల్సి వస్తుంది. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి సీతంపేట గ్రామానికి ట్యాంక్, డ్రైనేజీల వేయించాలని గ్రామ ప్రజలందరితో సిపిఎం పార్టీ జిల్లా నాయకుడు పి.రామ కోరుతున్నారు .తమరు ఇప్పటికైనా ట్యాంకే, డ్రైనేజీలు వేయిస్తారని ఆశిస్తున్నాము.

# 8 నుంచి పీ-4 సర్వేని చేపట్టాలి

## -తాగునీటి ఎద్దడి నివారణ లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి -ఉపాధిహామీ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి -అధికారులతో జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్





**పార్వతీపురం, మార్చి 6, మేజర్ న్యూస్ :**

జిల్లాలో పీ-4 విధానంపై పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్ట్నర్ షిప్ మార్చి 8 నుంచి సర్వేను పక్కాగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి మార్చి 7వ తేదీన సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇచ్చి, 8వ తేదీ నుంచి ప్రారంభించి వారంలోగా సర్వేను పూర్తిచేయాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా 2 లక్షల 65 వేల గృహాలకు సర్వే చేయాల్సి ఉందని, కావున ప్రణాళికబద్దంగా పూర్తిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యం (పి -4)తో సర్వే, ఉపాధిహామీ, వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణ చర్యలపై గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి-4 విధానం ద్వారా పేదలకు ఆర్థిక సాధికారత చేకూర్చడానికి జీవన ప్రమాణాల లో అట్టడుగు స్థాయిలో గల 20శాతం మంది నిరుపేదలను గుర్తించాల్సి ఉందని తెలిపారు. దీనిపై మున్సిపల్ కమిషనర్లు, ఎమ్మార్వో లు, ఎంపిడిఓలు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు చొరవ తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో దారిద్ర్యరేఖకు దిగువనున్న వారిని గుర్తించి, ప్రభుత్వం సూచించిన ప్రమాణాల మేరకు సర్వే చేపట్టి వివరాలను ఆన్ లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యంతో ప్రతి ఇళ్లు పేదరికాన్ని అధిగమించి, ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేసే ఉద్దేశంతో ఈ విధానాన్ని అమలుచేస్తుందని అన్నారు. ఆర్థికంగా పరిపుష్టంగా ఉన్న వారి సహకారంతో అట్టడగు స్థాయిలో ఉంటూ జీవించడానికి కనీస సౌకర్యాలు లేని వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి పి4 విధానం అవలంభించనుందన్నారు. ప్రజలు అందుబాటులో ఉండే సమయంలో ఈ సర్వేను చేపట్టాలని, ఒక్కొక్కరూ కనీసం 90 వరకు సర్వేలు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. వేసవిలో ఎక్కడా తాగునీటి సమస్య ఉండరాదని, జూన్ మాసాంతం వరకు తాగునీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందుకు అవసరమైన ముందస్తు చర్యలను ఇప్పటినుంచే తీసుకోవాలని హితవు పలికారు. ప్రతీ ఎం.పీ.డి.ఓ వారి పరిధిలోని నీటి కొళాయిలు, బోర్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమస్యలు ఉన్న చోట తక్షణమే పరిష్కరించాలని స్పష్టం చేసారు. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో అవసరమైతే బోర్లు వేయడం, మరమ్మతులు చేపట్టడం వంటివి చేయాలని అన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా బోర్లు మంజూరై ఉంటే వాటిని వేయించుకోవాలని లేదా జిల్లా పరిషత్ నుంచి నిధులను పొంది పనులు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. మునిసిపాలిటీ పరిధిలో కూడా ఎక్కడా తాగునీటి సమస్య వచ్చే జూన్ మాసాంతం వరకు తలెత్తరాదని తేల్చిచెప్పారు.కొత్తగా ఏర్పడిన కాలనీలకు కూడా నిరంతర తాగునీటి సరఫరా కావాలని వివరించారు. గ్రామాల్లో ప్రతీ వారం తాగు నీటి పరీక్షలు నిర్వహించి, గ్రామ నీటి, పారిశుధ్య కమిటీల రిజిష్టరు నందు నమోదు చేయాలని తెలిపారు. భవిష్యత్తులో స్వచ్ఛంధ సంస్థల సహకారంతో చలివేంద్రాలను ఏర్పాటుచేయాలని కలెక్టర్ తెలిపారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ.215 కోట్లు జిల్లాకు మంజూరుకాగా, ఇప్పటివరకు రూ.158 కోట్ల మేర పనులు పూర్తిచేసారని, మరో రూ.28 కోట్ల పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. మిగిలిన నిధులకు సరిపడా పనులను మార్చి 20వ తేదీలోగా పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో మినీ గోశాలలు నిర్మాణాల కొరకు చాలా మంది కోరుతున్నారని, వాటిని దృష్టిలో ఉంచుకొని వీలైనంత త్వరగా పనులు పూర్తిచేయాలన్నారు. ఈ సమావేశంలో కెఆర్ఆర్సీ ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మచంద్రారెడ్డి, జిల్లా పశు సంవర్ధక అధికారి డా. ఎస్.మన్మధరావు, మునిసిపల్ కమిషనర్ సీహెచ్.వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ అధికారి టి.కొండల రావు, జిల్లా నీటియాజమాన్య సంస్థ పథక సంచాలకులు కె.రామచంద్రరావు, పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ ఎం.వి.కరుణాకర్, జిల్లా విద్యాశాఖాధికారి డా. ఎస్.తిరుపతినాయుడు, జిల్లా ప్రణాళిక అధికారి పి.వీర్రాజు, జిల్లా గ్రామీణ నీటి సరఫరా ఇంజినీరింగ్ అధికారి ఒ.ప్రభాకరరావు,డిఎల్డిఓ రమేష్ రామన్,మండల ప్రత్యేక అధికారులు, ఎం.పి.డి.ఓలు, ఈఓపిఆర్డిలు, పంచాయతీరాజ్,మునిసిపాలిటీల డీఈఈలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# జిల్లా పోలీస్ మల్టీ ఫంక్షన్ హాల్ ఆవరణలో “ఓపెన్ హౌస్’ కార్యక్రమం

## -పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి -చూపరులను అబ్బురపరిచిన జాగిలాల విన్యాసాలు





**పార్వతీపురం, మార్చి 6, మేజర్ న్యూస్ :**

మహిళా భద్రతే ప్రాధాన్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఉత్తర్వుల పై, డిజిపి హరీష్ కుమార్ గుప్తా, ఆదేశాల మేరకు మార్చ్ 8 వ తేదీన జరగబోవు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికార వారోత్సవాలు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, తెలిపారు. దీనిలో భాగంగా గురువారం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో పోలీస్ మల్టీ ఫంక్షన్ హాల్ ఆవరణలో లో “ఓపెన్ హౌస్’ కార్యక్రమాన్ని మార్చి 06న నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై, ‘ఓపెన్ హౌస్’ కార్యక్రమాన్ని ప్రారంభించారుఈ కార్యక్రమాన్ని తిలకించుటకు స్కూల్స్,కళాశాల విద్యార్దులు, మహిళలు,అంగన్వాడి సిబ్బంది,మహిళా పోలీస్ సిబ్బంది తరలిరాగా ఎస్పీ , ఇతర పోలీసు అధికారులు ‘ఓపెన్ హౌస్’ లోని , మహిళలు,విద్యార్థులతో మమేకమై, అప్యాయంగా మాట్లాడారు. అనంతరం ఎస్పీ ,ఏఆర్ అధికారులు, సిబ్బంది పోలీసుశాఖ విధి నిర్వహణలో ఉపయోగించే వివిధ ఆయుధాలు, అత్యాధునిక పరికరాలు పట్ల అవగాహన కల్పించి,వారిలో స్పూర్తి నింపారు. ఈ ‘ఓపెన్ హౌస్’లో పోలీసుశాఖ ఉపయోగించే సాంకేతికత,క్లూస్ టీం, కమ్యూనికేషన్, బాంబ్ డిటెక్షన్, డిస్పోజల్, డాగ్ స్క్వాడ్ వివిధ ఆయుధాలును చూపించి వాటిగురించి వివరించారు.ఆయుధాలు: శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసుశాఖ వినియోగించే . 303 తుపాకీ, 7.62 ఎంఎం సెల్ఫ్ లోడింగ్ రైఫిల్, 9ఎంఎంపిస్టల్, కార్బైన్, ఎంపి 5కె సబ్ మెషిన్ గన్, 0.22 రైఫిల్, మోర్టార్, 5.56 ఎంఎం ఇన్సాస్, 7.62 ఎంఎం ఎకే 47, టియర్ గ్యాస్ గన్, ఆయుధాల పని తీరును బి.పి జాకెట్స్,లాతి ఉపయోగం గురించి విద్యార్ధులకు జిల్లా ఎస్పీ ఆర్మ్డ్ రిజర్వు సిబ్బంది వివరించారు. కమ్యునికేషన్: జిల్లా పోలీసు శాఖలో కమ్యునికేషన్ వ్యవస్థ చాలా కీలకంగా పనిచేస్తుందన్నారు. ఏదైనా విషయాన్ని ఒకరి నుండి వేరొకరికి చేరవేయడానికి సెల్ ఫోన్ నెట్వర్క్ లేని ప్రాంతంలో కూడా విహెచ్ఎఫ్ సెట్ ద్వారా సమాచారాన్ని తెలుపుతారన్నారు. బందోబస్తు విధుల్లో ఏదైనా సమాచారాన్ని, ఆదేశాలను పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి అందరికి ఒక్కసారే తెలిపేందుకు,తెలసుకొనేందుకు కమ్యూనికేషన్ వ్యవస్థ కీలకంగా పనిచేస్తుందని కమ్యూనికేషన్ అధికారులు విద్యార్థులకు వివరించారు.క్లూస్ టీం: నేర స్థలంలో సాక్ష్యాలను సేకరించేందుకు క్లూస్ టీం పనిచేస్తుందన్నారు. నేరం జరిగిన ప్రదేశంలో వేలిముద్రలు సేకరించేందుకు ఉపయోగించే పరికరాలు గురించి విద్యార్థులకు వివరించారు. ఈ వేలి ముద్రలు సేకరించడం ద్వారా కీలకమైన కేసులలో నేరస్థలను పట్టుకొనేందుకుఉపయోగపడతాయన్నారు.బాంబ్ స్క్వాడ్ డాగ్ స్క్వాడ్: ముఖ్యమైన అతి ముఖ్యమైన వ్యక్తులు జిల్లాకు వచ్చినపుడు, బహిరంగ సభలు నిర్వహించినపుడు ఆయా ప్రదేశాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా బాంబు మరియు డాగ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు చేపడతాయన్నారు. కీలకమైన కేసుల్లో నేరస్థలను గుర్తించుటకు, నేరం జరిగిన ప్రదేశంలో ట్రాక్ చేసి నేరస్థలను గుర్తించుటలో డాగ్ స్క్వాడ్ ఎంతో కీలకంగా పని చేస్తుందన్నారు. నేర పరిశోధనలోను, బాంబ్లను గుర్తించడంలో పోలీసు డాగ్స్ పని తీరు, బాంబ్ డిస్పోజల్ పరికరాలు గురించి వివిధ పాఠశాలలు, కళాశాల విద్యార్థులకు బాంబు స్క్వాడ్ నిపుణులు వివరించారు.అనంతరం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డాగ్ స్క్వాడ్ పనితీరును తన కర్తవ్య నిర్వహణలో భాగంగా ఎన్ని అడ్డంకులు ఎదురైనా దాటకుంటూ లక్ష్యాన్ని ఛేదించేందుకు ఉపయోగపడే హార్డిల్స్ జంపు విన్యాసాలను పోలీసు డాగ్స్ నేరస్థలను, ఎక్స్ప్లోజివ్ మెటీరియల్ ను ఏవిధంగా గుర్తిస్తుందన్న విషయాలను డాగ్స్ ట్రైనర్ ఆధ్వర్యంలో డెమో చేయించి చూపారు. విన్యాసాల్లో పోలీసు డాగ్స్ చూపిన క్రమశిక్షణ, హ్యాండలర్స్ ఆదేశాలు పాటించే తీరు మహిళలను ఆకట్టుకున్నాయి. ట్రాకర్ డాగ్ శాండీ విన్యాసాలు చూపరులకు అబ్బురపరిచాయి.ఈ కార్యక్రమంలో పార్వతీపురం ఏఎస్పీ అంకిత సురాన,ఐపిఎస్, ఏఆర్ డిఎస్పీ థామస్ రెడ్డి , ఎఆర్ ఆర్ఐ లు రాంబాబు,నాయుడు, ఏఆర్ ఆర్ఎస్ఐ లు, సిబ్బంది, కమ్యూనికేషన్ ,క్లూస్ టీం సిబ్బంది, స్కూల్స్,కళాశాల విద్యార్ధినిలు, మహిళలు,అంగన్వాడి సిబ్బంది,మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# మక్కువ విద్యుత్ శాఖలో అవినీతి తిమింగలం

## -ఆయన స్థానిక విద్యుత్ శాఖలో ఓ చిరుద్యోగి... -అయినా అంత ఆయనదే పెత్తనం.. -దశాబ్ద కాలం నుండి మక్కువలోనే తిష్ట -గతంలో అనేక ఆరోపణలు ఉన్నప్పటికీ చర్యలు శూన్యం..?-అక్రమాలపై విలేకరులకు కూపీఅందిస్తూ ,ఆ పై బ్లాక్ మెయిలింగ్...-గతంలో అనేకమార్లు ఆరోపణ రుజువైన చర్యలు శూన్యం.?-ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన కార్యాలయంలో ఆయనదే పెత్తనం..?

**మక్కువ, మార్చి 6, మేజర్ న్యూస్:**




పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలం ట్రాన్స్కో లో ఓ అవినీతి తిమింగలం సుదీర్ఘకాలంగా తిష్ట వేసింది. ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన తనదే అధ్యమాయిషి అంటూ రాజకీయ అండ పేరు చెప్పుకొని ఏళ్ల తరబడి ఒకే చోట తిష్ట వేసి , ఆ శాఖకు మాయని మచ్చ తెచ్చి పెడుతున్నాడు. ఆయన స్థానిక విద్యుత్ శాఖలో నిరుద్యోగిఅయినప్పటికీ ,పెత్తనమంతా ఆయనదే కావడం విద్యుత్ శాఖలో పలువురు మండిపడుతున్నారు. అధికారులను భయపెట్టి , అక్రమాల పాడుతూ తమ పబ్బంగడుపుకుంటున్నాడన్న ఆరోపణలు కో కోలాలు. మండలంలో ఫైసిల కేంద్రంగా ఓ అజ్ఞాత విలేకరి సహాయంతో ఈ వ్యక్తి అక్రమ వ్యవహారమంతా సాగుతున్నట్టు బహిరంగ ఆరోపణలు వినిపిస్తున్నాయి. వినియోధారుణలను సైతం ప్రలోబాలకు గురిచేసి భయపెడుతూ అక్రమ వసూలకు సదరు వ్యక్తి పాల్పడుతున్నట్టు బహిరంగ ఆరోపణలు కోకోలాలు. గతంలో ఈ వ్యక్తి వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇస్తామని రైతుల నుండి వేలాది రూపాయలు వసూలు చేసిన సంఘటనలు శీబిల్లిపెద్దవలస , కోన తదితర ప్రాంతంలో బహిర్గతమైన విషయం అందరికీ తెలిసిందే..! అయినప్పటికీ ఆయన తీరు మారలేదు. కార్యాలయం లో జరుగుతున్న విషయాలను లోపాకారిగా తనకు అనుకూల విలేకరికి కూపీ అందిస్తూ.. సదరు వ్యక్తి ద్వారా బ్లాక్మెయిలింగ్ పాలపడుతూ రైతుల నుండి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్టు బహిరంగ ఆరోపణలు. సదరు విద్యుత్ శాఖ ఉద్యోగి అందించిన లూపులు కారంగా విద్యుత్ శాఖను సదరు విలేకరి తన ఇష్టారాజ్యంగా వాడుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈయన అవినీతి ఆరోపణలో భాగంగా ఇటీవల కాలంలో గైఘలి గ్రామానికి చెందిన ఒక వ్యక్తికి వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ మంజూరు చేస్తానని హామీ ఇస్తూ ఆయన వద్ద నుండి 40 వేల రూపాయలు అక్రమంగా తీసుకున్నట్టు తెలిసింది. అలాగే కాముడు వలస ప్రాంతంలో ఓ రైతు అక్రమ వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ వాడుతుండగా సదరు రైతును బెదిరించి ఎనిమిది వేల రూపాయలు లంచం తీసుకున్నట్టు తెలిసింది. గతంలో శీబిల్లిపెద్దవలస గ్రామానికి చెందిన దళిత రైతు నుండి విద్యుత్ కనెక్షన్ ఇస్తానంటూ డబ్బులు తీసుకొని, సదరు రైతుకు అక్రమంగా స్తంభాలు సరఫరా చేసిన సంఘటన సదరు అనుకూల విలేకరులే బహిర్గతం చేసిన సంగతి అందరికీ తెలిసిందే. అయినప్పటికీ సదరు ఉద్యోగి అక్రమాలు తమ అనుకూలను తమ అనుకూల విలేకరులే బహిర్గత చేయడంతో వారితో జత కలిసి అక్రమాలకు పాల్పడుతూ వాటాలు వేసుకుంటున్నట్టు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇందుకు విద్యుత్ శాఖ ఏడిఈ కూడా సదరు విలేఖరికి ఆపసోపాణాలు పడుతున్నట్టు తెలిసింది. ఇందులో భాగంగా ఆయన కావలసిన పనులు అక్రమార్గంలో చేపట్టడడమే కాకుండా సదరు విలేఖరికి , ఆ అధికారి వంతస పాడుతున్నట్టు విద్యుత్ శాఖ అధికారి సిబ్బంది గుసగుసలాడుకుంటున్నారు. ఈ విలేకరి వ్యవహారంకపై , విద్యుత్ శాఖ అధికార సిబ్బంది అవినీతి అక్రమాల వ్యవహార పై లోతుగా దర్యాప్తు సాగించాలని పలువురు కోరుతున్నారు. సదరు విలేకరితో విద్యుత్ శాఖ అధికారులు కల్పించుకున్న అక్రమ లింకులపై వాస్తవాలు నెగ్గ తేల్చాలని పరుగుల టిడిపి నాయకులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఈ వ్యవహారం రాష్ట్ర ప్రభుత్వం దిష్టి తీసుకెళ్తామని పలువురు టిడిపి నాయకులు హెచ్చరిస్తున్నారు. సదరు విలేఖరికి విద్యుత్ శాఖ అధికారులకు ఉన్న అక్రమ లింకులు తాము గత కొన్నాళ్లుగా పరిశీలిస్తున్నాం. ఈ వ్యవహారపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని పలువురు తెలియజేసిన నాయకులు తెలిపారు. ఏది ఏమైనా.. మక్కువలో కొంతమంది విలేకరులతో విద్యుత్ శాఖ అధికార సిబ్బంది అక్రమ లింకులపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలని పలువురు టిడిపి నాయకులు కోరుతున్నారు.

# మహిళ దినోత్సవ వేడుకలకు అందరికీ ఆహ్వానం.

**గుమ్మలక్ష్మీపురం, మార్చి 6, (మేజర్ న్యూస్).**

గుమ్మలక్ష్మిపుర మండలం, దుడ్డుకల్లు పంచాయితీ, కొత్తవలస గ్రామంలో యస్. సొసైటీ ఆధ్వర్యంలో కొత్త వలస మహిళల సహకారంతో మార్చ్ 6,7, 8 వరకు మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించటం జరుగుతుందని ఎస్.సొసైటీ సంస్థ నిర్వాహకులు గౌస్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం మహిళలకు ఆటల పోటీలు మరియు శుక్రవారం 7 వ తేది “ ఆదివాసీ మహిళా వేడుక” నిర్వహించ బడునని అన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను ఆహ్వానించటం జరిగిందని, కావున మండలంలో ఉన్న ప్రతి మహిళ ఈ కార్యక్రమానికి హాజరు కావాలని మనవి చేస్తున్నామని ఆయన తెలిపారు.

# తోటపల్లి అదనపు ఆయకట్టుకు నిధులను సమకూర్చాలి.

## -జలవనరుల శాఖ మంత్రిని కలిసి నియోజకవర్గంలోని సమస్యలను తెలియజేసిన ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి.

**గుమ్మలక్ష్మీపురం, మార్చి 6, (మేజర్ న్యూస్).**



రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి మంత్రి క్యాంప్ కార్యాలయం విజయవాడలో కలిసి తోటపల్లి అదనపు ఆయకట్టుకు సంబంధించి గత ప్రభుత్వం 2019 లో ఇచ్చిన జీవో నెంబర్ 164 అమలు చేసి గరుగుబిల్లి మరియు జియ్యమ్మవలస మండలాల్లో 8000 ఎకరాలకు సాగునీరు ఇవ్వాలని కోరారు. అలాగే కొమరాడ మండలంలో ఉన్న జంఝవతి ఆయకట్టును స్థిరీకరించి తోటపల్లి ప్రాజెక్టు నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా నీరు ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు. అలాగే కురుపాం నియోజకవర్గంలో వివిధ ప్రాజెక్టుల ద్వారా ఏ ఏ ప్రాంతాలకు నీరు ఇవ్వవచ్చును, ఎంత మేరకు ఆయకట్టు స్థిరీకరణ చేయవచ్చు అని మంత్రి రామానాయుడుతో చర్చించామని అన్నారు. ఈ కార్యక్రమంలో గరుగుబిల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అక్కేన మధుసూదన్ రావు, మర్రపు పురుషోత్తమ నాయుడు, అంబటి రాంబాబు, ఏ రామకృష్ణ పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవం సందర్భంగా అంగన్వాడీలకు ఆటలు పోటీలు

## - సిడిపిఓ బొత్స అనంతలక్ష్మి ఆధ్వర్యంలో...

**పాచిపెంట, మార్చ్ 6, మేజర్ న్యూస్ :**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక ఐసిడిఎస్ సిడిపిఓ కార్యాలయం వద్ద సిడిపిఓ బొత్స అనంతలక్ష్మి ఆధ్వర్యంలో అంగనవాడి కార్యకర్తలకు ఆటలు పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సిడిపిఓ బొత్స అనంతలక్ష్మి మాట్లాడుతూ మహిళలందరూ తమ యొక్క హక్కులు, సమానత్వం, మహిళ సాధికారత పై అవగాహన పెంపొందించుకోవాలని తెలియజేశారు. మండలంలో ప్రతి అంగనవాడి కేంద్రంలో మార్చి 1వ తేదీ నుండి 8వ తేదీ వరకు ఆంధ్రజ్యోతి మహిళా దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్థానిక ఐసిడిస్ కార్యాలయం ఆవరణలో ఆట పోటీలు నిర్వహించే ఆయా ఆటలు పోటీలలో గెలుపొందిన అంగనవాడి కార్యకర్తలకు బహుమతులు అందజేసి ప్రోత్సాహకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు మరియు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పారదర్శకంగా గీత కులాలకు
# మద్యం దుకాణాలు కేటాయింపు
### -జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్











**పార్వతీపురం, మార్చి 6, మేజర్ న్యూస్ :**

జిల్లాలోని 4 మద్యం దుకాణాలను గీత కులాలకు పారదర్శకంగా లాటరీ పద్ధతిలో కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. గీత కార్మికులు,సొండి కులస్థులకు మద్యం దుకాణాల కేటాయింపు కార్యక్రమం కలెక్టరేట్ లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరై లాటరీ ప్రక్రియను ప్రారంభించారు. తొలుత పార్వతీపురం, సాలూరు, వీరఘట్టం, పాలకొండలోని మద్యం షాపులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల సమక్షంలో లాటరీ తీసి, దుకాణాలను కేటాయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2024-2026 సం.రంకు గాను 4 మద్యం దుకాణాలను గీత కులాలకు పారదర్శకంగా కేటాయించడం జరిగిందని అన్నారు. జిల్లాలోని 4 దుకాణాలకు మొత్తం 60 దరఖాస్తులు వచ్చాయని, ఇందులో పార్వతీపురంకు 17, సాలూరుకు 8, వీరఘట్టంకు 22, పాలకొండకు 13 దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. వాటిని లాటరీ పద్ధతిలో ఎంపికైన వ్యక్తులకు పకడ్బందీగా, పారదర్శకంగా మద్యం షాపులను కేటాయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సూపరింటెంటెంట్ ఎ.శ్రీరంగం, సి.ఐలు బి.నర్సింగరావు, జి. దాసు,కె.సూర్యకుమారి,వి.వి.ఎస్.శేఖర్ బాబు,పి.శ్రీనివాసరావు,పి.మురళీధర్, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువతలో సోదర భావాన్ని పెంపొందించేందుకు వాలీబాల్ పోటీలు దోహదం చేస్తాయి.
### -పాలకొండ డిఎస్పి ఎం.రాంబాబు.







**గుమ్మలక్ష్మీపురం, మార్చి 6, (మేజర్ న్యూస్):**

యువతలో సోదర భావం పెంపొందించడానికి వాలీబాల్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు మన్యం జిల్లా పాలకొండ డి.ఎస్.పి ఎం.రాంబాబు తెలిపారు. గురువారం ఆయన ఎల్విన్ పేట సర్కిల్ ఆవరణంలో నిర్వహించిన వాలీబాల్ క్రీడలకు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫ్రెండ్లీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా తమ పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు క్రీడలు, మెడికల్ క్యాంపులు వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. క్రీడలు శారీరక ధారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. క్రీడల్లో గెలుపు, ఓటమిలు సహజమన్నారు. ప్రజల కోసం పోలీసు వ్యవస్థ పని చేస్తుందని అన్నారు. ప్రజలకు ఎటువంటి కష్టం వచ్చిన తమకు తెలియజేస్తే పరిష్కరిస్తామని చెప్పారు. యువతకు ఎటువంటి కోచింగ్ కావాలన్నా, పోటీ పరీక్షలకు అవసరమయ్యే మెటీరియల్ పుస్తకాలను అందిస్తామన్నారు. ముఖ్యంగా యువత ఎటువంటి చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి మార్గంలో నడవాలని సూచించారు. భవిష్యత్తులో తమ పరిధిలో మరిన్ని ప్రజూపయోగ కార్యక్రమాలను చేపట్టడానికి పోలీస్ వ్యవస్థ ఎప్పుడు ముందు ఉంటుందని చెప్పారు. ఈ క్రీడల్లో గుమ్మలక్ష్మీపురం, కురుపాం, భామిని తదితర మండలాల నుంచి 34 జట్లు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో ఎలివెన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.హరి, ఎల్విన్ పేట, కురుపాం, నీలకంఠాపురం ఎస్ఐలు బిడ్డిక శివప్రసాద్, నారాయణ రావు, నీలకంఠారావు, పోలీస్ సిబ్బంది, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్టాఫ్ నర్సు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి





**పార్వతీపురం రూరల్ మార్చి 6 (మేజర్ న్యూస్):**

పోషకాహార పునరావాస కేంద్రం(ఎన్ఆర్సీ), పిహెచ్సీ స్టాఫ్ నర్సుల శిక్షణ లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. వైద్య బృందంతో కలసి గురువారం శిక్షణను పర్యవేక్షించారు.ఎన్ఆర్సీ కేంద్రంలో అడ్మిట్ అయిన పిల్లల బరువు ఎదుగుదల వివరాలు పరిశీలించి అక్కడ చేరినప్పటి నుండి ఇప్పటికీ ఏమేరకు పురోగతి ఉందో గమనించారు.తూనిక పరికరం ద్వారా పిల్లల బరువు తనిఖీ చేశారు.పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి ఏ ఏ ప్రాంతాలనుండి వచ్చారు వారి గ్రామాల్లో పిల్లలకు అందుతున్న వైద్య, అంగన్వాడీ సేవల పై అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు ఆహారం తినిపించే ముందు చేతులు పరిశు భ్రంగా ఉంచస్ఞన్నారు.కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న పోషకాహారం,ఐరన్,విటమిన్ సిరప్స్ పరిశీలించారు.అనంతరం పిహెచ్సీ స్టాఫ్ నర్సులకు సాధారణ ప్రసవాలపై గైనకాలజీ విభాగంలో నిర్వహించిన రీ ఓరియంటేషన్ శిక్షణను పర్యవేక్షించారు. గర్భదారణ,ప్రసవం,ప్రసవానంతర కాలంలో గర్భిణీ,బాలింత, శిశువులకు ప్రాథమిక మరియు అత్యవసర సంరక్షణ అందించడం, హైరిస్క్ ఆరోగ్య సమస్యలు ముందుగానే గుర్తించి ప్రమాదకర పరిస్థితులకు దారి తీయకుండా సురక్షిత సాధారణ ప్రసవం అంశాలపై శిక్షణ ఇస్తున్నారని తెలిపారు.మాతా,శిశు మరణాలు నివారించడం, పిహెచ్సీ ప్రసవాలు మెరుగు పర్చడం శిక్షణ ఉద్దేశ్యమని పేర్కొన్నారు. డిఎంహెచ్ఓ ఆదేశాల మేరకు ఆసుపత్రి సూపరింటెండెంట్ పర్యవేక్షణలో 21 రోజుల పాటు బృందాలుగా శిక్షణ ఇస్తున్నారని అన్నారు.ఈ పర్యవేక్షణలో డిపిహెచ్ఎన్ఓ కె. ఉషారాణి,డెమో సన్యాసిరావు, ఈఓ సత్తిబాబు తదితరులు ఉన్నారు.

## కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు వైసీపీకి కనిపించడం లేదా
### -తెదేపా రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి బిడ్డిక పద్మావతి.



**గుమ్మలక్ష్మీపురం, మార్చి 6, (మేజర్ న్యూస్).**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలల కాలంలో చేసిన అభివృద్ధి పనులు వైసీపీ నాయకులకు కనిపించడం లేదా అని టిడిపి రాష్ట్ర తెలుగు కార్యనిర్వహక కార్యదర్శి బిడ్డిక పద్మావతి అన్నారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి లేదంటూ మాజీ డిప్యూటీ సీఎం పాముల పుష్ప శ్రీవాణి చేసిన వ్యాఖ్యలకు గాను ఆమె కౌంటర్ ఇచ్చారు. 9 నెలల కాలంలో ఏజెన్సీలోని మారుమల గ్రామాలకు రోడ్లు, పశువులకు గోశాలలు, పాఠశాలలకు ప్రహరీ గోడ నిర్మాణాలు జరుగుతున్నవని, ఇవి అభివృద్ధి పనులు కావా అంటూ ప్రశ్నించారు. మే నెల నుంచి కూడా తల్లికి వందనం కార్యక్రమం అమలు జరుగుతుందని అన్నారు. వైసిపి ఐదేళ్ల కాలంలో ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తే, కూటమి ప్రభుత్వం తొమ్మిది నెలల కాలంలోనే ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిందన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసిపి నాయకులు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంజువాణి, నాయకులు బిడ్డిక కొండలరావు, బిడ్డిక సురేష్ ఉన్నారు.

## ఇరువురి ఫిర్యాదులపై కేసులు నమోదు
### -కోర్టు ఆదేశాల మేరకు ఇరువురి పై నమోదు



**మక్కువ, మార్చి 6, మేజర్ న్యూస్:-**

మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గుళ్ల వేణుగోపాల నాయుడుతో పాటు ప్రజాశక్తి విలేఖరి మల్యాడ రామారావు ఇచ్చిన పరస్పర ఫిర్యాదులపై కోర్టు ఆదేశాల మేరకు కేసు నమోదు చేశామని మక్కువ ఎస్ఐ, ఎం వెంకటరమణ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరా ప్రకారం ప్రజాశక్తి విలేకరి కి మల్యాడ రామారావుకి , మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుళ్ల వేణుగోపాలనాయుడు పేపరు యాడ్ ఇవ్వడం జరిగింది. సదరు యాడ్ డబ్బులు తీసుకోవడానికి వెళ్లిన సమయంలో ప్రజాశక్తి విలేకరు తమపై చేతులతో దాడి చేసి బెదిరించారని గత నెల 27వ తేదీన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మక్కువ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అలాగే తమకి ఇచ్చిన యాడ్ డబ్బులు వసూళ్లు నిమిత్తంగా వెళ్లిన సమయంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తమపై చేతులతో దాడి చేసి బెదిరించారని ప్రజాశక్తి విలేకరు ఇచ్చిన ఫిర్యాదు పై కూడా కోర్టు ఆదేశాల మేరకు కేసులు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ , ఎం వెంకటరమణ తెలిపారు. ఇది ఇలా ఉండగా.. మక్కువ ప్రజాశక్తి విలేఖరి మల్యాల రామారావు గతంలో కూడా సహచర విలేకరుపై కూడా కేసులు పెట్టిన సందర్భాలు లేకపోలేదు.

## అధికారులు ... సూత్రధారులు...?
### -మాజీ ఎమ్మెల్యే కు సహకరించింది ఎవరు....-
### భూ అక్రమాలపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి....-
### కదులుతున్న భూ అక్రమాల డొంక








**పార్వతీపురం రూరల్ మార్చి 6 ( మేజర్ న్యూస్):**

గత వైసిపి పాలనలో నియోజకవర్గంలో జరిగిన భూ అవినీతి అక్రమాల డొంకను ప్రస్తుత కూటమి ఎమ్మెల్యే విజయచంద్ర తెరపైకి తెచ్చారు. అయితే రెవెన్యూ రికార్డులు తారుమారు చెరువుల ఆక్రమణ అందులో వెంచర్లు రియల్ ఎస్టేట్లో చేపట్టిన అప్పటి ఎమ్మెల్యే జోగారావు కు సహకరించింది రెవెన్యూ అధికారుల ...?లేక మరే ఇతర ప్రభుత్వ యంత్రాంగం అన్న కోణంలో ప్రస్తుతం చర్చ జరుగుతుంది. జరిగిన భూ అవినీతి అక్రమాలన్నీ రెవెన్యూ అధికారుల కనుసర్లలోనే జరిగాయని రెవెన్యూ శాఖలోని లోటుపాట్లను జోగారావుకు అధికార యంత్రాంగమే చెప్పినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి .దీన్నే ఆయుధంగా మలుచుకొని రెవెన్యూ రికార్డులలో లేని సర్వే నంబర్లను అలాగే డాక్యుమెంట్లు లేని ప్రాంతాలను ఎంచుకొని జోగారావు యదేచ్ఛగా భూ అక్రమాలకు పాల్పడ్డారు అన్నది పలువురు మేధావుల ఆరోపణ. ఏది ఏమైనా ఈ విషయంలో రాజకీయ నాయకులకు వత్తాసు పలికి ప్రభుత్వ ఉద్యోగులమన్న సంగతి మరిచి భజన చేసిన కొందరు అధికారులకు రానున్న రోజుల్లో చర్యలు తప్పవనే చెప్పాలి .ఇందులో భాగంగా ఇప్పటికే ఎమ్మెల్యే విజయ్ చంద్ర తనదైన శైలిలో దూకుడు పెంచారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన కొత్తలో జోగారావు చేసిన అవినీతి అక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి ,అందుకు సంబంధించి పూర్తి ఆధారాలను సేకరించారు. అంతేకాకుండా బహిరంగంగా జోగారావు పై కూడా సవాలు విసిరారు. ఇప్పుడేమో ఏకంగా శాసనసభలో ఈ విషయాన్ని లేవనెత్తి జరిగిన రెవెన్యూ అక్రమాలపై కమిటీ వేయాలని విజయ్ చంద్ర డిమాండ్ చేస్తూ ,స్వయంగా రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి కి విషయాన్ని నేరుగా తెలియజేశారు. ఇంత చూస్తుంటే రానున్న రోజుల్లో ఈ వ్యవహారము కీలక మలుపు తిరగనుందని చెప్పాలి. మాజీ ఎమ్మెల్యే జోగారావు చేసిన అక్రమాలకు ఎంతమంది అధికారులు (బలి )బాధ్యులు అవుతారో ...?ఎంతమంది పై ప్రభుత్వం చర్చ చర్యలకు ఉపక్రమిస్తుందో అన్న చర్చ ఇటు పట్టణవాసులతోపాటు అటు రెవెన్యూ అధికారులు మొదలైంది. గతంలో పనిచేసిన పలువురు రెవెన్యూ అధికారులు అప్పటి ఎమ్మెల్యేకు తొత్తులుగా వ్యవహరించారు. సమీప బంధువులు ,చుట్టాల నెపంతో వారు చేసిన అవినీతి అక్రమాలు భూ దందా ,రిజిస్ట్రేషన్లు అన్ని ఇన్ని కావు. ఈ వ్యవహారంలో మాజీ ఎమ్మెల్యే పెద్ద సంఖ్యలో ముడుపులు కూడా చెల్లించారని విమర్శలు అప్పట్లో బలంగా వినిపించాయి. అంతేకాకుండా ఇష్టానుసారంగా జగనన్న కాలనీలో డబ్బులు చేతులు మారాయిని తెలుస్తుంది. అంతేకాకుండా ఈ వ్యవహారంలో మేము సైతం అంటూ ఉత్తరాంధ్ర చెరువుల పర్యవేక్షణ కమిటీ ఒక్క అడుగు ముందుకు వేసింది .జరుగుతున్న చెరువుల ఆక్రమణలపై పూర్తి నివేదిక రెవెన్యూ అధికారులు ఇవ్వాలని, సమాచార హక్కు కింద కోరుతున్నట్లు ఆ సంఘ నాయకులు పేర్కొన్నారు .పార్వతీపురంలో కనుమరుగైన 56 చెరువులకు రికార్డులు బయటపెట్టాలని దీనికి తాసిల్దారే బాధ్యత వహించాలని అధ్యక్షులు కృష్ణమూర్తి డిమాండ్ చేస్తున్నారు .ఏ విధంగా చెరువు గర్భంలో పట్టాలు మంజూరు చేస్తారని ,అలాగే ఆయకట్టు లేదని ఎలా చెరువులను భవనాలు నిర్మిస్తారని ఆయన ప్రశ్నిస్తున్నారు. ఎందుకు సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేయడం లేదని రాజ్యాంగాన్ని తిరస్కరించి రెవెన్యూ యంత్రాంగమే రాజకీయ నాయకులకు వత్తాసు పలుకుతుందని ఆయన ఆరోపిస్తున్నారు. ఏదేమైనా ఎమ్మెల్యే విజయ్ చంద్ర తీసుకున్న ఈ నిర్ణయం ఎన్ని మలుపులు పెరుగుతుందో ఎంతమంది మాజీ నాయకులపై కేసులు నమోదవుతాయో ఎంతమంది అధికారులు బాధ్యులవుతారో వేచి చూడాలి.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు హెచ్.బి. పరీక్షలు నిర్వహణ.







**గుమ్మలక్ష్మీపురం, మార్చి 6 (మేజర్ న్యూస్).**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు గురువారం తాడికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఎం. బుద్దేశ్వర్ పర్యవేక్షణలో ఆరోగ్య సిబ్బంది సహకారముతో హెచ్ బి రక్త పరీక్షలు విద్యార్థులకు నిర్వహించారు. కళాశాల ఎన్ ఎ స్ ఎస్ పి ఓ లు రామయ్య మరియు శ్రీవాణి లు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయగా ప్రిన్సిపాల్ డా టి. శ్రీవరం విద్యార్థుల తో హెచ్ బి టెస్టులు చేసుకోవాలని, హెచ్బి తక్కువగా ఉన్నవారు జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమం లో పి హెచ్ సి సిబ్బంది ఎన్.రాజేష్, బి.దీపిక మరియు కె. స్వాతి లు పాల్గొన్నారు. కళాశాలలో 150 మంది విద్యార్థులకు రక్త పరీక్షలు చేయగా 15 మంది విద్యార్థులు రక్త హీనత కలిగియున్నారని తెలిపి వారికీ నెలకు సరిపడా ఐరెన్ మాత్రలు అందించారు. ఈ కార్యక్రమం లో అధ్యాపకులు కల్పన, తులసి, శాంత, అశోక్ లు విద్యార్థులు పాల్గొన్నారు.

# మాత శిశు మరణాలను నివరించాలి

## -జిల్లా వైద్య ఆరోగ్య ప్రోగ్రాం అధికారి టి. జగన్మోహన్





**పార్వతీపురం,మార్చి6, మేజర్ న్యూస్ :**

పోషకాహార పునరావాస కేంద్రం,ఎన్ఆర్సీ పిహెచ్సీ స్టాఫ్ నర్సుల శిక్షణలను జిల్లా ఆసుపత్రిలో వైద్యారోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు గురువారం వైద్య బృందంతో కలిసి వర్యవేక్షించారు. ఎన్ఆర్సీ కేంద్రంలో అడ్మిట్ అయిన పిల్లల బరువు ఎదుగుదల వివరాలు పరిశీలించి అక్కడ చేరినప్పటి నుండి ఇప్పటికీ ఏమేరకు పురోగతి ఉందో గమనించారు.తూనిక పరికరం ద్వారా పిల్లల బరువు తనిఖీ చేశారు.పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి ఏ ఏ ప్రాంతాలనుండి వచ్చారు వారి గ్రామాల్లో పిల్లలకు అందుతున్న వైద్య, అంగన్వాడీ సేవల పై అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు ఆహారం తినిపించే ముందు చేతులు పరిశుభ్రంగా ఉంచస్తున్నారు.కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న పోషకాహారం,ఐరన్,విటమిన్ సిరప్స్ పరిశీలించారు.అనంతరం పిహెచ్సీ స్టాఫ్ నర్సులకు సాధారణ ప్రసవాలపై గైనకాలజీ విభాగంలో నిర్వహించిన రీ ఓరియంటేషన్ శిక్షణను పర్యవేక్షించారు. గర్భదారణ,ప్రసవం,ప్రసవానంతర కాలంలో గర్భిణీ,బాలింత, శిశువులకు ప్రాథమిక, అత్యవసర సంరక్షణ అందించడం, హైరిస్క్ ఆరోగ్య సమస్యలు ముందుగానే గుర్తించి ప్రమాదకర పరిస్థితులకు దారి తీయకుండా సురక్షిత సాధారణ ప్రసవం అంశాలపై శిక్షణ ఇస్తున్నారని తెలిపారు.మాతా,శిశు మరణాలు నివారించడం, పిహెచ్సీ ప్రసవాలు మెరుగు పర్చడం శిక్షణ ఉద్దేశ్యమని పేర్కొన్నారు. డిఎంహెచ్ఓ ఆదేశాల మేరకు ఆసుపత్రి సూపరింటెండెంట్ పర్యవేక్షణలో 21 రోజుల పాటు బ్యాచ్ ల వారీగా శిక్షణ ఇస్తున్నారని అన్నారు.ఈ పర్యవేక్షణలో డిపిహెచ్ఎన్ఓ కె. ఉషారాణి,డెమో సన్యాసిరావు, ఈఓ సత్తిబాబు తదితరులు ఉన్నారు.

# మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

## -జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత



**పార్వతీపురం, మార్చి 6, మేజర్ న్యూస్ :**

ఈ నెల 8వ తేదీన జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత తెలిపారు. గురువారం ఆమె ఛాంబరులో మహిళా దినోత్సవ వేడుకల నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను సజావుగా, సమన్వయంతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల ప్రధాన కార్యాలయాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను నిర్వహించాలని ఆదేశించిందని పేర్కొన్నారు. ఈ వేడుకలను అధికారులు భాద్యత తీసుకుని చేయాలని అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, డిఆర్డిఎ, మెప్మా, చేనేత, ఐటీడిఏ, వ్యవసాయ శాఖ, మైనారిటీ సంక్షేమ శాఖలు స్టాల్స్ ఏర్పాటుచేస్తాయని,వాటికి డిఆర్డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఇన్‌ఛార్జ్ గా వ్యవహరిస్తారని అన్నారు.డిఆర్డిఎ, మెప్మా, వికలాంగుల సంక్షేమ శాఖ, వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ, మైనారిటీ సంక్షేమాలు అభివృద్ధి సంక్షేమ పథకాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ ఇంచార్జిగా ఉంటారని అన్నారు.వేదిక ఏర్పాట్లను ను గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ పర్యవేక్షిస్తారని తెలిపారు .డిజిటల్ సెరీన్ ,డిజిటల్ స్క్రీన్ ఛార్జ్, ఆహ్వాన కార్డుల పంపిణీ బాధ్యతను జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు జిల్లా విద్యాశాఖ, ప్రసంగం తయారీ చీఫ్ ప్లానింగ్ అధికారి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి చూస్తారని, మహిళా అచీవర్‌ల ఎంపిక కోసం కమిటీకి ఏఎస్పి, ప్రాజెక్టు డైరెక్టర్ ఐసిడిఎస్, ప్రాజెక్ట్ డైరెక్టర్ డిఆర్డిఎ, భోజనం ఏర్పాట్లు ప్రాజెక్ట్ డైరెక్టర్ డిఆర్డిఎ, ప్రాజెక్ట్ డైరెక్టర్ ఐసిడిఎస్, సర్టిఫికెట్లు, బహుమతులు, మెమెంటోలు, సత్కారాలకు ప్రాజెక్ట్ డైరెక్టర్. ఐసిడిఎస్, కార్యక్రమంలో పాల్గొనే వారి సౌకర్యాలు ప్రాజెక్ట్ డైరెక్టర్ డిఆర్డిఎ, ప్రాజెక్ట్ డైరెక్టర్ మెప్మా, కార్యక్రమం మొత్తం కోఆర్డినేటర్ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఐసిడిఎస్ కు విధులు కేటాయించడం జరిగిందని వివరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు కృషి చేసి,కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా రెవిన్యూ అధికారి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ అధికారి డా. టి.కనకదుర్గ, డీఆర్డిఎ పీడీ సుధారాణి, డీఈఓ డా. ఎస్.తిరుపతి నాయుడు, పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ ఎం.వి.కరుణాకర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ సి డి సిడి సర్వేను పరిశీలించిన డీఎంహెచ్ఓ



**సీతానగరం మార్చ్ 6 మేజర్ న్యూస్.....**

.మండలములోని జోగంపేట గ్రామంలో వైద్య సిబ్బంది చేస్తున్న ఎన్ సి డి సి డి సర్వే ను జిల్లా వైద్య అధికారి భాస్కరరావు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంట దగ్గరకు వెళ్లి సర్వేలు చేయాలని దాంతోపాటు క్యాన్సర్ వ్యాధి సర్వేను కూడా చేయాలని ముందుస్తూ ప్రణాళికతో ఈ సర్వేను పూర్తి చేయాలని అన్నారు అనంతరం వెల్నెస్ సెంటర్ ను సందర్శించి రికార్డులను తోపాటు మందులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో వైద్య అధికారి పి పావని. ఎం ఎల్ హెచ్ ఓ లావణ్య తోపాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# పిఎం సూర్య ఘర్ పథకంపై విస్తృత ప్రచారం

## -సోలార్ విద్యుత్ కు దరఖాస్తులు స్వీకరణ -విద్యుత్ శాఖ ఏ ఈ బడే శ్రీనివాసునాయుడు వెల్లడి -సౌర విద్యుత్తుకు అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించు కోవాలి



**గరుగుబిల్లి, మార్చి 6, మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ప్రధానమంత్రి సూర్య ఘర్ కింద సౌర విద్యుత్ పథకం సంబం ధించి విస్తృత ప్రచారం చేయడం జరుగుతుందని మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బడే శ్రీను వాసనాయుడు వెల్లడించారు. ఈమేరకు గురువారం గరుగుబిల్లి తదితర గ్రామాల్లో విద్యుత్ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.పి ఎం సూర్య ఘర్ గృహాలకు ఉచిత విద్యు త్‌ను అందించడానికి ప్రభుత్వ%శీ% ఈపథక%శీ%ను ప్రవేశ పెట్టడం జరిగింద న్నారు.ఈపథకాన్ని 2024 ఫిబ్రవరి 15వ తేదీన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారన్నారు. ఈపథ కం కింద గృహాల పైకప్పులపై సోలార్ ప్యానెల్‌లను ఏర్పాటు చేసుకోవ డానికి సబ్సిడీతో అందించడం జరుగుతుందన్నారు. సోలార్ ప్యానెళ్ల ఖర్చులో 40 శాతం వరకు సబ్సిడీ వర్తిస్తుందని ఏ ఈ శ్రీనువాస నాయుడు తెలిపారు.గృహాలకు ఉచిత విద్యుత్తు కోసం ఈపథకం ప్రయోజనకరమని పేర్కొన్నారు. సౌర విద్యుత్తుకు అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.మిగులు యూనిట్లను విక్రయించ వచ్చని చెప్పారు. ఆసక్తి ఉన్న వినియోగ దారులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని ఏ ఈ శ్రీనువాస నాయుడు తెలిపారు.

# మహిళా దినోత్సవం సందర్భంగా అంగన్వాడీలకు ఆటలు పోటీలు

## - సిడిపిఓ బొత్స అనంతలక్ష్మి ఆధ్వర్యంలో...

**పాచిపెంట, మార్చ్ 6, మేజర్ న్యూస్ :**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక ఐసిడిఎస్ సిడిపిఓ కార్యాలయం వద్ద సిడిపిఓ బొత్స అనంతలక్ష్మి ఆధ్వర్యంలో అంగనవాడి కార్యకర్తలకు ఆటలు పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సిడిపిఓ బొత్స అనంతలక్ష్మి మాట్లాడుతూ మహిళలందరూ తమ యొక్క హక్కులు, సమానత్వం, మహిళ సాధికారత పై అవగాహన పెంపొందించుకోవాలని తెలియజేశారు. మండలంలో ప్రతి అంగనవాడి కేంద్రంలో మార్చి 1వ తేదీ నుండి 8వ తేదీ వరకు ఆంధ్రజ్యోతి మహిళా దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్థానిక ఐసిడిస్ కార్యాలయం ఆవరణలో ఆట పోటీలు నిర్వహించే ఆయా ఆటలు పోటీలలో గెలుపొందిన అంగనవాడి కార్యకర్తలకు బహుమతులు అందజేసి ప్రోత్సాహకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు మరియు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

## -మన్యం జిల్లా ఎస్ పి ఎస్ వి మాదవ్ రెడ్డి ఆదేశాల మేరకు కార్యక్రమం-పోలీస్ శాఖ నిర్వహిస్తున్న విధులు గురించి విద్యార్థులకు తెలియజేసిన హెచ్ సి బాబ్జిరావు



**గరుగుబిల్లి, మార్చి6, మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో గురువారం పార్వతీపురం మన్యం జిల్లా పోలీసు సూపరి%శీ%టెం డెంట్ ఎస్ వి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఓపెన్ హౌస్ కార్యక్రమము ను నిర్వ హించారు.ఈసందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల విద్యార్థులకు ఆయుధాల యొక్క ఉపయోగం, పనితీరు, వాడకంపై అవగాహన కల్పించినట్లు హెడ్ కానిస్టేబుల్ ఏ బాబ్జిరావు వెల్ల డించారు. అదే విధంగా ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలపై విద్యా ర్థులకు అవగా హన కల్పించడం జరిగిందని తెలిపారు.ఈకార్యక్రమం లో స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొ న్నారు.

# గాదె గెలుపుతో పి ఆర్ టియు నాయకులు స్వీట్లు పంపిణీ

## - స్వీట్లు పంపిణీ చేసిన బొత్స రవి, రామారావు,శంకర్రావు, నరసింహమూర్తి,తదితరులు...-ఎం ఆర్ సి కార్యాలయ సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేసిన పి ఆర్ టి యు నాయకులు

**గరుగుబిల్లి, మార్చి6, మేజర్ న్యూస్:**



ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా శ్రీనివాసులునాయుడు గెలుపొంద డంతో పి ఆర్ టి యు నాయకులు గురువారం మండల కేంద్రంలో స్వీట్లు పంపిణీ చేస్తూ సంబరాలు చేసుకు న్నారు. ఈమేరకు పి ఆర్ టి యు జనరల్ సెక్రెటరీ బొత్స రవికుమార్ తోపాటు,మర్రాపు రామారావు నాయుడు,శ%శీ%బంగి నరసింహమూర్తి, వెలగల వెంకటనాయుడు, తదితరు లు స్వీట్లు పంపిణీ చేశారు.ఈసంద ర్భంగా పి ఆర్ టి యు జనరల్ సెక్రెటరీ రవికుమార్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలుపొందిన గాదె శ్రీనివాసులు నాయుడు ఉపాధ్యాయుల సమస్య లు పరిష్కారానికి శక్తి వంచన లేకుం డా కృషి చేస్తారని ఈసందర్భంగా పేర్కొన్నారు.

# శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో జైగురుదత్త హెూమములు

## -దాతల సహకారంతో అన్న సమారాధన కార్యక్రమం -అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించిన భక్తులు

**గరుగుబిల్లి, మార్చి 6, మేజర్ న్యూస్:**



మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం లో గురువారం ప్రత్యేక పూజా కార్య క్రమాలు జరిగాయి. ఈసందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ షిరిడి సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు ఉదయం సుప్ర భాతసేవ, కాకడహారతి, తదితరపూజ కార్యక్రమాలు జరిగాయి. అదేవిధంగా శ్రీషిరిడి సాయిబాబాకు విశేష అర్చనలు,అభిషేకములు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీ అనగా దేవి సహిత జై గురు దత్త హెూమంలు కార్యక్రమము ను వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞయాగకర్త, అసంఖ్యాక దేవాలయాల ప్రతిష్టాపకులు ఎస్ వి ఎల్ ఎన్ శర్మయాజి సంపూర్ణ సహాయ సహకారాలతో పలు నిర్వహించారు.ఈమేరకు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాద%శీ%ను అంద జేయడం జరిగిందని తెలి పారు. అన్నసమారాధన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అన్న ప్రసాద%శీ%ను స్వీకరించారు.

# ఎత్తిపోతల పథకం నిర్మాణంకైవినతి పత్రం అందజేసిన టిడిపి నాయకులు

**-ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత -విజయవాడ క్యాంపు కార్యాలయం లో జల వనరుల శాఖ మంత్రి వర్యు లకు వినతి పత్రం అందజేత -వినతి పత్రం అందజేసిన టిడిపి కన్వీనర్ మధు,పురుషోత్తము నాయుడు,రాంబాబు...-ఎత్తిపోతల పథకం నిర్మాణం జరిగితే ఎనిమిదివేల ఎకరాలు సస్యశ్యామ లం**



**గరుగుబిల్లి,మార్చి6, మేజర్ న్యూస్:**

తోటపల్లి ప్రాజెక్టు ఎడమ కాలువ పరిధిలో గరుగుబిల్లి, జియ్యమ్మ వలస మండలాల పరిధిలోని దాదాపు 8 వేల ఎకరాలకు సాగు నీరు అందించేందుకు ఎత్తిపోతల నిర్మాణంకు సంబంధించి నిధులు మంజూరు చేసేందుకు కృషి చేయా లని కోరుతూ రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రివర్యులకు కురుపాం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు గురువారం వినతి పత్రమును అందజేశారు. ఈ మేరకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అక్కేన మధుసూదన రావుతో పాటు, టీడీపీ నాయకులు మర్రాపు పురుషోత్తమునాయుడు, అంబటి తవిటినాయుడు(రాం బాబు),వినతి పత్రమును అంద జేశారు.గరుగుబిల్లి, జియ్యమ్మ వలస మండలాల పరిధిలోని తోటపల్లి ,నాగూరు , సంతోషపురం, చింతలబెలగాం, తురకనాయుడు వలస ,చినకుదమ, పరసపాడు, తదితర గ్రామాలకు సాగునీరు అందించేందుకు తోటపల్లి ప్రాజెక్టు ఎడమ కాలువ పరిధిలో ఎత్తి పోతల పథకమును నిర్మాణం చేపడితే దాదాపు 8వేల ఎకరాలకు సాగునీరు ,మరియు త్రాగునీరు అందుతుందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి వర్యులు నిమ్మల రామా నాయుడుకు మధుసూదనరావు, పురుషోత్తమునాయుడు,రాంబాబులు, తెలియజేశారు.ఈఎత్తిపోతల పథకం నిర్మాణం వల్ల రైతులకు సాగునీటి ఇబ్బందులు తొలగను న్నాయని పేర్కొన్నారు. తోటపల్లి ప్రాజెక్టు ఎడమ కాలువ పరిధిలోని గిజబ, నందివానివలస, గ్రామాల సమీపంలో ఎత్తిపోతల పథకం నిర్మాణం నిమిత్తం అప్పట్లో ముఖ్య మంత్రిగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు 2019 ఫిబ్రవరి 25వ తేదీన జీవో నెంబర్ 164 విడుదల చేయడం జరిగిందన్నారు. ఈజీవో ప్రకారం గరుగుబిల్లి, జి ఎం వలస, మండలాల్లో సుమారు 10 గ్రామా లకు సంబంధించి ఎనిమిది వేల ఎకరాలకు సాగునీరు అందించేం దుకు ఎత్తిపోతల పథక%శీ%ను మంజూ రు చేయడం జరిగిందన్నారు.అయి తే మరికొన్ని నెలలలో పనులు ప్రారంభం అవుతాయి అనుకున్న సమయంలో వైకాపా ప్రభుత్వం రావడంతో ఆజీవోను రద్దు చేశార న్నారు. ఈమేరకు జలవనరులశాఖ నుంచి అన్ని అనుమతులతో వచ్చిన జీవోను మరల పునరుద్ధ రించి సాగునీటి సమస్యను పరిష్క రించేందుకు చర్యలు చేపట్టడంతో పాటు నిధులు మంజూరు చేయాలని మధుసూదనరావు కోరారు. ఎత్తి పోతల పథక%శీ% నిర్మాణంకు నిధులు మంజూరు నిమిత్తం తన వంతు కృషి చేస్తానని జలవనుల శాఖ మంత్రి వర్యులు హామీ ఇవ్వడం జరిగిందని మధుసూదనరావు తెలియజేశారు.

## ఈనెల14న జనసేనపార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు అధిక సంఖ్యలో తరలి రావాలి-మండల జనసేన పార్టీ అధ్యక్షులు బోను శివ...-ఛలో పిఠాపురం పోస్టర్లను ఆవిష్కరించిన జనసేనపార్టీ నాయకులు**





**గరుగుబిల్లి,మార్చి6,మేజర్ న్యూస్:**

ఈ య˘ ం న 14వ తేదీన పిఠాపురంలో జరగనున్న 12వ జనసేన పార్టీ ఆవిర్భావం దినోత్సవ వేడుకలకు జనసైనికులు అధిక సంఖ్యలో తరలిరావాలని మండల జనసేన పార్టీ అధ్యక్షులు బోను శివ పిలుపు నిచ్చారు. ఈమేరకు చలో పిఠాపురం పోస్టర్లను మండల జనసేన పార్టీ అధ్యక్షులు బోను శివ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా మండల జనసేన పార్టీ అధ్యక్షులు శివ మాట్లాడుతూ మార్చి 14 న పిఠాపురంలో జరగనున్న జనసేన 12 వ ఆవిర్భావ సభ చరిత్రలో నిలిచిపోతుందన్నారు.మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులుఅక్కేన శంకరరావు మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావం నుండి అభివృద్ధి వరకు తోడు ఉన్న ప్రతి ఒక్కరు ఈ వేడుకల్లో పాల్గొనాలని పిలుపు నిచ్చారు.ఈకార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు,పాల్గొ న్నారు.

## పత్రికలు సమాజానికి ప్రతిబింబాలు

**-సర్కిల్ ఇన్స్పెక్టర్ జె. శ్రీనివాసరావు.- పద్మావతి కళాశాల 'జయహో' ఆవిష్కరణ.**



**నరసన్నపేట మార్చి 6 మేజర్ న్యూస్ :**

పత్రికలు సమాజానికి ప్రతిబింబాలని , ఆధునిక సమాజపు పోకడలకు అద్దం పడతాయని నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ జె.శ్రీనివాసరావు అన్నారు . గురువారం పద్మావతి డిగ్రీ కళాశాల విద్యార్థులు రూపొందించిన కళాశాల అంతర్గత పత్రిక ' జయహో ' ను అయన కార్యాలయంలో ఆవిష్కరించారు . డిగ్రీ చదువుతున్న విద్యార్థుల ఔత్సాహానికి వారి ఆసక్తికి ప్రతీక ఈ పత్రిక అని కొనియాడారు . విద్యార్థుల్లో ఉన్న అంతర్గత నైపుణ్యాలను వెలికి తీసే ఈ ప్రయత్నం గొప్పదని కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు . ఎస్ఐ సిహెచ్. దుర్గాప్రసాద్ పోలీస్ స్టేషన్ లో నిర్వహించే వివిధ కార్యకలాపాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ సిహెచ్ దుర్గాప్రసాద్ , అధ్యాపకులు వై రాంబాబు , పివి రమణ, జీవన్, డి వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు .

# మెడికల్ మాఫియాగా శ్రీకాకుళం...

**- మత్తు పదార్థాల అడ్డాగా మండల కేంద్రాలు..- పేపర్ ప్రకటనకే పరిమితమైన మెగా డీఎస్సీ...- ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మొజ్జాడ యుగంధర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొత్స సంతోష్, కోన్న శ్రీనివాసరావు.**




**నరసన్నపేట మార్చి 6 మేజర్ న్యూస్ :**

శ్రీకాకుళం జిల్లాలో ఉన్న అన్ని నియోజకవర్గాలు మెడికల్ మాఫియాగా మారాయని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మొజ్జాడ యుగంధర్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి. సంతోష్, కొన్న శ్రీనివాసరావు లు అన్నారు. నరసన్నపేటలోని ప్రైవేట్ కళాశాలలో నిర్వహించిన పత్రిక సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో ఆర్ఎంపీ డాక్టర్ నుండి ఎండి డాక్టర్ల వరకు అధిక మొత్తంలో టెస్టులు, స్కానింగ్ పేరుతో దోపిడీ చేస్తున్నారని మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిబంధనలను వ్యతిరేకంగా హాస్పిటల్లో నోటీస్ బోర్డు లు ఏర్పాటు చేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నప్పటికీ జిల్లా వైద్య శాఖ అధికారి వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు. అదేవిధంగా పేద ప్రజలు అనారోగ్య పరిస్థితుల్లో డాక్టర్స్ వద్దకు వెళితే ముందుగానే టెస్టులు చేయించాలని, స్కానింగ్ తీయించాలని భయపెట్టి వారి వద్ద నుండి సొమ్మును వసూలు చేస్తున్నారని అన్నారు. ఆ పరిస్థితులలో పేషెంట్లు మాకు బిల్లులు ఇవ్వండి అని అడిగితే బిల్లులు కూడా ఇచ్చే పరిస్థితి లేదని, ఈ విధంగా మెడికల్ మాఫియాగా తయారవుతుంటే జిల్లాలో ఉన్న అధికారులు నిద్రమత్తు వీడి వెంటనే ప్రైవేట్ హాస్పిటల్స్ తనిఖీలు నిర్వహించి పర్మిషన్ లేని హాస్పిటల్స్ ను సీజ్ చేయాలని లేనిపక్షంలో అఖిలభారత యువజన సమాఖ్య ( ఏఐవైఎఫ్ ) గా భవిష్యత్ పోరాటాలకు సిద్ధమవుతామని తెలియజేశారు. శ్రీకాకుళం జిల్లా మత్తు పదార్థాలకు అడ్డాగా మారిందని అనేక సుదూర ప్రాంతాల నుండి ప్రతి నియోజకవర్గ కేంద్రంలో డ్రగ్స్, గంజాయి వంటి ప్రమాదకరమైన మత్తు పదార్థాలు విద్యార్థి యువకుల జీవితాలను నాశనం చేస్తున్నాయని అన్నారు. వాటిని పోలీసు వ్యవస్థ కొంతవరకు నివారణ చర్యలు చేపట్టినప్పటికీ పూర్తిస్థాయిలో నిలువరించే ప్రక్రియ చేపట్టాలని లేకపోతే యువకుల భవిష్యత్తు అధోగమనం పాలవుతుందని వెంటనే ఆ దిశగా పోలీసు వ్యవస్థ చర్యలు చేపట్టాలని, కూటమి ప్రభుత్వం వచ్చి 8 నెలల కావస్తున్నా నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లారని, పలుమార్లు మెగా డిఎస్సి ఇస్తామని పేపర్ల ప్రకటన ద్వారా తెలియజేశారని, పేపర్లో ప్రకటన కాకుండా పూర్తిస్థాయిలో మెగా డీఎస్సీ నిర్వహించి నిరుద్యోగ యువతను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు ఆర్ . అరవింద్, పి. వాసు, వై . వేణు, నారాయణరావు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఐఐసీ భూములను పరిశీలించిన చైర్మన్ రామరాజు





**నక్కపల్లి: మేజర్ న్యూస్ మార్చి6:**

ఇండస్ట్రియల్ కారిడార్ లో భాగంగా వివిధ పరిశ్రమలకు ఏపీఐఐసీ సేకరించిన భూములను గురువారం ఏపీఐఐసీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే మంతెన రామరాజు పరిశీలించారు. ముందుగా సేకరించిన భూములు వివరాలు ఏర్పాటు చేస్తున్న పరిశ్రమల పరిస్థితులను జడ్ ఎం ఆయనకు తెలియజేశారు. కొద్దిరోజుల క్రితం భారత ప్రధాని మోడీ చేతుల మీదుగా శంకుస్థాపన జరిగిన బల్క్ డ్రగ్స్ పనులకు సంబంధించి అడిగి తెలుసుకున్నారు. పర్యటనకు వచ్చి ఆయన పనులు జరుగుతున్న బల్క్ డ్రగ్స్ భూములను ముందుగా పరిశీలించారు. అక్కడికి వచ్చిన ఆయనకు బల్ఫ్ డ్రగ్స్ ప్రతినిధులు రమేష్ తో పాటు పలువురు స్వాగతం పలికారు. అనంతరం అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించిన ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం స్టీల్ ప్లాంట్ కేటాయించిన భూములను పరిశీలించడంతోపాటు ఏపీఐఐసీ సేకరించిన మండలంలోని డిఎల్ పురం, బోయపాడు, రాజయ్యపేట, మూలపర్ర, అమలాపురం ప్రాంతాల్లో పర్యటించారు. ఆయనతోపాటు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్, అసిస్టెంట్ జోనల్ మేనేజర్, ఏపీఐఐసీ డిటి రవికుమార్ తదితరులు ఉన్నారు.

## ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవానికి ఆహ్వానాలు.!



**నక్కపల్లి మార్చి 6, మేజర్ న్యూస్:-**

మేజర్ న్యూస్ మార్చి 6:ఉత్తరాంధ్ర కలియుగ దైవం శ్రీ ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవాలు ఈనెల తొమ్మిదో తేదీ నుంచి ప్రారంభం కానున్నాయని పదో తేదీన అత్యంత వైభవంగా స్వామివారి కల్యాణం జరుగుతుందని ఆ కళ్యాణానికి రావాలంటూ హెట్టిరో అకౌంట్ జిఎం ఎం సుబ్బారెడ్డి సేఫ్టీ మేనేజ్మెంట్ జిఎం ఎస్ కుల్లయ్య రెడ్డి సీనియర్ జనరల్ మేనేజర్ రాజారెడ్డి లకు ఆహ్వానాలు గురువారం నిర్వహణ కమిటీ సభ్యులు అందజేశారు. అందజేసిన వారిలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ,జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కురం దాసు నూకరాజు ,దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టిబుజ్జి, గింజల లక్ష్మణరావు, సర్పంచ్ రెడ్డి వరహాలు, తోలేటి శ్రీను, పెదపూడి శంకర్రావు, వెదుళ్ళ శ్రీను లు ఉన్నారు.

## విద్యార్థులకు కు ఉన్నత విద్యకు - అవగాహన- ఆర్ ఇ సి ఎస్ ప్రిన్సిపల్ - ఉమా శంకర్ మాస్టారు



**మునగపాక మార్చి 6 మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన మునగపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 10వ తరగతి విద్యార్థి, విద్యార్థినులకు కెరీర్ గైడెన్స్ పైన అవగాహన కార్యక్రమం కశింకోటలో గల రాజీవ్ గాంధీ %=జుజూ% పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. ఉమా శంకర్ నిర్వహించారు. విద్యార్దులు వారి ఆసక్తి మేరకు ఏ విభాగంలో ఉన్నత విద్యను అభ్యసించాలి, ఆ విభాగంలో వున్న ఉద్యోగ అవకాశాలు ఏంటి, భవిష్యత్తులో విజయం సాధించటానికి ఎలా కృషి చేయాలి అనే విషయాలపై సూచనలు చేసారు. కెరీర్ విషయంలో ఏమైనా సందేహాలు వుంటే ఏ సమయంలో అయినా విద్యార్థులు, వారి తల్లి దండ్రులు వారిని కశింకోట కళాశాలలో కానీ, వారి స్వగృహంలో కానీ కలిసి సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. డాక్టర్ ఉమా శంకర్ గారు విద్యార్థుల భవిష్యత్తు పట్ల చూపిన శ్రద్ధకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు స్కూల్ కమిటీ చైర్మన్ సూర్య చంద్రరావు , ఉపాధ్యాయులు గోపి మరియు విద్యార్దులు వారికి దుశ్శాలువాతో చిరు సత్కారం చేసారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన మాతు నాయుడు కుటుంబాన్ని ఆదుకుంటాం

**- టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్.**



**నర్సీపట్నం మార్చి 6 మేజర్ న్యూస్:**

గత నెల 28వ తేదీ సుబ్బారాయుడుపాలెం వద్ద లారీ ప్రమాదంలో మరణించిన మాతు నాయుడు కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తానని కుటుంబ సభ్యుల కు చింతకాయల విజయ్ ధైర్యం చెప్పారు.గురువారం మాతు నాయుడు కుమార్తె సుర్ల సుశీల, అల్లుడు సుర్ల రాజబాబు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్‌ను కలిసి, ప్రమాదంలో మరణించిన తండ్రి మాతు నాయుడు ఘటనపై సమగ్ర విచారణ జరిపి తగిన న్యాయం చేయాలని కోరారు.విజయ్ స్పందించి, కేసు నమోదు చేసిన పట్టణ ఎస్ఐ ఉమామహేశ్వర్ రావుతో ప్రమాదం వివరాలను అడిగి తెలుసుకున్నారు. మాతు నాయుడు కుటుంబానికి ఎట్టి పరిస్థితుల్లోనూ న్యాయం జరగాలని, ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన సూచించారు.కుమార్తె సుశీలమ్మకు ధైర్యం చెప్పి, బాధిత కుటుంబానికి అండగా ఉంటానని, ఎట్టి పరిస్థితుల్లోనూ న్యాయం జరిగేలా చూస్తానని విజయ్ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబంతో పాటు శృంగవరం పార్టీ అధ్యక్షుడు వులబాల బాపిరాజు తదితరులు ఉన్నారు.

## పాడుతా తీయగా లో తృతీయ బహుమతిని

**-పొందిన ధీరజ్ కు ఘన సత్కారం.**



**నర్సీపట్నం మార్చి 6 మేజర్ న్యూస్ :**

ఈటివి పాడుతా తీయగా' మహాసంగ్రామం లో మూడవ బహు మతి సాధించిన నర్సిపట్నం వాసి దొంతంశెట్టి ధీరజ్ ను వాసవీ క్లబ్ రీజనల్ చైర్మన్ ప్రముఖ వ్యాపారవేత్త వెలగా నారాయణరావు స్వగృహమునందు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో నారాయణ రావు కుటుంబ సభ్యులు. ధీరజ్ తల్లిదండ్రులు.. కంకటాల శిల్ప. పద్మనాభుని రాజేశ్వరి. పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ ధీరజ్ పాటల్లో నీ కాదు చిత్రకళ. ఫొటో గ్రఫి, రచనల్లో నే కాకుండా పలు భాషల్లో ప్రావీణ్యం కలిగి ఉన్నాడని తెలిపారు రాబోయే రోజుల్లో మంచి గాయకుడు అవుతాడని అన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన సమయంలో నిరసన.



**మునగపాక మార్చి 6 మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వ%శీ% సమగ్ర శిక్ష ఉద్యోగుల్ని ఆదుకోవాలి అని, భోజన విరామ సమయంలో రెండు వ రోజు నిరసన వ్యక్తం చేసిన సమగ్ర శిక్ష ఉద్యోగులు, సమ్మె కాలపు ఒప్పందాలు వెంటనే అమలు చేయాలని, మినిమం ఆఫ్ టైం స్కేల్ అమలు చేస్తూ అసెంబ్లీలో ప్రకటన చేయాలని, హెచ్ ఆర్ పాలసీ అమలు చేస్తూ అసెంబ్లీలో ప్రకటన చేయాలని ఎంఈఓ ఆఫీస్ నందు ధర్నా నిర్వహించారు ఈ కార్యక్రమంలో- %ళా%. రామ లక్ష్మీ, కర్రి.లక్ష్మినారాయణ, బి అచ్యుత కృష్ణ, %+%.నూకేశ్ , %వీ%.వీరఅప్పారావు , %=%.సత్తిబాబు, %వీ%.గోవింద్ పాల్గొన్నారు

## ఎండీ నజీర్ కు ఎమ్మెల్సీ గా అవకాశం ఇవ్వాలి!

### - ఆరిలోవ గరీబ్ నవాజ్ మసీద్ కమిటీ సభ్యులు



**ఆరిలోవ, మార్చి 6, మేజర్ న్యూస్**

ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఉభయ గోదావరి జిల్లాలు కలిపి 5 జిల్లాలలో సుమారు 6 లక్షల మంది ముస్లిమ్స్ ఉన్నారని,వారందకీ న్యాయం చేసేందుకు గాను విశాఖపట్నం కు చెందిన ఎండీ నజీర్ కు ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని ఆరిలోవ కాలనీ గరీబ్ నవాజ్ మసీద్ కమిటీ తరుపున డిమాండ్ చేస్తున్నట్లు మసీద్ ప్రెసిడెంట్ జుబేర్, సభ్యులు బిలాల్ ఖాన్, మహమ్మద్ షమీమ్ తెలిపారు. విశాఖకు చెందిన ఎండీ నజీర్ కు ఎమ్మెల్సీ అవకాశాన్ని ఇచ్చి ముస్లింల ఆకాంక్షను తీర్చాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , విద్యా శాఖ మంత్రి నారా లోకేష్,కూటమి పెద్దలకు విన్నవించుకుంటున్నట్లు ముస్తఫా ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కాలేషా పేర్కొన్నారు.ఈ డిమాండ్ ను ఆరిలోవ పరిసర ప్రాంత ముస్లిం సోదరుల తరపున ప్రభుత్వానికి విన్నవిస్తున్నామన్నారు.

## న్యాయం, భద్రతయే పోలీసుల లక్ష్యం



**డుంబ్రిగుడ, మార్చి 6, మేజర్ న్యూస్:-**

ప్రజలకు నిరంతర రక్షణతోపాటు న్యాయం అందించాలనే సంకల్పం పోలీసుల లక్ష్యమని ఎస్సై పాపినాయుడు అన్నారు. స్థానిక పోలీసు స్టేషన్లో కస్తుర్బా గాంధీ గురుకుల విద్యాలయ బాలికలతో ఆత్మీయ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా విద్యార్థినిలకు మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు ఎదగాలన్నదే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోలీసు, న్యాయ వ్యవస్థలను అమలు చేస్తోందన్నారు. విద్యార్థి దశలోనే చట్టాలు, హక్కుల పట్ల అవగాహన కలిగి ఉన్నత చదువులకు ఆస్కారంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేసవి సెలవులు అనంతరం ప్రారంభం

### జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్



**డుంబ్రిగుడ, మార్చి06,మేజర్ న్యూస్:-**

డుంబ్రిగుడ ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయ భవనాలను వేసవి సెలవుల అనంతరం పాఠశాల నిర్వాహణను ప్రారంభిస్తామని సంయుక్త కలెక్టర్ అభిషేక్ గౌడ్ అన్నారు. విద్యాలయ ప్రాంగణ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. పనుల పురగతిపై ఇంజినీరింగ్ అధికారులతో అడిగి తెలుసుకున్నారు. తరగతి, వసతి, సిబ్బంది నివాస సముదాయలతోపాటు ప్రహరి నిర్మాణ పనులను క్షుణంగా పరిశీలించారు. త్వరితగతిన పూర్తి చేసి పిల్లల కష్టాలను తీర్చాలని ఇంజినీరింగ్ అధికారులకు ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడారు. తరగతుల నిర్వహణకు ఎటువంటి ఇబ్బందులు లేవని, పూర్తి స్థాయిలో పనుల జరిగితే పరిపూర్ణంగా ప్రారంభించడానికి వీలుంటుందన్నారు. అనంతరం విద్యాలయానికి సాగు భూములిచ్చిన బాధిత గిరిజనులు చేపడుతున్న ఆందోళన దీక్షలో ఆయన సందర్శించి వారితో మాట్లాడ్లారు. పనులు పూర్తయితే ఉపాధి కల్పిస్తామన్నారు. అభివృద్ధి పనులను అడ్డుకోవడంతో పిల్లలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. పిల్లలతో ఎండలో ఇబ్బందులు పడోద్దని బాధితులకు సూచించారు. తహసీల్దార్తో పూర్తి నివేదికను రప్పించి ఉపాధి కల్పించేందుకు చర్యలా చేపడతామని అన్నారు. న మానవత దృక్పదంతో ఆందోళన విరమించాలని ఆయన సూచించారు. పాఠశాల ప్రారంభానికి ముందే ఉపాధి కల్పిస్తామని ఆయన అభయమిచ్చారు.

## 10న ఉమాకామేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



**సరుబుజ్జిలి, మార్చి 6, మేజర్ న్యూస్**

సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం గ్రామంలో వంశధార నదీ తీరంలో ఉన్న శ్రీ ఉమాకామేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని ఈనెల 10వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు గంగవరపు వాసుదేవ శర్మ తెలిపారు. శ్రీ క్రోధి నామ సంవత్సర ఉత్తరాయణం పాల్గున శుద్ధ ఏకాదశి సందర్భంగా సోమవారం ఉదయం 9 గంటలకు స్వామి వారి కళ్యాణాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయం ఆవరణలో అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## ఇంటి కొళాయిలకు అక్రమంగా మోటార్లు బిగిస్తే కఠిన చర్యలు

### -ఆమదాలవలస మున్సిపల్ కమిషనర్ బాలాజీ ప్రసాద్



**ఆమదాలవలస, మార్చి 6, మేజర్ న్యూస్**

ఆమదాలవలస పురపాలక సంఘంలో వేసవి దృష్ట్యా పట్టణ ప్రజలకు మంచినీటి సరఫరా చేయుటలో అంతరాయం ఏర్పడకుండా చేయుటకు వివిధ వార్డులలో ఇంటి యజమానులు ఇంటి కుళాయిలకు అక్రమంగా మోటార్లు బిగించి నీటిని తోడుతున్న వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని మునిసిపల్ కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ వార్డులలో ఇంటి కుళాయి యజమానులకు మంచినీటి సరఫరాయం అంతరాయం ఏర్పడుతున్నందున పలువురు పట్టణ ప్రజలు ఫిర్యాదులు చేయటంపై కుళాయిలకు మోటర్లు పెట్టిన ఇంటి యజమానులకు ఇంటి కొళాయిను డమ్మీ చేసి వారిపై రూ. 3000/- రూపాయలు అపరాధ రుసుము తో పాటు పురపాలక సంఘ చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోబడినని హెచ్చరించారు.

## జాతీయస్థాయి టెక్ ఫెస్టివల్ ఎలక్ట్రా 2కె25 ఘనంగా ప్రారంభం







**తగరపువలస, మార్చి 06, మేజర్ న్యూస్ :**

స్థానిక అనిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో గురువారం జాతీయస్థాయి సాంకేతిక సమ్మేళనం కళాశాల సంస్కృతిక ప్రాంగణంలో ఘనంగా ప్రారంభించబడింది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభోత్సవ సభలో ముఖ్య అతిథి భారత్ కు చెందిన ఎం. ఎన్. సి. సాఫ్ట్వేర్ సంస్థ ఇన్ఫోసిస్ విశాఖపట్నం అధిపతి నర్ర సురేష్ జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం కష్టపడే తత్వం క్రమశిక్షణతో సాఫ్ట్వేర్ కోడింగ్, ఏ. ఐ. టూల్స్ పై దృష్టి సారిస్తే రతన్ టాటా వంటి పారిశ్రామికవేత్తలు, సత్యా నాదెళ్ల మరియు సుందర్ పిచాయ్ వంటి సాఫ్ట్వేర్ నిపుణులు కావచ్చునని ఉద్బోధించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ,మిషన్ లెర్నింగ్, రోబోటిక్స్ , ఐ.ఓ. టి. , వి. ఎల్. ఎస్. ఐ. మరియు ఫైవ్ జి కమ్యూనికేషన్స్ వంటి ఆధునిక పరిజ్ఞానం పై పట్టు సాధించాలని విద్యార్థులను కోరారు. ప్రతిభ ఉన్న విద్యార్థులను సాఫ్ట్వేర్ రంగం నిరంతరం ప్రోత్సహిస్తుందని, రోజు రోజుకి మారుతున్న పరిస్థితిని బట్టి పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులు నూతన టూల్స్ నేర్చుకుని సన్నద్ధంగా ఉంటే అద్భుతమైన అవకాశాలను అందిపించుకుంటారని తెలియజేశారు. ప్రిన్సిపాల్ కాల్వ శ్రీరామ కృష్ణ మాట్లాడుతూ తరచూ కళాశాలలో సాంకేతి సదస్సులు నిర్వహించడం లో అనిట్స్ కళాశాల ముందు ఉంటుందని తెలియజేశారు. పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక నిపుణులుగా విద్యార్థులు తయారు చేయడం కొరకు కళాశాల యాజమాన్యం అధ్యాపకులు కృషి చేస్తున్నారని, పరిశోధనకు అవసరమైన అన్ని వసతులు కళాశాల కల్పిస్తుందని తెలియజేశారు. విద్యార్థులు ఏ రంగంలో ఆసక్తి మరియు నైపుణ్యం కలిగి ఉన్నారు అన్నదానిని గుర్తించి ఆ రంగంలో అధ్యాపకులు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. ఈ.సీ.ఈ. విభాగ అధిపతి డాక్టర్ బండి జగదీష్ మాట్లాడుతూ సదస్సు యొక్క ప్రాధాన్యం, ప్రణాళిక వివరించారు. వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు పేపర్ ప్రజెంటేషన్, ఎలక్ట్రానిక్ సర్క్యూట్స్ రూపకల్పన, సాంకేతిక క్విజ్, రోబోటిక్స్ వర్క్ షాప్,పోస్టర్ ప్రజెంటేషన్, చార్మ్ విత్ గ్రేస్, లాన్ గేమింగ్, వ్యాపార సదస్సు మరియు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొంటారని తెలియజేశారు. ఈ సాంకేతిక సమ్మేళనం రెండు రోజులపాటు నిర్వహిస్తారని తెలియజేశారు.ఈ సదస్సులో అకాడమిక్స్ హెడ్ డాక్టర్ రాజలక్ష్మి, వివిధ విభాగ అధిపతులు, అధ్యాపకులు, సాంకేతిక సిబ్బంది మరియు వివిధ కళాశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు

## అవంతి విద్యార్థులు వైజ్ఞానిక వేడుకలలో అద్భుత నైపుణ్యత ప్రదర్శించారు




**తగరపువలస, మార్చి 06, మేజర్ న్యూస్ :**

స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు వివిధ కళాశాలలు అయినటువంటి జె.ఎన్.టి.యు - గురజాడ, విజయనగరం, సిద్ధార్థ యూనివర్సిటీ, విజయవాడ, జి.ఎమ్.ఆర్. ఇంజనీరింగ్ కళాశాల, రాజాం, అవంతీస్ రిసెర్చ్ అండ్ టెక్నలాజికల్ అకాడమీ, భోగాపురం కళాశాలలో జరిగిన వైజ్ఞానిక వేడుకలలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో అత్యున్నత ప్రతిభను కనపరిచారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ ప్రయోగాలపైన నైపుణ్యం ప్రదర్శించారు, అలాగే మారుతున్న పరిస్థితులనుగుణంగా ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు పై దృష్టి పెట్టి సమాజానికి దిశానిర్దేశం చేసినారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ ప్రయోగాలను సాంకేతిక ఉత్సవములో శభాష్ అనిపించుకున్నారు. అవంతి కళాశాలల చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ డా. బి. మురళీకృష్ణ, డైరెక్టర్ డా. ఎ. చంద్రశేఖర్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు విద్యార్థులను ప్రశంసించారు.

## దబ్బంద నుండి మధురవాడ రోడ్డు ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబును కలిసిన

### -టిడిపి జిల్లా కార్యదర్శి జోగ ముత్యాలు



**ఆనందపురం మార్చ్ 6 మేజర్ న్యూస్**

మామిడిలోవ గ్రామపంచాయతీ లో ఉన్న దబ్బంద గ్రామము నుండి మధురవాడ వైపు వెళ్లే బక్కన పాలెం వరకు రోడ్డు వేయుటకు ఫారెస్ట్ పర్మిషన్ ఇప్పించవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ని మామిడిలోవ గ్రామానికి చెందిన టిడిపి జిల్లా కార్యదర్శి జాగ ముత్యాలుకోరారు. ముఖ్యమంత్రి స్పందిస్తూ త్వరలో ఫారెస్ట్ డిపార్మెంట్ కి లెటర్ వ్రాస్తానని తొందరగా ఈ చర్య చేపడతామని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి జోగ ముత్యాలు కి హామీ ఇచ్చారు. ఈ సమస్యతో పెందుర్తి ఆనందపురం హైవేకి వెళ్లడానికి అటు మధురవాడ వెళ్లడానికి ప్రజలకు చాలా ఉపయోగంగా ఉంటుందన్నారు. బక్కన పాలెం శింబువాని పాలెం వయో మధురవాడ వెళ్లే రహదారి కోసం నారా చంద్రబాబునాయుడు గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు.

## ఉపమాక బందోబస్తు ఏర్పాట్లపై సమీక్ష.....



**నక్కపల్లి:మేజర్ న్యూస్ మార్చి 6:**

ఈనెల 9వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఉత్తరాంధ్ర కలియుగ దైవం ఉపమాక వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాలకు సంబంధించి బందోబస్తు ఏర్పాట్లను నర్సీపట్నం డివిజనల్ పోలీస్ అధికారి పోతిరెడ్డి శ్రీనివాసరావు గురువారం పరిశీలించారు. ఈనెల 10వ తేదీన అంగరంగ వైభవంగా జరిగే వెంకటేశ్వర స్వామి కళ్యాణానికి సంబంధించిన ఏర్పాటు పై పూర్తిస్థాయి వివరాలను సీఐకే కుమార్ స్వామి తెలియజేశారు. ఈ మేరకు కళ్యాణం జరిగే కళ్యాణ వేదిక రథోత్సవం తిరిగే తిరువీధులు ఎదురు సన్నాహ మహోత్సవ కార్యక్రమం తోపాటు బందు సరస్సులో పుణ్యస్నానాలు ఆచరించే బంధురు సరస్సును అక్కడ జరుగుతున్న ఏర్పాట్లు ఉత్సవాలకు వచ్చే భక్తులు రహదారి మార్గాలు పార్కింగ్ ప్రదేశాలను పూర్తిస్థాయిలో పరిశీలించారు. ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కాకుండా సక్రమంగా కళ్యాణ ఉత్సవాలు జరిగేటట్లు చూసుకోవాలని, భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకూడదని, విఐపి లు వచ్చేటప్పుడు వారి రహదారి మార్గాల్లో చేరుకునే విధానం ఎక్కడ కూడా భక్తులకి ఇబ్బంది కలగకూడదని, ఆ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కళ్యాణ ఉత్సవాలకు సంబంధించి టిటిడి అధికారులతో పాటు ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాదాచార్యులతో అడిగి తెలుసుకున్నారు .ఆయనతోపాటు ఎస్. రాయవరం సిఐ లడ్డు రామకృష్ణ, ఎస్సై సన్నీ బాబు ఉన్నారు.

## పన్నులు చెల్లింపులలో నిర్లక్ష్యం వలదు...ఇంటి పన్నులు చెల్లించండి

### -పంచాయతీ కార్యదర్శి షేక్ సంసున్నిషా బేగం

**ఆనందపురం మార్చ్ 6 మేజర్ న్యూస్**



ఇంటి పన్నులు సమయానికి చెల్లించాల్సిన బాధ్యత పంచాయతీ ప్రజలపై ఉందని, ప్రతి ఒక్కరు నిర్ణీత కాలంలో పన్నులు చెల్లించాలని అనందపురం మండలం, బంటుపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి షేక్ సంసున్నిషా బేగం తెలిపారు. పంచాయతీ పరిధిలో ఇప్పటివరకు 50 శాతం టాక్స్ కలెక్ట్ చేసామని, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం ప్రకారం 1994 సెక్షన్ 61 ప్రకారం జీవో నెంబర్ 30 పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి 1995 రూల్ నెంబర్ 31 ప్రకారం ఇంటి యజమానులు నిర్నిత కాలంలో పన్నులు చెల్లించాలి. డిమాండ్ రసీదు ఇచ్చిన తర్వాత ఏడు రోజుల్లో పన్ను చెల్లించనిచో చట్ట ప్రకారం నోటీసులు అందజేసి చట్ట పరంగా చర్యలు తీసుకొననే అధికారం అధికారులకు ఉంటుంది. పంచాయతీ ప్రజలందరూ సహకరించి నిర్ణీత సమయంలో ఇంటి పనులు చెల్లించాలని, తెలిపారు అలాగే 1994 చట్టం ప్రకారం సెక్షన్ 25 నుండి 36 వరకు గల నియమా వాళ్ళని అనుసరిస్తూ ఆస్తిని జప్తు చేసే అధికారం పంచాయతీకి ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. కావున ప్రజలందరూ దయచేసి పంచాయతీకి ఆదాయాన్ని అందించి రాష్ట్ర అభివృద్ధితో పాటు పంచాయతీ అభివృద్ధికి తోడ్పడాలని కార్యదర్శి తెలిపారు.

## మహిళ సదస్సు ఏర్పాట్లను పరిశీలించిన డీఎస్పీలు..



**నక్కపల్లి:మేజర్ న్యూస్ మార్చి6:**

నక్కపల్లి జూనియర్ కళాశాల వేదికగా ఈనెల తొమ్మిదో తేదీన జరిగే మహిళ సదస్సుకు సంబంధించిన బందోబస్తు ఏర్పాట్లను నర్సీపట్నం డిఎస్పి పోతిరెడ్డి శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి అప్పారావు లు కలిసి పరిశీలించారు. ఈ సదస్సుకు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ,జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా లు రానున్నారు. అందుకు సంబంధించి జరిగే కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగేటట్లు ముందుగా సభ జరిగే ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం మండల స్థాయి అధికారులతో పాటు మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ,ఇతర పోలీసు సిబ్బందితో చర్చించారు. అనంతరం సీఐ కే. కుమార్ స్వామి సభ వేదిక వివరాలను తెలియజేశారు. ఎస్. రాయవరం సీఐ లడ్డు రామకృష్ణ ఎస్సై సన్నిబాబు ఉన్నారు.

## పిల్లి సత్యనారాయణ కుటుంబీకులను ఓదార్చిన ఎంపీపీ రమేష్



**కొయ్యూరు మార్చి 6 మేజర్ న్యూస్ :**

ఇటీవల మృతి చెందిన మండలంలోని రేవల్ల గ్రామానికి చెందిన పిల్లి సత్యనారాయణ కుటుంబాన్ని గురువారం సాయంత్రం ఎంపీపీ రమేష్ పరామర్శించారు. మృతుడు సత్యనారాయణ భార్య లక్ష్మి, కుమారులు వసంత్ కుమార్, శ్రీను లను ఎంపీపీ రమేష్ బాబు ఓదార్చే ప్రయత్నం చేశారు. ప్రభుత్వం నుండి అందాల్సిన సామాజిక పెన్షన్ తదితర అర్హత కలిగిన ఎటువంటి సాయానికైనా తన వంతు కృషి చేస్తానని ఎంపీపీ రమేష్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగేంద్ర, బూరుగు కుశల, మాజీ సర్పంచ్ కొండపల్లి దేవుడు, టిడిపి నేత మట్టపర్తి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ఆరోగ్యాలు కాపాడుకుంటే.. భవిష్యత్తులో అనారోగ్యాలకు గురికారు: హెటిరో ప్రతినిధులు





**నక్కపల్లి: (మేజర్ న్యూస్ మార్చి 6)**

గ్రామ అభివృద్ధితోపాటు ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని ఏకైక లక్ష్యంతో ఆరోగ్యమే మహాభాగ్యం అనే ప్రధాన నినాదంతో హెట్టిరో చైర్మన్, రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి ఒక మంచి కార్యక్రమానికి సి ఎస్ ఆర్ కార్యక్రమాల్లో భాగంగా శ్రీకారం చుట్టారు అందులో భాగంగా గురువారం శుభ్రత– పరిశుభ్రత అనే కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛమైన త్రాగునీరు త్రాగితే సంపూర్ణమైన ఆరోగ్యం సాధించగలుగుతాం.. తద్వారా పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకుంటే మంచి ఆరోగ్యాన్ని పొందగలుగుతాం... అనే కార్యక్రమాన్ని నిర్వహించేందుకు మండలంలో ఒక ప్రణాళికను రూపొందించారు. అందులో భాగంగా పాఠశాలలో ఉన్న ప్రధానంగా విద్యార్థినిలకు బోధించే మహిళా ఉపాధ్యాయులకు రెండు రోజులు పాటు శిక్షణ కార్యక్రమాన్ని నక్కపల్లి బాలికోన్నత పాఠశాలలో గురువారం ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని సేఫ్టీ జీఎం ఎస్. కుల్లయ్య రెడ్డి, అకౌంటెంట్స్ జీఎం ఎం. సుబ్బారెడ్డి, సీనియర్ జనరల్ మేనేజర్ ఎన్. రాజారెడ్డి, ఎంఈఓ ఎన్. నరేష్ లు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి సమాజంలో మహిళల పాత్ర చాలా ప్రాముఖ్యత కలిగినదని, అన్ని రంగాల్లో రాణించేందుకు ముందడుగు వేస్తారని అటువంటి మహిళలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందుకే వారిని చైతన్యపరిచేందుకు పలు కార్యక్రమాలు రూపకల్పన చేస్తూ వస్తున్నారని అన్నారు. పాఠశాలలో విద్యార్థినిలు విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చాలామంది స్వచ్ఛమైన త్రాగునీరు త్రాగకపోవడం వలన, మంచి వాతావరణంలో ఉండకపోవడం వలన అనారోగ్యాలకు గురికా వస్తున్నారని అటువంటి పరిస్థితి తెచ్చుకోకుండా ముందు నుంచే ఆరోగ్యమైన సూత్రాలు పాటిస్తే సంపూర్ణమైన ఆరోగ్యం సాధించిన వాళ్ళమవుతామని, మనతోపాటు చుట్టూ ఉన్నవారు కూడా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఇది డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి ప్రధాన లక్ష్యం అని అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరిలో చైతన్యం కల్పించాలని ఉద్దేశంతో అది ఒక్క ఉపాధ్యాయుల ద్వారా సాధ్యమవుతుందని భావించి ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎటువంటి అనారోగ్యాలకు గురికావాల్సిన అవసరం ఉండదని అన్నారు. స్వచ్ఛమైన త్రాగునీరు పరిశుభ్రమైన వాతావరణంలో జీవిస్తే ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదని చెప్పారు. మహిళా ఉపాధ్యాయులు ఈ విషయంలో విద్యార్థినులకు పూర్తిస్థాయిలో తెలియజేస్తే వారి ఆలోచన విధానాన్ని బట్టి తల్లిదండ్రులను చైతన్య పరిచయమే కాకుండా సమాజంలోనే మార్పులు తీసుకురావడానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఎక్కువగా రక్తహీనతతో బాధపడుతున్న బాలికలు పౌష్టికారమైన ఆహారం తీసుకోవాలని రోజుకు నాలుగు లీటర్లు నీరు త్రాగేటట్టు చూసుకోవాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన మహిళ ఉపాధ్యాయులకు ఏ పద్మజ సిహెచ్ మల్లేశ్వరి లు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ మేరకు సిఎస్ఆర్ ద్వారా నక్కపల్లి పరిశ్రమ చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి చేపట్టిన అనేకమైన సంక్షేమ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని, అందులో ప్రధానంగా విద్యకు పెద్ద ప్రాధాన్యత ఇచ్చారని ఎంఈఓ నరేష్ అన్నారు. సీనియర్ జీఎం రాజారెడ్డి మాట్లాడుతూ చైర్మన్ డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతులుగా ఉండాలని, అందుకోసం ఎంత ఖర్చయినా పర్వాలేదని భావించిన వ్యక్తిని అని, స్థానికంగా ఉన్న మహిళలకు 33% రిజర్వేషన్ లో భాగంగా కంపెనీలో వారి వారి స్థాయిని బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఏకైక లక్ష్యంతో ప్రణాళికలు రూపొందిస్తున్నారని, భవిష్యత్తులో జరిగి తీరుతుందని అన్నారు. విద్యా, వైద్యం ,ఆరోగ్యం, రహదారుల నిర్మాణం, త్రాగునీరు వంటి వాటికి అధిక ప్రాధాన్తిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుందర్రావు, లలిత, సిఎస్ఆర్ ప్రతినిధులు ఏ. రాజు, అరుణ్ కుమార్ రెడ్డి, చింతల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు

## దంత వైద్యాన్ని సామాన్యులకు చేరువ చేయాలి

### -వీ డెంటల్ లో ఘనంగా దంత వైద్యుల దినోత్సవం



**అక్కయ్యపాలెం మార్చి 6 మేజర్ న్యూస్**

ఆధునిక దంత వైద్యాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకురావాలని ఇండియన్ డెంటల్ అసోసియేషన్ గ్రేటర్ విశాఖ కన్వీనర్, సీనియర్ ఓరల్ సర్జన్ అండ్ ఇంప్లాంటోలజిస్ట్ డాక్టర్ పి.అనీల్ అన్నారు. గురువారం శంకరమఠం రోడ్ లో ఉన్న వీ డెంటల్ హాస్పిటల్ లో దంత వైద్యుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో డాక్టర్ అనిల్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దంత వైద్య రంగంలో ఎప్పటికప్పుడు వస్తున్న ఆధునిక చికిత్స విధానాల పట్ల అవగాహన పెంచుకుంటూ నొప్పిలేని వైద్యాన్ని అందించినప్పుడు వైద్యులు రోగుల మనసును గెలుస్తారని ఆయన పేర్కొన్నారు. ప్రజల్లో నోటి ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడంలో దంత వైద్యుల పాత్ర కీలకమైనది అన్నారు.ఈ సందర్భంగా వీ డెంటల్ ఆసుపత్రి వైద్య బృందం డాక్టర్ అనిల్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ డాక్టర్ ఇంటి శ్రీవిద్య, డాక్టర్ ఎస్. శౌర్య, వి డెంటల్ హాస్పిటల్ డైరెక్టర్ కె.ఎం. కె. రమేష్, అడ్మిన్ మేనేజర్ సిహెచ్ పార్వతి, కె. మేరీ, కె.తులసి, రాజ్యలక్ష్మి, లిఖిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండీ నజీర్ కు ఎమ్మెల్సీ గా అవకాశం ఇవ్వాలి!

### - ఆరిలోవ గరీబ్ నవాజ్ మసీద్ కమిటీ సభ్యులు



**ఆరిలోవ, మార్చి 6, మేజర్ న్యూస్**

ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఉభయ గోదావరి జిల్లాలు కలిపి 5 జిల్లాలలో సుమారు 6 లక్షల మంది ముస్లిమ్స్ ఉన్నారని,వారందకీ న్యాయం చేసేందుకు గాను విశాఖపట్నం కు చెందిన ఎండీ నజీర్ కు ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని ఆరిలోవ కాలనీ గరీబ్ నవాజ్ మసీద్ కమిటీ తరుపున డిమాండ్ చేస్తున్నట్లు మసీద్ ప్రెసిడెంట్ జుబేర్, సభ్యులు బిలాల్ ఖాన్, మహమ్మద్ షమీమ్ తెలిపారు. విశాఖకు చెందిన ఎండీ నజీర్ కు ఎమ్మెల్సీ అవకాశాన్ని ఇచ్చి ముస్లింల ఆకాంక్షను తీర్చాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , విద్యా శాఖ మంత్రి నారా లోకేష్,కూటమి పెద్దలకు విన్నవించుకుంటున్నట్లు ముస్తఫా ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కాలేషా పేర్కొన్నారు.ఈ డిమాండ్ ను ఆరిలోవ పరిసర ప్రాంత ముస్లిం సోదరుల తరపున ప్రభుత్వానికి విన్నవిస్తున్నామన్నారు.

## నేడు శ్రీ ఎల్లమ్మ వారి అనుపు మహోత్సవం

**భీమునిపట్నం, మార్చి 06, మేజర్ న్యూస్ :**

స్థానిక శ్రీ ఎల్లమ్మ వారి అనుపు మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహిస్తామని ఉత్సవ కమిటీ అధ్యక్షులు వెరిపండా శేఖర్ తెలిపారు. శుక్రవారం ఉదయం నుండి దర్శనాలు జరుగుతాయని, భక్తులు, ప్రజలు అమ్మవారికి పసుపు, కుంకుమ సమర్పించుకోవాలని కోరారు.

## వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవానికి అధికారులకు ఆహ్వానాలు.





**నక్కపల్లి(మేజర్ న్యూస్ మార్చి 6)**

:ఉత్తరాంధ్ర కలియుగ దైవం శ్రీ ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవాలు ఈనెల తొమ్మిదో తేదీ నుంచి ప్రారంభం కానున్నాయని పదో తేదీన అత్యంత వైభవంగా స్వామివారి కల్యాణం జరుగుతుందని ఆ కళ్యాణానికి రావాలంటూ నర్సీపట్నం డివిజన్ రెవిన్యూ అధికారి వివి రమణ తోపాటు నక్కపల్లి ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తిలకు గురువారం నిర్వహణ కమిటీ సభ్యులు అందజేశారు. అందజేసిన వారిలో టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ,మాజీ దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టిబుజ్జి, గింజల లక్ష్మణరావు, తోలేటి శ్రీను పెదపూడి శంకర్రావు లు ఉన్నారు.

## నూరు శాతం ప్రకృతి వ్యవసాయం గా లోవ కొత్తపల్లి గ్రామం ఎంపిక



**మార్చి 6, మేజర్ న్యూస్:**

మాడుగుల జాలంపల్లి పంచాయతీ లోవ కొత్తపల్లి గ్రామం ప్రకృతి వ్యవసాయ గ్రామంగా ఎంపిక చేయడం జరిగింది ఈరోజు వ్యవసాయ శాఖ మరియు ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది కలిసి సమావేశం ఏర్పాటు చేసి లొవ కొత్తపల్లి గ్రామం నూరు శాతం ప్రకృతి వ్యవసాయం గ్రామంగా ఎంపిక చేయడం జరిగింది. రాబోయే తొలకరి అనగా కరీఫ్ 2025 పంట కాలములో లో కొత్తపల్లి గ్రామంలో ఉన్న రైతులందరూ అన్ని రకాల పంటలను సేంద్రియ వ్యవసాయ పద్ధతిలో పాటించమని రసాయన క ఎరువులు మరియు పురుగుల మందులు వాడకుండా ప్రకృతిలో లభ్యమయ్యే ఓనరుల తో చేసిన కషాయలను మరియు గోమాతలను మరియు పేడతో తయారుచేసిన ఎరువులను మాత్రమే ఉపయోగించి ఈ విధమైన పద్ధతిలో పాటించవలసి గా రైతులందరూ పంట పెట్టుబడులను తగ్గుతాయని న్యాయమైన అధిక దిగుబడులను పొందవచ్చని అంతేకాకుండా భూసారాన్ని ని కాపాడ వచ్చని పర్యావరణ కాలుష్యం తగ్గించడం జరుగుతుందని రైతులందరికీ అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం వాసుదేవరావు ప్రకృతి వ్యవసాయ అధికారి ట్రైనర్ దేవి మరియు వారి సిబ్బంది రైతులు పాల్గొన్నారు

## వంశధారతో రెండు పంటలకు సాగునీరు..

### - గత ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేసింది.- మిగులు ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి.- వ్యవసాయ యంత్రాలు సబ్సిడీతో అందించాలి.- గ్రామీణ ప్రాంతాల పారిశుధ్యానికి ప్రాధాన్యత నివ్వాలి.- ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి.

**నరసన్నపేట మార్చి 6 మేజర్ న్యూస్ :**




నరసన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి వ్యవసాయ బడ్జెట్ పై శాసనసభలో రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను అభినందిస్తూ గత ప్రభుత్వం రైతుల పట్ల వ్యవహరించిన నిర్లక్ష్య వైఖరిని సభలో ఎండ కట్టారు. ఐదేళ్ల పాలన కాలంలో రైతుల సంక్షేమానికి, సాగునీరు అందించడానికి, కాలువలలో పూడిక తీత పనుల నిర్వహణకు జగన్ రెడ్డి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదని, దాంతో వ్యవసాయము సంక్షోభంలోకి చేరుకుందని, రాష్ట్ర జనాభాలో 70 శాతం ప్రజలు వ్యవసాయ అనుబంధ రంగాలపై ఆధారపడి ఉన్నారని, కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని మరింత ప్రోత్సాహం అందించాలని విజ్ఞప్తి చేశారు. వ్యవసాయరంగం నేడు మూడు రకాల సమస్యలతో సతమతమవుతుందని కూలీల కొరత, వ్యవసాయానికి చీడపీడల బెడద, ప్రకృతి వైపరీత్యాలు వీటిని తట్టుకుని పండించిన పంట చేతికొచ్చే సమయంలో గిట్టుబాటు ధర లేకపోవడం వల్ల రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో రైతుల్లో వ్యవసాయంపై ఆశ చిగురించిందని దానికి పెద్ద ఉదాహరణ ధాన్యం కొనుగోలు ప్రభుత్వమే చేపట్టి 12 గంటల్లో రైతులు ఖాతాల్లోకి డబ్బులు జమ చేయడం ఆనందింపదగ్గ విషయమని, రైతులు దగ్గర మిగిలి ఉన్న 10 శాతం ధాన్యం విలువలను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని రమణమూర్తి విజ్ఞప్తి చేశారు. 2014 19 తెలుగుదేశం ప్రభుత్వం పరిపాలనా కాలంలో రైతులకు వ్యవసాయ యంత్రాలను సబ్సిడీతో అందించడం జరిగిందని, ప్రభుత్వం మరలా ఆ విధానాన్ని అవలంబించాలని సూచించారు. వంశధార ప్రాజెక్టు నిర్మాణ పనులు 95% పూర్తయి ఐదు శాతం పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని వాటిని పూర్తిచేసి శ్రీకాకుళం జిల్లా రైతులకు రెండు పంటలకు సాగునీరు అందించాలని, అందుకు బడ్జెట్లో చేసిన కేటాయింపులపై హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల నిలిచిపోయిన లిఫ్ట్ ఇరిగేషన్ పనులు, విద్యుత్తు కనెక్షన్లను మంజూరు చేసేందుకు కృషి చేయాలని అన్నారు. ఓటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో పంచాయతీరాజ్ వ్యవస్థను గాడిలో పెట్టారని, ఎనిమిది నెలల పాలనా కాలంలో రోడ్ల నిర్మాణాలను, గ్రామాల అనుసంధాన రోడ్లు సిసి రోడ్ల నిర్మాణాలు పెద్ద ఎత్తున చేపట్టడం అభినందించదగ్గ విషయమని, గ్రామాలలో బహిరంగ మలవిసర్జనపై ప్రభుత్వం దృష్టి సారించి మరుగుదొడ్ల నిర్మాణాలను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యనికి ప్రథమ ప్రాధాన్యతిస్తూ గ్రామ పంచాయతీల పరిపుష్టికి కృషి చేయాలని, ఇంటింటా తడి చెత్త పొడి చెత్త సేకరించే విధానాన్ని అమలు చేయాలని సూచించారు.

## బాబోయ్ దొంగలు...! భయం గుప్పెట్లో పట్టణ ప్రజలు..!

### - శ్రీనివాస్ నగర్ లో దొంగతనం.- ప్రశాంత పట్టణంలో దొంగతనాలు, దోపిడీలు, హత్యలపట్ల ఆందోళన.- పోలీస్ గస్తీ ముమ్మరం చేయాలని స్థానికుల విజ్ఞప్తి.

**నరసన్నపేట మార్చి 6 మేజర్ న్యూస్ :**





నరసన్నపేట పట్టణ పరిసర ప్రాంతాలలో జోరుగా జరుగుతున్న దొంగతనాలు పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో ఉర్లాంలో జరిగిన బంగారం దుకాణ దోపిడీ అనంతరము, పట్టణంలో అరతులం బంగారం కోసం వృద్ధురాలిని హత్య చేయడం, తాజాగా శ్రీనివాస్ నగర్ లో దొంగతనం పట్టణ ప్రాంత ప్రజల్లో భయాందోళన రేకెత్తిస్తున్నాయి. పట్టణంలో దొంగల సంచారం ఎక్కువైంది. తాళం వేసి ఉన్న ఇల్లులను గమనించి రాత్రి సమయాల్లో దోపిడీకి పాల్పడుతున్నారు. బుధవారం రాత్రి జరిగిన తాజా సంఘటనతో పట్టణ ప్రజలు హడలిపోతున్నారు. ప్రశాంతమైన నరసన్నపేట పట్టణంలో దోపిడీలు దొంగతనాలు హత్యలు జరగడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శ్రీనివాస్ నగర్ లో పట్నాన నాగేశ్వరరావు ఇంట్లో బుధవారం రాత్రి దొంగతనం జరిగింది. స్థానికుల ఫిర్యాదు మేరకు అక్కడికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇంటి యజమాని తీర్థయాత్రలకు వెళ్లడానికి గమనించిన దొంగలు దోపిడీకి పాల్పడినట్లు ఇంట్లో రెండు తులాల బంగారము, 20 వేల రూపాయల నగదు, ద్విచక్ర వాహనాన్ని దొంగిలించకపోయినట్లు ఇంటి యజమాని తెలియజేశారు. పట్టణంలో జరుగుతున్న దొంగతనాలు దోపిడీలు పై పోలీసులు నిఘా పెంచాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఫోన్ కోసం కుమార్తెతో గొడవ.... తండ్రి సూసైడ్

**ఆరిలోవ, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్**




ఆరిలోవ లో పురుగు మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందాడు.ఆరిలోవ ఎస్ఐ వై.కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం..ఆరిలోవ దుర్గా బజారుకు చెందిన బి.మణికంఠకు పదో తరగతి చదువుతున్న కుమార్తె ఉంది. ఫోన్ విషయంలో తండ్రి, కూతురి మధ్య గొడవ జరిగింది. దీంతో మనస్తాపానికి గురైన మణికంఠ ఫిబ్రవరి 24న పురుగుల మందు తాగాడు. ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు.

# పేదరికం లేని సమాజ నిర్మాణమే లక్ష్యం

## -జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్-జిల్లాలో 8వ తేదీ నుంచి పి-4 సర్వే



**శ్రీకాకుళం, మార్చి 6, మేజర్ న్యూస్:**

పేదరికం లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పబ్లిక్, ప్రైవేట్, పీపుల్ పార్టనర్షిప్స్ (పి 4) సర్వేకు కార్యాచరణ రూపొందించిందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. ఈ సర్వే కోసం ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్‌ను ఉపయోగించి ఈ నెల 8వ తేదీ నుండి గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా సర్వే ప్రారంభించి 15వ తేదీ నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ఈ సర్వేపై మార్చి 6, 7 తేదీల్లో ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు తమ పరిధిలోని గ్రామ, వార్డు సచివాలయ సిబ్బందికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, పేదరికాన్ని దూరం చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చేపడుతున్న కార్యక్రమాలకు అదనంగా సామాజికంగా, ఆర్థికంగా ఉన్నత స్థాయిలో ఉన్న కుటుంబాలు తమ సామాజిక బాధ్యతగా అట్టడుగున ఉన్న కుటుంబాలకు మద్దతుగా నిలిచేలా ప్రోత్సహించడం ఈ పి4 విధానం ముఖ్య ఉద్దేశమని వివరించారు. పేదల అవసరాలను గుర్తించి వారి సమగ్రాభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టుల రూపకల్పనకు ఈ సర్వే దోహదపడుతుందని, ప్రస్తుతం కుటుంబాలు అందుకుంటున్న పథకాలపై ఈ సర్వే ఎలాంటి ప్రభావం చూపబోదని, సర్వే ద్వారా సేకరించిన డేటా ఆధారంగా కుటుంబ అవసరాలకు అనుగుణంగా సమర్థవంతమైన ప్రణాళికలు రూపొందించవచ్చన్నారు. ఈ సర్వేపై ప్రజల్లో నెలకొన్న అపోహలను తొలగించి అన్ని శాఖల సమన్వయ, సమష్టి భాగస్వామ్యంతో సర్వేను విజయవంతంగా పూర్తి చేసేందుకు క్షేత్రస్థాయి అధికారులు కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# గీత కార్మికులకు పారదర్శకంగా షాపుల కేటాయింపు



**శ్రీకాకుళం, మార్చి 6, మేజర్ న్యూస్:**

జిల్లాలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో కల్లు గీత కార్మికుల్లోని ఉప కులాలకు కేటాయించిన 18 షాపులకు జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ గురువారం లాటరీ తీశారు. గీత కార్మికులకు (శ్రీశయన, సెగిడి, గౌడ, యాత, సొండి) షాపుల కేటాయింపు ప్రక్రియను నగరంలోని డా? బి.ఆర్. అంబేద్కర్ కళావేదికలో పారదర్శకంగా పూర్తి చేశారు. జిల్లాలోని 18 షాపులకు మొత్తం 204 దరఖాస్తులు రాగా, లాటరీ ద్వారా శ్రీశయన కులానికి చెందిన 10 మందికి, సెగిడి కులానికి చెందిన 4 గురికి, గౌడ, యాత కులానికి ఒక్కొక్కటి చొప్పున, సొండి కులానికి చెందిన ఇద్దరికీ లాటరీ ద్వారా షాపులు కేటాయింపు ప్రక్రియను జాయింట్ కలెక్టర్ స్వయంగా లాటరీ ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ, కులం, స్థానికత, ఉప కులాన్ని నిర్ధారించే ధృవీకరణ పత్రాలు సమర్పించడంతో పాటు, నిర్దేశించిన మొత్తాన్ని రేపటి లోగా చెల్లించిన వారికే షాపులు కేటాయిస్తామని తెలిపారు. ఒకవేళ ఎవరైనా అనర్హతకు గురైతే మొదటి ప్రాధాన్యతలో వచ్చిన తర్వాతి వ్యక్తికి షాపులు కేటాయిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ తిరుపతి నాయుడు, ఇతర ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది, పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు. ఈ లాటరీ ప్రక్రియను పూర్తిగా వీడియోగ్రఫీ ద్వారా చిత్రీకరించారు.

# శభాష్ శంకర్

## - సూటిగా... సుత్తి లేకుండా పది నిమిషాల్లో ముగించావ్..!- శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్‌కు స్పీకర్ రఘు రామ కృష్ణ రాజు ప్రసంశలు

**శ్రీకాకుళం, మార్చి 06, మేజర్ న్యూస్:**



ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అద్భుతంగా ప్రసంగించారు... ప్రతిపక్షాలపై విమర్శనాస్త్రాలు ఎక్కుపెట్టి... అధికార పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలు, ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోని ముఖ్యాంశాలను వివరించిన తీరు అసెంబ్లీలోని శాసనసభ్యులను ఆశ్చర్యానికి గురి చేసింది. తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైనా ఎంతో అనుభవం ఉన్న నాయకుడిలా శంకర్ మాట్లాడిన తీరు... పాటించిన సభా మర్యాద, సమయస్ఫూర్తి పలువురిని ఆశ్చర్యానికి గురి చేసింది. గౌరవ స్పీకర్ ఇచ్చిన 10 నిమిషాల సమయంలోనే తాను చెప్పాలనుకున్న సమాచారాన్ని సూటిగా... సుత్తి లేకుండా ప్రసంగించి ముగించడం పట్ల స్పీకర్ అభినందనలు తెలుపుతూ హ హర్షం వ్యక్తం చేశారు. మిగతా శాసనసభ్యులు కూడా ఎమ్మెల్యే శంకర్‌ను అనుసరించి సమయభవంతో ఎంతమంది ముందుకు వెళ్తారో చూడాలని స్పీకర్అన్నారు.

# 10వ తరగతి పబ్లిక్. పరీక్షలకు పరీక్ష పేపర్లు సిద్ధం

**రామభద్రపురం మేజర్ న్యూస్**



ఈనెల 17వ తేదీ జరుగును 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు పరీక్ష పేపరు స్థానిక పోలీస్ స్టేషన్లో భద్రపరిచారు ఈ మేరకు విద్యాశాఖ అధికారి ఆమిటి తిరుమల ప్రసాద్ మాట్లాడుతూ మండలంలో రామభద్రపురం జిల్లా పరిషత్ హై స్కూలు గూగుల్ యు. స్కూల్ సెంటర్లో ఏర్పాటు చేశామని తెలిపారు ఫ్లయింగ్ స్కేడు కూడా ఏర్పాటు చేశామన్నారు ఈ కార్యక్రమంలో. ఎగ్జామ్ షిప్. చీర రామారావు భోగాపురం ఎంఈఓ మీసాల రమణమూర్తి ఎంఈఓ టు పెంటయ్య విద్యాశాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

# గ్రామీణ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యం

## - సీడాప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె. శ్యామ్ ప్రసాద్



**నెల్లిమర్ల, మార్చి 6, మేజర్ న్యూస్:**

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధిశాఖా మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఇక్కడ ఏర్పాటు చేసినట్టు ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె. శ్యామ్ ప్రసాద్ చెప్పారు. గురువారం ఇక్కడ జిల్లా స్థాయి జెడిఎం (జాబ్స్ డిస్ట్రిక్ట్ మేనేజర్)లకు ఆయన శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీడాప్ (సొసైటీ ఫర్ ఎంప్లాయ్ మెంట్ జనరేషన్ అండ్ ఎంటర్ప్రైజెస్ డెవలప్మెంట్) చైర్మన్ జి.దీపక్ రెడ్డి, సిఇఒ పి.నారాయణ స్వామి వర్చువల్ విధానంలో మాట్లాడుతూ రాష్ట్రంలో రానున్న రెండేళ్లలో 30వేల మంది యువతకు ఉపాధి, వ్యవస్థాపకులుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో సీడాప్ పనిచేస్తోందన్నారు. తొలిరోజు శిక్షణ కార్యక్రమంలో సెంచూరియన్ విశ్వవిద్యాలయం విస్తరణ, స్కిల్స్, ఇంక్యుబేషన్ సెంటర్ డీన్ ప్రొఫెసర్ జె. అనీల్ కుమార్ బిజినెస్ మోడళ్లు, మార్కెటింగ్ లింకేజిలు, బై బ్యాక్ విధానం తదితర అంశాలపై వివరించారు. అలాగే వ్యవసాయ రంగంలో డ్రోన్ల వినియోగం, ఆదాయ మార్గాలు గురించి వివరించారు. దినకర్, సుమన్ తదితరులు చేపల పెంపకం, గొర్రెల పెంపకం, మురికి నీరు శుద్ధి, వెనిలా, సాఫ్రాన్, దుస్తుల తయారీ, అరకు కాఫీ, డ్రాగన్ పండ్ల తోటల పెంపకం, పుట్ట గొడుగుల పెంపకం, ఇ-వాహనాలు, వ్యర్థ పదార్థాల నుంచి కుండల తయారీ తదితర రంగాలలో ఆదాయ మార్గాలు, ఇతర అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ మిషన్ మేనేజర్లు టి. అశోక్ కుమార్, రామకృష్ణ, ప్రసాద్, విజయ్ కుమార్, వివిధ జిల్లాలకు చెందిన జాబ్స్ డిస్ట్రిక్ట్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.


# సెంచూరియన్ లో జాతీయ ఫార్మసీ విద్యా దినోత్సవం



**నెల్లిమర్ల, మార్చి 6, మేజర్ న్యూస్:**

సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో జాతీయ ఫార్మసీ విద్యా దినోత్సవాన్ని గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి మాట్లాడుతూ ఔషధ విద్యకు పునాది వేసిన ప్రొఫెసర్ మహదేవ్ లాల్ ష్రాఫ్ జన్మదినోత్సవాన్ని జాతీయ ఫార్మసీ విద్యా దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ఈ ఏడాది ఫార్మా మరియు ఫార్మసీ ప్రాక్టీస్‌లో వ్యవస్థాపకత, స్టార్టప్‌లు ప్రోత్సహించడం ప్రధాన అజెండాగా ప్రభుత్వం పేర్కొందన్నారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ఎస్.వర్మ, ఫార్మసీ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# తారకరామా తీర్థసాగర్ ప్రాజెక్టు నిర్మాణం వేగవంతం చేయాలి



**నెల్లిమర్ల, మార్చి 6, మేజర్ న్యూస్:**

తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్టు నిర్మాణం వేగవంతం చేయాలని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి కోరారు. గురువారం నిర్వహించిన అసెంబ్లీ సమావేశంలో ఎమ్మెల్యే సమస్యను విన్నవించారు. ప్రాజెక్టు త్వరితగతిన పూర్తయితే రైతులకు సాగునీరు, తాగునీరు అందుతుందన్నారు. ప్రాజెక్టు సకాలంలో పూర్తిచేయడానికి తగిన నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, నీటిపారుదల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే మాధవి విజ్ఞప్తి మేరకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.68 కోట్లు కేటాయించారు. ఈ నిధులతో పనులు వేగవంతం చేయాలని కోరారు. రైతుల అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు.

# మరణించిన హెూంగార్డు కుటుంబానికి చేయూత' అందజేత

## - విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**విజయనగరం క్రైమ్ , మార్చి 6, మేజర్ న్యూస్:**



జిల్లా పోలీసుశాఖలో హెూంగార్డుగా పని చేసి, ఇటీవల మరణించిన హెూంగార్డు కుటుంబానికి"చేయూత"ను అందించేందుకు హెూంగార్డు సిబ్బంది ప్రోగు చేసిన ఒక్క రోజు డ్యూటీ అలవెన్సు చెక్ ను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మార్చి 6న జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ - పోలీసుశాఖలో పని చేస్తూ ప్రమాదవసాత్తు లేదా ఆకస్మికంగా లేదా అనారోగ్యంతో మరణించిన హెూంగార్డు కుటుంబాలు అర్థంతరంగా తమ కుటుంబంలో వ్యక్తిని కోల్పోయి, ఆర్థికంగా నష్టపోయిన సమయంలో వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకొనేందుకు హెూంగార్డ్సు స్వచ్ఛందం గా ముందుకు వచ్చి, ఒక్క రోజు డ్యూటీ అలవెన్సు మొత్తాన్ని ప్రోగు చేసి, వారి కుటుంబాలకు "చేయూత""గాఅందజేయడం అభినందనీయమన్నారు. ఈ తరహా చర్యలు చేపట్టడం వలన పోలీసు ఉద్యోగుల్లో ఐకమత్యం పెరగడంతోపాటు, వారి కుటుంబాలకు అండగా ఉన్నామన్న భరోసా లభిస్తుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. విజయనగరం జిల్లాలో హెూంగార్డుగా ఎంపికై, విధులు నిర్వహిస్తూ వి.వెంకటరావు అనారోగ్య కారణాలతో డిసెంబరు 26న మరణించగా, వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకొనేందుకు 'చేయూత'గా హెూంగార్డ్సు సమకూర్చినఒక్క రోజు డ్యూటీ అలవెన్సు రూ.3,24,470/- ల చెక్ ను సతీమణి వి.సత్యవతి కి జిల్లా ఎస్పీ పోలీసు కార్యాలయంలో అందజేసారు. భర్త మరణానంతరం అతని సతీమణి వి.సత్యవతిని ఇప్పటికే హెూంగార్డుగా నియమించామని,ప్రస్తుతం శిక్షణలో ఉన్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, హెూంగార్డ్సు ఇన్చార్జ్ ఆర్ఐ ఆర్.రమేష్ కుమార్, డిపిఓ సూపరింటెండెంట్ ఎ.ఎస్.వి.ప్రభాకరరావు మరియు పోలీసు కుటుంబ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలు పరిశీలన.

**దత్తిరాజేరు( మేజర్ న్యూస్):**



మండలంలో పెదమానాపురం అంగన్వాడి కేంద్రాలను గురువారం సూపర్వైజర్ శకుంతల పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామం పరిధిలో ఉన్న నాలుగు కేంద్రాలలో రికార్డులను పరిశీలించారు. అలాగే చిన్నారులు ఎత్తుకు తగ్గ బరువులను పరిశీలించి నమోదు చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అంగన్వాడి కార్యకర్తలు అందరూ హాజరై వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కేంద్రాల కార్యకర్తలు పాల్గొన్నారు.

# దొండపూడి దుర్గాదేవి ఆలయ భూములు ఆక్రమణలు తొలగింపు



**రావికమతం మార్చి 6 మేజర్ న్యూస్ :**

మండలంలో దొండపూడి గ్రామ దుర్గాదేవి ఆలయ భూముల ఆక్రమణలును తాసిల్దార్ బి. వెంకటరమణ ఆధ్వర్యంలో తొలగించారు. ఈ ఆలయానికి సర్వేనెంబర్ 269 -2 లో 43 సెంట్లు పోరంబోకు భూమిని కేటాయించింది. దీనిలో సుమారు 23 సెంట్లు ఇదే గ్రామానికి చెందిన వ్యక్తి ఆక్రమించారని ఫిర్యాదు మేరకు తాసిల్దార్ ఆధ్వర్యంలో గురువారం సర్వే సిబ్బంది సర్వే చేపట్టారు. దీనిలో ఆక్రమణలునకు పాల్పడడం వాస్తవమేనని నిర్ధారణ అయింది. ఆక్రమణ లకు పాల్పడిన వ్యక్తిని తొలగిపోవాలని సూచించారు . ఆలయ భూమి ఆక్రమించుట నేరమని వివరించారు. ఇదే విషయాన్ని గ్రామ సభ ఏర్పాటుచేసి తెలియజేశారు. గ్రామసభ తీర్మానం మేరకు ఆలయ భూములను సరిహద్దులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వై సతీష్, వీఆర్వో మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ నువిమర్శించే స్థాయి వైయస్ జగన్మోహన్ రెడ్డి లేదు

## -జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్ఛార్జ్ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర




**గొలుగొండ మండలం మార్చి 6 మేజర్ న్యూస్**

జనసేన పార్టీ అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ను విమర్శించే స్థాయి వైయస్ రాజశేఖరరెడ్డి లేదని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్ చార్జ్ బీసీ కార్పొరేషన్ డైరెక్టరాజాన వీరసూర్యచంద్ర అన్నారు. గురువారం గొలుగొండ ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి పవన్ కళ్యాణ్ పై చేసిన వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గడిచిన ఎన్నికల్లో ప్రజలు మిమ్మల్ని ఏ స్థాయిలో ఉంచారో మీరు తెలుసుకోవాలని హితవు పలికారు. తండ్రి చనిపోతే సంతకాలు పెట్టి శవ రాజకీయాలు చేసుకొని సొంత అమ్మని, చెల్లిని రోడ్డు మీదకి తీసుకువచ్చి సొంత బాబాయిని సైతం రాజకీయంగా ఎదుర్కోలేక వారి నిహత్య చేసి ఏ విధంగా బయటకు రాకుండా అధికారాన్ని అడ్డం పెట్టుకున్నారో ప్రజలందరికీ తెలుసన్నారు. ప్రజలు మీరు ఇచ్చిన 11 స్థానాల వలన వైనాట్ అన్న మీ స్థాయి నుండి ఈరోజు ఏ స్థాయిలో ఉన్నారో గ్రహించాలని చెప్పారు. మీలాగా తండ్రి రాజకీయ వారసుడిగా మా అధ్యక్షులు పవన్ కళ్యాణ్ రాలేదని, నిరంతరం క్రమించే ప్రజల కష్ట సుఖాలను తెలుసుకొని జనసేన పార్టీ పెట్టి పది సంవత్సరాలు ప్రజల్లో ఉండి ఒక్క సీటుకి పరిమితమైన ప్రజా సమస్యల మీద పోరాడుతూ ఇప్పుడు ప్రజలు మాకు ఇచ్చిన 100 శాతం స్ట్రిక్ రైట్ తో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ కు మేము నాంది పలుకుతున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు సంక్షేమం అభివృద్ధి సమానంగా ముందుకు తీసుకెళుతున్నామన్నారు. ఇకనైన పవన్ కళ్యాణ్ పై చౌకబారు విమర్శలు మానుకోవాలని లేకపోతే రానున్న రోజుల్లో ఆ 11 సీట్లు కూడా రాకుండా ప్రజలే తీర్పు ఇస్తారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా జగన్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, తక్షణమే పవన్ కళ్యాణ్ కు జగన్ బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండల పార్టీ అధ్యక్షులు గండెం దొరబాబు, సీనియర్ నాయకులు రేగుబళ్ల శివ, మండల బీసీ సెల్ అధ్యక్షులు దుక్కల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి సలాదుల ప్రసాద్ బాబు, ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# పైపు పగిలి వృధా అవుతున్న తాగునీరు పట్టించుకోని అధికారులు

**అల్లూరి జిల్లా కొయ్యూరు, మార్చి 6మేజర్ న్యూస్:**



మండల కేంద్రం రాజేంద్రపాలెం గ్రామంలో సచివాలయ సమీపంలో వాటర్ పైప్ పగిలి చుట్టుపక్కల గృహాలకు రెండు రోజులుగా తాగునీరు అందడం లేదని గ్రామస్తులు గురువారం తెలియజేశారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని గ్రామస్తులు కోరారు. సమస్యపై ఎంపీడీవోను వివరణ కొరగా, సంబంధిత సచివాలయ కార్యదర్శికి తెలియజేసి సమస్య పరిష్కరిస్తామని ఎంపీడీవో ఎస్ కే వి ప్రసాద్ వివరణ ఇచ్చారు.

# షెడ్యూల్ తెగలకు మండల స్థాయి సమావేశం



సారవకోట, మార్చి 6, మేజర్ న్యూస్: సారవకోట మండలం లో ఉన్న షెడ్యూల్డ్ తెగలకు గురువారం మండల సమావేశ భవనంలో మండల స్థాయి పలు శాఖల అధికారులతో బ్రెడ్స్ సంస్థ ఆధ్వర్యంలో మండల స్థాయి ఇంటర్ ఫేస్ సమావేశము నిర్వహించారు గ్రామస్థాయిలో ఉన్న సమస్యలను బ్రెడ్స్ సంస్థ ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులకు తెలియపరచి పలు సమస్యలపై వినతి పత్రాలు సమర్పించారు ఈ సంస్థ వారు ప్రజలకు అధికారులకు మధ్య సమన్వయకర్తలుగా విధులు నిర్వ హించి అవగాహన కల్పించి కార్యకలాపాలు నిర్వహిస్తుంటారు ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కే విజయలక్ష్మి ఎంపీడీవో మోహన్ కుమార్ ఈవో పి ఆర్ డి ప్రభాకర్ రావు హౌసింగ్ ఏఈ వైకుంఠరావు వెలుగు ఎపిఎం శ్రీనివాస్ బాబా ఎన్ఆర్ఐజిఎస్ టి ఏ దామోదర్ రావు బ్రెడ్స్ సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ జెవి రమణ కోఆర్డినేటర్లు ధర్మారావు సంజీవరావు మహేష్ కృష్ణ పాల్గొన్నారు.

## మార్చి 9న జీ తెలుగు డ్రామాజూనియర్స్

# సీజన్ 8 ఆడిషన్స్

విశాఖపట్నం, మేజర్ న్యూస్ 06 మార్చి : మట్టిలోని మాణిక్యాలనువెలికితీసి బుల్లితెరపై మెరిసే అవకాశం కల్పిస్తూ విజయవంతంగా కొనసాగుతున్నసక్సెస్ఫుల్ షో డ్రామా జూనియర్స్ సరికొత్త సీజన్తో జీ తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైందని తెలుగురాష్ట్రాల్లోని పిల్లల్లోని నటనా ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో డ్రామాజూనియర్స్ సీజన్ 8ప్రారంభించేందుకు సన్నాహాలు




ప్రారంభించిందని మీడియా ప్రతినిధి తెలిపారు ఇప్పటికే విజయవంతంగా 7 సీజన్‌లనుపూర్తి చేసుకున్న డ్రామా జూనియర్స్ మరో సీజన్తో తెలుగు ప్రేక్షకులను అలరించేందుకుసిద్ధమవుతోందని . ఈ సందర్భంగా ప్రతిభగల పిల్లలని ఆడిషన్స్కి ఆహ్వానిస్తోందని -డ్రామా జూనియర్స్ సీజన్ 8 కోసం తెలుగు రాష్ట్రాల్లో నటనపై ఆసక్తిగల చిన్నారులకుఅద్భుత అవకాశం అందిస్తోందన్నారు .4 నుంచి 12 సంవత్సరాల వయస్సు గల పిల్లలు తమ ప్రతిభనునిరూపించుకునేందుకు జీ తెలుగు చక్కని అవకాశం అందిస్తోందన్నారు విజయవంతంగాకొనసాగుతున్న జీ తెలుగు డ్రామా జూనియర్స్తో పాటు చక్కగా పాటలు పాడి అలరించేపిల్లలకోసం ఆన్గ్రౌండ్ ఆడిషన్స్ నిర్వహించనుందని నటన, అద్భుతమైన డైలాగ్ డెలివరీ, మార్షల్ ఆర్ట్స్, మ్యాజిక్ లో ప్రవేశం ఉన్న పిల్లలకూ అద్భుత అవకాశంఅందిస్తోందన్నారు ఈ ఆడిషన్స్ ఆదివారం (మార్చి 9న) రోజు, రైతుబజార్ ఎదురుగా, సీతమ్మధార మెయిన్రోడ్, విశాఖపట్టణం నందు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించబడతాయని ఏవైనా సందేహాలు ఉంటే 9032581717 నెంబర్కి కాల్ చేయవచ్చన్నారు.

## ఫుట్‌వేర్ కేటగిరీని

# విస్తరించిన మీషో

విశాఖపట్నం, మార్చి 6, మేజర్ న్యూస్ ఇ-కామర్స్ మార్కెట్‌ప్లేస్ అయిన మీషో, రిలాక్సో గ్రూప్, పారగాన్, లిబర్టీని ప్రారంభించడం ద్వారా దాని ఫుట్‌వేర్ కేటగిరీని బలోపేతం చేసిందని , లక్షలాది మంది దుకాణదారులకు విశ్వసనీయ బ్రాండ్‌లను యాక్సెస్ చేయడానికి ఇది అవకాశం కల్పిస్తుందని మీడియా ప్రతినిధి తెలిపారు.బ్రాండెడ్, అధిక-నాణ్యత పాదరక్షలను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి మీషో యొక్క నిబద్ధత ఈ వ్యూహాత్మక చర్యకు దారితీసిందని ముఖ్యంగా టైర్ 2ప్లస్ మార్కెట్లలో, దుకాణదారులు సౌకర్యం,మన్నిక కోసం విశ్వసనీయ బ్రాండ్‌లను ఇష్టపడతారని తక్కువ వ్యవధిలో, ఈ బ్రాండ్లు ఆర్డర్‌లలో గణనీయమైన వృద్ధిని సాధించాయన్నారు , మీషో మాల్‌లో తన బ్రాండ్‌ను విస్తరిస్తున్నందున, దాని వినియోగదారుల అవసరాలు, వారి షాపింగ్ అలవాట్లు, వారి ఎంపికలు ఎలా మారుతున్నాయో లోతైన అవగాహనను పొందిందని . ఒక వర్గంగా పాదరక్షలు ప్రధానంగా బ్రాండ్ పరిచయం,నమ్మకంపై ఆధారపడి ఉంటాయని వినియోగదారుల అంచనాలు, లభ్యత మధ్య అంతరాన్ని తగ్గించడం ద్వారా, మీషో దుకాణదారులు, వారు ఎక్కడ ఉన్నా, రాజీ లేకుండా విభిన్న రకాల పాదరక్షలను పొందగలరని నిర్ధారిస్తోందన్నారు రిలాక్సో, పారగాన్, లిబర్టీ మీషోతో తమ భాగస్వామ్యాన్ని విస్తృతం చేసుకుంటున్నందున, భారతదేశంలో పెరుగుతున్న వినియోగదారుల స్థావరం యొక్క అభివృద్ధి చెందుతున్న ప్రాధాన్యతలను తీర్చడానికి వారు తమ ఉత్పత్తి సమర్పణలను విస్తరించడానికి కట్టుబడి ఉన్నారని . మీషో యొక్క విస్తారమైన వినియోగదారు స్థావరం మద్దతుతో, ఈ బ్రాండ్‌లు 2025లో గణనీయమైన వృద్ధికి బాగా సిద్ధంగా ఉన్నాయన్నారు.

# చివరి అంకానికి చేరిన ఐతమ్ గోకార్టింగ్ పోటీల పర్వం



టెక్కలి, మార్చి 6, మేజర్ న్యూస్ ఆదిత్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల వేదికగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జాతీయ స్థాయి గోకార్టింగ్ సీజన్-2 పోటీలకు అవసరమైన ప్రాథమిక పరీక్షలను సంబందిత నిపుణులు గురువారం నిర్వహించి ఈనెల 7న జరగబోవు చివరి పోటీలకు సర్వం సిద్ధం చేశామని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి. వి. నాగేశ్వరరావు తెలిపారు. తమిళనాడు, తెలంగాణా, ఒడిస్సా, ఆంధ్రప్రదేశ్ నుండి 16 గోకార్టింగ్ బృందాలు హాజరయ్యాయని వీటిలో ప్రధానంగా 'మానూవరబిలిటీ, బ్రేక్' పరీక్షలను చేపట్టారన్నారు. మానూవరబిలిటీ ద్వారా నాజూకైన రహదారిపై తక్కువ స్థలంలో, తక్కువ సమయంలో గోకార్ట్ సులువుగా తిరగగలదా లేదా, అవసర మైన చోట డ్రైవర్ ప్రతిస్పందన ఎలా ఉంది అన్న అంశంపై విశ్లేషించడం అదే విదంగా కోన్లు అమర్చి వాటిపై అడ్డదిడ్డంగా వాహనాన్ని నడిపించడం, తక్కువ స్థలం ఉన్న మలుపుల్లో వాహనం ఎలా తిరగ గలుగుతుంది, ఎత్తు పల్లాల రోడ్లపై వాహన సమతుల్యత ఎలా ఉందని పరీక్షించడం ఒక ప్రధాన అంశం కాగా రెండవది బ్రేక్ టెస్ట్. ఈ టెస్ట్ ద్వారా అత్యవసర సమయాల్లో వాహనం నిలుపుదల చేసే సామర్థ్యం, అలాగే ఎత్తు, పల్లాలు, తడి, పొడి రహదార్లపై స్పీడును నియంత్రించే విదానాన్ని పరీక్షించడం వంటి కోణంలో నిపుణులు అద్యయనం చేశారన్నారు. పైన పేర్కొన్న పరీక్షల ద్వారా వాహనం సామర్థ్యం, సమర్థత తెలుస్తాయన్నారు. ఉదయం పూట పెట్రోల్ మరియు ఎలక్ట్రికల్ వాహనాల మైలేజీ, స్పీడులను పరీక్షించారన్నారు. నిపుణులు అవసరమైన అన్ని పరీక్షలు నిర్వహించిన అనంతరం మాత్రమే ఆఖరి (రేస్) అనుమతిస్తారని డైరెక్టర్ పేర్కొన్నారు. గోకార్టింగ్ కన్వీనర్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్. శ్రీనివాసరావు కో-కన్వీనర్లు డీన్ డాక్టర్ డి. శ్రీరాములు, ఈసిఈ హెచ్చడి డాక్టర్ వి.అశోక్కుమార్, సిఎస్ఈ హెచ్చడి డాక్టర్ వై.రమేష్, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ రఘువీర్ దొంటి కురిటి, విద్యార్థి కన్వీనర్లు పి.ఉదయ్ కుమార్, బి.సాయి సాకేత్లు పోటీలకు అవసరమైన పర్యవేక్షణ చేస్తున్నారని డైరెక్టర్ తెలిపారు.

## పలు గ్రామాలలో

# రైతు విశిష్ట గుర్తింపు శిబిరాలు



లక్కవరపుకోట, మార్చి 6, మేజర్ న్యూస్ మండలము లోని కళ్లెంపూడి, కొట్యాడ తలారి గ్రామాల్లో రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమం వ్యవసాయశాఖ అధికారులు గురువారం నిర్వహించారు ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా ఏ డి ఏ విజయ పాల్గొని మాటాడుతూ వ్యవసాయ రంగాన్ని ఆధునికరణ చేయుటకు కేంద్ర ప్రభుత్వం రైతులు కు రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యను ఆధార్ కార్డు తరహాలో రైతులు కు అందించనుందని తెలుపుతూ రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య యొక్క ఆవశ్యకత ను ఆమె వివరించారు .రాబోయే రోజులలో ఈ నెంబర్ ఉంటేనే వివిధ రకాల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలా పథకాలు, రాయితీలు అయినా పీఎం కిసాన్ , అన్నదాత సుఖీభవ మరియు యాంత్రికరణ వంటివి వర్తిస్తాయి అన్నారు . ఎన్ని గ్రామాల్లో ల్యాండ్ ఉన్నా ఎదో ఒక్క గ్రామం లో మీకు దగ్గర్లో ఉన్నా రైతు సేవ కేంద్రానికి వెళ్లి ఈ సంఖ్యను నమోదు చేసుకోవాలి అని .సొంతంగా పొలం ఉన్నా రైతులు మాత్రమే ఈ నమోదు ప్రక్రియ చేసుకోవాలి అని సూచించారు నమోదు లో పాల్గొనదలచిన రైతులు రాలు 1.పట్టాదారు పుస్తకం లేదా 1 బావ.2.ఆధార్ 3.ఆధార్ కి లింక్ అయినా ఫోన్ నెంబర్ వెంట తీసుకు వెళ్ళాలి అన్నారు క్రమం లో తహసీల్దార్ ప్రసాద్ రావు మండల వ్యవసాయశాక అధికారిని స్వాతికుమారి మరియు గ్రామ అగ్రికల్చర్ సిబ్బంది రెవిన్యూ అధికారులు ఆయాగ్రామాల సర్పంచ్ లు ఎంపీటీసీ ఇతర నాయకులు రైతులు పాల్గొన్నారు.

# శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయం యాత్ర మహోత్సవాలు



సారవకోట, మార్చి 6, మేజర్ న్యూస్: సారవకోట మండలం సత్రం గ్రామంలో ఉన్న శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయం 32వ యాత్ర ఉత్సవాలు వైభవంగా కొనసాగాయి స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు శాస్త్రవేత్తంగా పురోహితులుచే నిర్వహించబడ్డాయి 400 పైబడి అరటి గెలలు వేలాడదీశారు ఆలయం లో గ్రామంలోవిద్యుత్ అలంకరణలు తో ప్రదర్శింపబడ్డాయి రాత్రులు కళాకారులచే సాంస్కృతిక సాంఘిక నాటక రంగ కళా ప్రదర్శనలు ప్రదర్శింపబడ్డాయి అన్న సంతర్పణ నిర్వహించారు ఈ కార్యక్రమాలన్నీ గ్రామ యువజన ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు.

## శ్రీరామ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యములో

# విద్యార్థులకి పుస్తకాల పంపిణీ

లక్కవరపుకోట, మార్చి 6, మేజర్ న్యూస్ మండలములోని శ్రీరామ్ పురం గ్రామ కేంద్రంగా నడపబడుతున్న శ్రీరామ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యసములో ఎల్ కోట మండలం పరిధిలోని రెల్లి గౌరవంపేట, కొట్యాడ ట గ్రామాల్లోని పాఠశాల విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ తెన్నేటి సుబ్బారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు వేదుల సోమేశ్వరరావు అందించిన 30 వేల రూపాయలతో రెల్లి గౌరమ్మపేట ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పెన్సిళ్లు కాపీ పుస్తకాలు, వస్తువులను పంపిణీ చేశారు. కొట్యాడ జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు అవసరమైన నోట్ బుక్స్ కాపీ పుస్తకాలు ఇతర స్టేషనరీ సామాన్లు అందించారు. అలాగే స్థానికంగా ఉన్న ఒక వసతి గృహంలో పాఠశాల విద్యార్థులకు అవసరమైన కంచాలు గ్లాసులు ఇతర సామాగ్రి కూడా అందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి వేదుల మధురవాణి స్థానిక పాఠశాల అధ్యాపకులు ప్రధానోపాధ్యాయులు సిబ్బంది గ్రామ ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# భానుడి ప్రతాపం

## బెంబేలెత్తుతున్న ప్రజలు

కోటబొమ్మాళి, మార్చి 6, మేజర్ న్యూస్: వేసవి ప్రారంభం నుంచే భానుడు ప్రతాపం చూపుతున్నాడు. ఇప్పుడే ఇలా ఉంటే నడి వేసవిలో ఎలా ఉంటుందోనని ప్రజలు భయపడుతున్నారు. గ్రామాల్లో ఉదయం వేళ దట్టంగా పొగమంచు కురుస్తున్నది. 9 గంటల





నుంచి ఎండ తీవ్రత క్రమేపీ పెరుగుతున్నది. కొద్ది రోజులుగా 36 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదవుతుండగా బుధ,గురు వారాల్లో 38 డిగ్రీలు నమోద్కెంది. రానున్న రోజుల్లో వేడి ఎక్కువగా ఉంటుందని ఆంధ్రప్రదేశ్ స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ రెవన్యూ విభాగం తెలిపింది. ఈ నెలాఖరు నుంచి ఎండల తీవ్రత పెరిగే అవకాశం ఉందని వాతావారణశాఖ తెలిపింది. ఎండతో మధ్యాహ్నానికి రహదారులు నిర్మానుష్యంగా మారుతున్నాయి. మరోవైపు వేసవిలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహి స్తుండడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. పెరుగుతున్న ఎండల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని, వృద్దులు, చిన్నారులు వీల్కెనంత వరకు ఇంటి పట్టునే ఉండాలన్నారు.

## కేజీ బి వి విద్యార్థినీలకు శ్రీ రామ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యములో

# పరీక్ష సామాగ్రి పంపినీ

లక్కవరపుకోట, మార్చి 6, మేజర్ న్యూస్: విద్యార్థుల ఉజ్వల భవితకు 10వ తరగతి తొలి మెట్టు అని ప్రముఖ వైద్య నిపుణులు ప్రముఖ సేవా సంస్థ శ్రీ రామా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ తెన్నేటి సుబ్బారావు అన్నారు. గురువారం ఉదయం శ్రీరామా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లక్కవరపుకోట కేజీబీవీ పాఠశాల, కొత్తవలస



కేజీబీవీ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి ఎదుగుదలకు తొలిమెట్టు పదవ తరగతి అని చెప్పారు. భావి జీవితానికి చదువు ఒక్కటే ఉన్నతంగా తీర్చిదిద్దగలరని పేర్కొన్నారు. బాల్య దశలో చిన్నారులు క్రమశిక్షణ, చదువు పట్ల ఏకాగ్రత కలిగి ఉండాలన్నారు. శ్రీరామ చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి కే మధురవాణి ప్రసంగంలో విద్యార్థుల్లో నైపుణ్యాలను వెలికితీయటానికి శ్రీరామ చారిటబుల్ ట్రస్ట్ పలు విద్యా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బాలల ప్రగతిని ప్రోత్సహించడానికి 10వ తరగతి విద్యార్థులకు ఈనెల 15 నుంచి జరిగే పరీక్షలకు అవసరమైన మెటీరియల్ ని పంపిణీ చేయడం జరిగింది అన్నారు. కార్యక్రమంలో బి చిన్ననాయుడు, ఎల్ కోట కేజీబీవీ ప్రిన్సిపల్ ప్రవీణ, కొత్తవలస కేజీబీవీ ప్రిన్సిపల్ విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలో పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలు

అరకులోయ, మార్చి 6, మేజర్ న్యూస్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినీ,విద్యార్థులకు పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలు గురువారం నిర్వహించారు. ఉమెన్ ఎంపవర్మెంట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో నిర్వహించిన ఈ పోటీలో 15 మంది విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు బహుమతులు ప్రధానం చేస్తామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భరత్ కుమార్ నాయక్ విలేకరులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ పి.సుందరీరాణి, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కార్యనిర్వాహక సభ్యులు వై.విజయ లక్ష్మి, ఎం.అనిత కుమారి, కె.అంబిక తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లమ్మ పండగకు

# సర్పంచ్ రఘు ఆర్థిక సాయం



పూసపాటిరేగ, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్: మండలంలోని కొవ్వాడ పంచాయతీ సర్పంచ్ కోట్ల రఘు ఎల్లమ్మ పండగ నిమిత్తం ఆర్థిక సహాయాన్ని కమిటీ నిర్వాహకులు చలప గోపాల కృష్ణకు గురువారం అందజేశారు. సర్పంచ్ కోట్ల రఘు ఇప్పటికే పలు సేవ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు గాను భారీ ఆర్థిక సాయం చేస్తూ వస్తున్నారు. అందులో భాగంగా ప్రతి ఏటా గ్రామపంచాయతీలో ఎల్లమ్మ పండగ అంగరంగ వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఎల్లమ్మ పండుగను దృష్టిలో ఉంచుకొని సర్పంచ్ కోట్ల రఘు చేతుల మీదుగా కమిటీ నిర్వాహకులైన చలప గోపాలకృష్ణ, ఈశ్వర రావు, బొండపల్లి ఆచోడలకు రూ. 20,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ ఆర్థిక సహాయాన్ని అన్నదాన కార్యక్రమానికి నిర్వహించాలని ఈ సందర్భంగా సర్పంచ్ కోట్ల రఘు కమిటీ నిర్వాహకులకు సూచించారు.

# జగన్ రెడ్డి ..పిచ్చి ప్రేలాపన మానుకో

## - జనసేన నేత గురాన అయ్యలు



విజయనగరం, మార్చి 6, మేజర్ న్యూస్ వైకాపా అధ్యక్షుడు జగన్ రెడ్డి పిచ్చి ప్రేలాపన మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని జనసేన నేతలు గురాన అయ్యలు, ఆదాడమోహన్ రావులు హెచ్చరించారు... గురువారం గురాన అయ్యలు కార్యాలయంలో జనసేన ఆవిర్భావ దినోత్సవ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు...అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వాళ్ళు



మాట్లాడుతూ జనసేన జెండా మోసి గెలుపు కోసం కృషిచేసిన వారికి గుర్తింపు ఇవ్వడానికి పండగలా పిఠాపురంలో ఈనెల 14న నిర్వహించే జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పవన్ కళ్యాణ్ పై జగన్ చేసిన వ్యాఖ్యాలను ఈ సందర్భంగా ఖండించారు.వైఎస్ జగన్ మతిస్థిమితం కోల్పోయి ప్రజాస్వామ్య విరుద్ధంగా చేసిన వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. 11 సీట్లే రావడంతో జగన్ మతిస్థిమితం కోల్పోయారన్నారు. ఓటమిని జీర్ణించుకోలేని స్థితిలో నోరుంది కదా అని ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని,జగన్‌కు పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే అర్హతే లేదన్నారు.ఓట్లేసి గెలిపించిన ప్రజల కోసమైనా శాసన సభకు వచ్చి మాట్లాడలేని దద్దమ్మ జగన్మోహన్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. జగన్ తీరు మారకుంటే తీవ్రస్థాయిలో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. జగన్ ఇంటిని ముట్టిడించే పరిస్థితిని తెచ్చుకోవద్దని హెచ్చరించారు. ఈ సమావేశంలో జనసేన నేతలు, జనసైనికులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎల్ కోట మండల పార్టీ సమావేశం పార్టీ

# అభివృద్ధికి కృషి చేయాలనీ నిర్ణయం

లక్కువరపుకోట, మార్చి 6, మేజర్ న్యూస్ భారతీయ జనతా పార్టీ మండల కమిటీ సమీక్ష సమావేశం మండలంలోని గోల్డ్ స్టార్ జంక్షన్లో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో లక్కవరపుకోట మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కోన మోహన్ రావు సమక్షంలో నిర్వహించారు. ఈ సమావేశానికి మండల కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి ఎల్ చంద్రరావు ఉపాధ్యక్షులు ఆర్ అప్పారావు, జె కుమార్ కార్యదర్శులు : ఎస్ కిరణ్, ఎస్ నరసింహారావు, డి గోవింద, ఏ జగన్నాధ రావు, సీనియర్ నాయకులు జి సత్యనారాయణ, బి సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు సి హెచ్ ఆర్ కే ప్రసాద్, సీనియర్ నాయకులు దొడ్డ సూర్యరావు, వి చిరంజీవి, ఆర్ రమణ, ఎస్ కోట, వేపాడ మండల



అధ్యక్షులు పాల్గున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విజయనగరం జిల్లా అధ్యక్షులు ఉప్పలపాటి రాజేష్ వర్మ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో స్థానిక సంస్థలు ఎన్నికల్లో పోటీ చేయడానికి ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని ఎల్లప్పుడూ ప్రజల సమస్యల పరిష్కారానికి నాయకులు కృషి చేయాలని కోరారు. మండల అధ్యక్షులు కోన మోహన్ రావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పదవుల కోసం కాదు దేశం కోసం ప్రజల కోసం పనిచేస్తారని నరేంద్ర మోడీ గారు సేవలను ప్రజల్లోకి తీసుకెళ్తామని ప్రతి కార్యకర్త పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. **భారతీయ జనతా పార్టీలో చేరికలు :** ఈ కార్యక్రమంలో కొత్తపాలెం గ్రామానికి చెందిన ఏ అర్జున, ఏ అప్పలస్వామి, జె కృష్ణ, జిల్లా అధ్యక్షులు వారి చేతుల మీదుగా కండువా వేసుకుని పార్టీలో చేరారు.

## నూతన వధువు, వరుడులకు ఆశీస్సులు అందజేసిన యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య



**పోలాకి, మార్చి 6, మేజర్‌న్యూస్:**

పోలాకి మండలం ఒదిపాడు గ్రామం లో యబాజీ సింహాచలం కొడుకు పెళ్ళికి హాజరైన వధువు – వరుడు లకు మరియు పోలాకి మండలం తలసముద్రం గ్రామం లో దుర్రు అప్పన్న కుమార్తె పెళ్ళికి హాజరై వధువు – వరుడులకు యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముద్దాడ దమయంతి బైరాగి నాయుడు , మండల అధ్యక్షులు కణితి కృష్ణారావు , సర్పంచ్ వై వి రమణ, టి. సురేష్, రాంబాబు, సర్పంచ్ ఆరంగి శ్రీనివాస్, ఎంపీటీసీ బావన వైకుంటారావు,పట్టణ వార్డు సభ్యులు రఘుపాత్రుని శ్రీధర్ , పాగోటి గోవింద, బావన వరదరాజులు దుప్పట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పలాస ప్రథమ పౌరుడు భూములకే ఎసరు..

### మండిపడుతున్న మున్సిపల్ చైర్మన్ గిరిబాబు

### రెవెన్యూ రికార్డులలో రైతుల పేర్లు తారుమారు

**పలాస, మార్చి 6, మేజర్‌న్యూస్**



పలాస ప్రథమ పౌరుడు అయిన మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు కు చెందిన భూములకే రక్షణ లేకుండా పోయింది. స్థానిక రెవెన్యూ శాఖ తప్పిదం వల్ల ఇటీవల జరిగిన రీ సర్వేలో పేర్లు తారుమారయ్యాయి.రెవెన్యూ అధికారులు కొన్ని సార్లు చేసిన తప్పిదాలు రైతులు జాతకాలే మారిపోయే పరిస్థితి ఏర్పడుతుంది.పలాస పట్టణ ప్రథమపౌరుడిగా ఉన్న బల్ల గిరిబాబు భూములు ఇటీవల జరిగిన రీసర్వేలో ఇతరుల రైతులు పేర్లు రికార్డులలో పొందుపరచడంతో పలాస పట్టణపౌరుడి భూములకే రెవెన్యూ అధికారులు ఎసరు పెట్టినట్లవుతుంది.దీనిపై బల్ల గిరిబాబు స్థానిక విలేకరల వద్ద తమకు జరిగిన అన్యాయాన్ని వివరించి పూర్తి స్థాయిలో దానికి సంభందించిన పత్రాలు అందించారు.బల్ల గిరిబాబు అందించిన వివరాలు ప్రకారం గిరిబాబు తండ్రి బల్ల నరసింహామూర్తి వారసత్వంగా ఆయన సోదరులుకు కొంత భూమి వారసత్వ ఆస్తిగా దఖలు పడ్డాయి.దీనికి సంభందించి రెవెన్యూ అధికారులకు ఇటీవల నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ముటేషన్ కు బల్ల.గిరిబాబు,వారి సోదరుడు ధరఖాస్తు చేసుకున్నారు.మున్సిపాలిటీ పరిధిలోని పరుషోత్తపురం రెవెన్యూ గ్రామంలో సర్వే నెం25/3లో గిరిబాబు సోదరులకు 64 సెంట్లు భూమి ఉండగా ఈ సర్వే నెంబరుకు సంభందించి మీకు భూమి లేదని రికార్డులు అడంగల్లో పూర్తి విస్తీర్ణంకు బదులు 0 చూపిస్తున్నందున మేము ఈ సర్వే నెంబరుకు ముటేషన్ చేయటకు వీలుపడదని ఈ సర్వే నెంబర్ లో బలరాందేవ్ తండ్రి క్రిష్ణచంద్రదేవ్ స్వాదీన ఆదీనంలో ఉన్నట్లు గుర్తించామని విఆర్ ఓ,సర్వేయర్ సంతకాలతో కూడిన నివేదిక అందించడంతో ప్రథమపౌరుడు ఈ వివరాలు చూసి కంగుతిని,రెవెన్యూ అధికారులపై తీవ్ర అగ్రహానికి గురయ్యారు.అదే విదంగా ఇదే రెవెన్యూ గ్రామంలో సర్వే నెంబర్ 42లో 96 సెంట్లు తమ తండ్రి వారసత్వ హక్కుగా మా సోదరులకు భూమి ఉండగా దీనిని 22 ఎ లో ఉందని రెవెన్యూ అధికారులు దానికి సంభందించి అడంగల్ ఇతర పత్రాలు తాము ఎన్నిసార్లు ధరఖాస్తు చేసిన ఇవ్వడం లేదని, ప్రభుత్వం 22 ఎ లో ఉన్న స్థలాలను 22 ఎ తొలిగించి దానిని రైతులు పేరుపై సరిదిద్దాలని ప్రకటించినప్పటికీ ఇక్కడ రెవెన్యూ అధికారులు ప్రభుత్వ ఆదేశాలను పట్టించుకోవడం లేదని మున్సిపల్ చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేసారు.అదే విధంగా సర్వే నెంబర్ 63 లో 8 ఎకరాలు,4 సెంట్లు పురోహిత్ ఇనామ్ భూములు ఉండగా వాటిలో ఆరుగురురు రెతులుతో పాటు తమకు 1.40 ఎకరాలు భూమి ఉండగా ఆరుగురు రైతులకు రెగ్యులర్ ఖాతా నెంబర్ పాటు 1 బి అడంగల్ కూడా వస్తుండగా బల్ల గిరిబాబు అనే నా పేరున ఉన్న భూమికి సంభందించి నోషనల్ ఖాతాలో చేర్చి తనకు 1 బి,అడంగల్ రాకుండా రెవెన్యూ అధికారులు తమ భూములపై రికార్డుల్లో తారుమారు చేసి తమతో చెలగాటం అడుతున్నారని ఆరోపించారు.ప్రథమపౌరుడిగా ఉన్న తమ భూములకే రికార్డులలో రక్షణ లేకపోతే మిగిలిన సామాన్య రైతులు పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు.రికార్డులు తారుమారు చేసిన సంభందిత ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని, తమ భూములు అన్ని తన స్వాదీన హక్కులో ఉన్న నేపద్యంలో రికార్డులలో ఆయా సర్వే నెంబర్ లలో తమ సోదరులు పేర్లు చేర్చాలని ఆర్డీఓకు ఫిర్యాదు చేయడం జరిగిందని గిరిబాబు తెలిపారు.దీనిపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడమే కాకుండా సిఎం పేసికు కూడా ఫిర్యాదు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.తమకు సరైన న్యాయం జరగకపోతే పలాస రెవెన్యూ కార్యాలయం ఎదుటనే ఆమరణ నిరాహారదీక్ష చేపడతానని హెచ్చరించారు.ఈ విషయంపై పలాస రెవెన్యూ కార్యాలయ సర్వేయర్ వద్ద వివరణ కోరగా ఎక్కడో చిన్నపాటి తప్పిదం జరిగి ఉంటుందని,దీనిని సరిచేసి పెడతామని ఆయన తెలిపారు.

## రెవెన్యూ సిబ్బంది కృషితో మొండి బకాయిలు వసూలు




**విజయనగరం (కార్పొరేషన్), మార్చి 6, మేజర్‌న్యూస్**

విజయనగరం నగరపాలక సంస్థ రెవెన్యూ సిబ్బంది చేస్తున్న కృషితో దీర్ఘకాలంగా ఉన్న మొండి బకాయిలు పెద్ద మొత్తంలో వసూలు అవుతున్నాయి. కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాలతో సహాయ కమిషనర్ కే అప్పలరాజు నేతృత్వంలో రెవెన్యూ బృందం గురువారం కూడా పన్ను వసూలు ప్రక్రియను చేపట్టారు. ఇప్పటివరకు సీజ్ చేసిన దుకాణాల వద్దకు వెళ్లి పన్నులు చెల్లించాల్సిందేనని పట్టు పట్టడంతో అధిక మొత్తంలో పన్ను వసూలు జరిగినట్లు అధికారులు తెలిపారు. ఎవరైతే పన్నులను చెల్లించారో ఆయా దుకాణాలను మరల తెరిచి వేశారు. అలాగే ఇంటి పన్నులు చెల్లించని వారి కుళాయి కనెక్షన్లను తొలగించి వేశారు. ఈరోజు 15 కుళాయి కనెక్షన్లు తొలగించినట్లు రెవెన్యూ సిబ్బంది తెలిపారు. పన్నులు చెల్లించిన వెంటనే మరల కుళాయిలను పునరుద్ధరిస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా దీర్ఘకాలంగా ఉన్న మొండిబకాయలపై దృష్టి సారించామన్నారు. 2024–25 ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరడంతో యుద్ధ ప్రాతిపదికన పన్ను వసూళ్ల ప్రక్రియను ముమ్మరం చేశామన్నారు. ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరానికి గాను 52.33 కోట్ల రూపాయలు పన్ను వసూలు జరగాల్సి ఉండగా ఇప్పటివరకు 24.72 కోట్ల రూపాయలు వసూలు అయినట్లుగా తెలిపారు. మిగిలిన మొత్తాన్ని కూడా శతశాతం వసూలు చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు. ప్రజలు తమ ఆస్తి, ఖాళీ స్థలములు పన్నులు, నీటి చార్జీలను వెంటనే చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు.

## 9 ఎకరాల కొత్త చెరువులో సుమారు 6 ఎకరాల మేర ఆక్రమణలు

**పాతపట్నం మేజర్ న్యూస్: మార్చ్ 6:**

రియల్ ఎస్టేట్ గా మార్చి రాళ్లు పాతు తుండగా అడ్డగించి రెవిన్యూ అధికారులకు పిర్యాదు చేసిన తెలుగు తమ్ముళ్లు. ఆక్రమణలను తొలగించి







ఆక్రమణ దారులపై చర్యలు చెపడతామన్న తహసీల్దార్.పాతపట్నం మండలం,ప్రహరాజపాలెం రెవిన్యూ విలేజ్ సర్వేనెంబర్ 18లో సుమారు 9 ఎకరాల 20 సెంట్లు విస్తీర్ణంలో కొత్త చెరువును మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ప్రధాన అనుచరుడు,సర్పంచ్ ప్రతినిధి సుమారు 80 సెంట్లు వరకు ఆక్రమించికుని రియల్ ఎస్టేట్ గా మార్చుతుండగా పాతపట్నం తెలుగుదేశం నాయకులు ఈరోజు పరిశీలించి తహసీల్దార్ కు పిర్యాదు చేయడం జరిగింది చెరువు వద్దకు తహసీల్దార్,రెవిన్యూ సిబ్బంది చేరుకుని ఆక్రమణను గుర్తించారు అలాగే చెరువు గర్భం సుమారు 6 ఎకరాలు వరకు ఆక్రమణలకు గురైందని తెలియజేయడంతో చెరువు మొత్తం సర్వే చేయించి ఆక్రమణలు తొలగించి బాధ్యులు పై చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ తెలిపారు అదేవిధంగా సదరు మాజీ ఎమ్మెల్యే అనుచరుడు జగనన్న కాలనీ, ప్రహారాజపాలెం రెవెన్యూ పరిధిలో చాలా వరకు ప్రభుత్వ స్థలాలు,డి పట్టా భూములు ఆక్రమించుకుని విక్రయించినట్లు ఆరోపణలు ఉన్నాయి..

## గంజాయి కేసులో ఇద్దరు అరెస్టు



**నెల్లిమర్ల, మార్చి 6, మేజర్‌న్యూస్:**

నెల్లిమర్ల పట్టణంలో గురువారం గంజాయిని తరలిస్తున్న ఇద్దరిని అదుపులో తీసుకోవడంతో పాటు వారి వద్ద ఉన్న 160 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ బి గణేష్ వెల్లడించారు. పట్టణంలోని చంపావతి నదీతీరం థామస్ పేట ఫుట్‌బాల్ గ్రౌండ్ వద్ద ఒడిషా రాష్ట్రం రాయగడ నుంచి నెల్లిమర్ల పట్టణానికి తరలిస్తున్న వ్యక్తిని అదుపులో తీసుకోవడంతో పాటు చిన్న చిన్న ప్యాకెట్లు చేసి గంజాయి అలవాటు ఉన్న వినియోగదారులకు అందజేస్తున్న మరొక మైనర్ ని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. ఈ కేసులో గంజాయి రవాణా చేస్తున్న రాయగడ ఫారెస్ట్ కాలనీకి చెందిన ఈశ్వర్ మీనియాక, నెల్లిమర్ల డైట్ కాలనీకి చెందిన మైనర్ ని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. గంజాయి రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉందని నిందితులకు కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. ఎవరైనా గంజాయి రవాణా చేస్తున్నా, విక్రయిస్తున్న 9122109444 ఫోన్ నెంబరుకి సమాచారం ఇవ్వాలని, వివరాలు ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని చెప్పారు.

## జాతర విజయవంతంలో పోలీస్ సేవలు అమోఘం



**చీపురుపల్లి, మార్చి 6, మేజర్‌న్యూస్:**

ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి జాతర విజయవంతం చెయ్యడంలో పోలీస్ సేవలు అమోఘమని డిఎస్పీ ఎస్ రాఘవులు ప్రశంసించారు. యాత్ర విజయవంతానికి సహకరించిన పోలీస్ సిబ్బందికి డిఎస్పీ ఎస్ రాఘవులు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం స్థానిక పోలీస్ స్టేషన్ లో గురువారం నిర్వహించారు. సన్మాన కార్యక్రమంలో డిఎస్పీ రాఘవులు మాట్లాడుతూ భక్తులకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా, ట్రాఫిక్ నియంత్రణ, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తమ సిబ్బంది పూర్తిస్థాయిలో సహకరించి జాతర విజయవంతానికి కృషి చేశారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. సన్మాన కార్యక్రమంలో సీఐ జి శంకర్రావు, ఎస్ ఐ ఎల్ దామోదర రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

## పరిశ్రమ ఏర్పాటుకు రంగం సిద్ధం..!

### భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**పార్వతీపురం మార్చి 6, మేజర్‌న్యూస్**

జిల్లా కేంద్రంలో జీడిపప్పు పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించి రంగం సిద్ధమైంది. ఎందుకు కావాల్సిన భవనాన్ని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ స్వయంగా పరిశీలించారు. దీన్ని ఏర్పాటు చేస్తే ఎంతోమంది గిరిజనులకు ఉపాధి లభించడమే కాకుండా, జీడిపప్పును తయారు చేసి విదేశాలకు ఎగుమతి చేయవచ్చు అన్న సంకల్పంతో దీన్ని ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డు లోని మార్కెట్ గోదాంలో జీడి పరిశ్రమ స్థాపించేందుకు ఉన్న అనుకూలత, అవకాశాలను జిల్లా కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్ అన్నారు. గురువారం అధికారులతో కలసి జీడి పరిశ్రమ స్థాపనకు సాధ్యా సాధ్యాలను నిశితంగా పరిశీలించారు. బాయిలర్ ఏర్పాటు, ముడి సరుకు నిల్వ, యంత్రాల ఏర్పాటు, అవసరమైన వసతులు కల్పనకు జీడి పరిశ్రమ వ్యాపారులతో మాట్లాడారు. వాహనాల రవాణా సౌకర్యం, నీటి వసతిసదుపాయాలను అడిగితెలుసుకున్నారు. పరిశ్రమ స్థాపనతో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, పరిశ్రమలకు ప్రోత్సాహం లభిస్తుందని వెల్లడించారు. వినూత్న ఆలోచనలతో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పిందెందుకు ముందుకు వచ్చిన ఔత్సా హికలను అనుమానతులను త్వరితగతిన మంజూరు చేస్తామన్నారు. ఈ సందర్భంగా లో ఆయన వెంట ఐటీడీఏ పీవో అశుతోష్ శ్రీవాస్తవ, ఏపీవో మురళీధర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు సుధా రాణి, జిల్లా ఉద్యానవన అధికారి బి.శ్యామల, జిసిసి డిఎం మహేంద్ర కుమార్, జిల్లా అగ్రి ట్రేడ్, మార్కెటింగ్ అధికారి ఎల్. అశోక్, సైంటిస్ట్ కెవికె రాజు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కె.సాయి కృష్ణ చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహాలపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి

### జిల్లా కలెక్టర్ ఎ. శ్యాం ప్రసాద్



**పార్వతీపురం మార్చి 6, మేజర్‌న్యూస్**

జిల్లా లోని వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆహారం అందేలా తనిఖీలు నిర్వహించి నిరంతర పర్యవేక్షణ ఉండాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యాం ప్రసాద్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయ ఛాంబర్లో వసతి గృహాల పనితీరుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహాల్లో మెనూ ప్రకారం సక్రమంగా నాణ్యమైన భోజనం అందిస్తున్నది లేనిది, విద్యా భోధన, తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణ అంశాలపై సహాయ సంక్షేమ అధికారులు తనిఖీలు నిర్వహించి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. పల్లె నిద్రలో భాగంగా వసతి గృహాల పరిశీలనలో మంజూరు చేసిన పనుల పురోగతి, పూర్తి కావలసిన పనులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్య సమాచారాన్ని రిజిస్టర్ లో నిర్వహిస్తున్నది, లేనిది ఆరోగ్య కార్యకర్తలు పనితీరుపై పక్కాగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. వసతి గృహాల్లో ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంకా అవసరమైన చోట వసతులు కల్పించేందుకు తన దృష్టికి తీసుకురావాలని కోరారు. డార్మెటరీ లో ఐరన్ పడక మంచాల మరమత్తులు, అవసరమైన చోట్ల పెయింటింగ్ పనులు చేపట్టాలన్నారు. విద్యార్థుల భద్రతలో భాగంగా వసతి గృహాల్లో కారిడార్ వద్ద, ఆవరణలో సి సి కెమెరాలు ఏర్పాటుచేసి కమాండ్ కంట్రోల్ ద్వారా నిఘా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పదో తరగతి విద్యా సంవత్సరానికి ఏ బి గ్రేడ్లు లలో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ చంద్ర బాబు, జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ సాధికారత అధికారి ఎమ్.డి.గయాజుద్ధిన్, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారితాధికారి ఎస్.కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పెంటకోట సంహిత డాక్టర్ పట్టా పొందడం పట్ల పలువురు హర్షం



**మునగపాక, మార్చి 6, మేజర్‌న్యూస్**

మండలంలో చూచికొండ – గణపర్తి గ్రామ వాస్తవ్యులు పెంటకోట దుర్గ నాయుడు – ఆదియమ్మ, కాండ్రేగుల అప్పారావు– సత్యవతి మనవరాలైన పెంటకోట దుర్గ నాగ సంహిత ఎంబిబిఎస్ పూర్తి చేసుకుని గురువారం డాక్టర్ పట్టా పొందడం పట్ల బంధుమిత్రులు, గ్రామస్తులు, మండలంలోని ప్రజా ప్రతినిధులు హర్షం వెలిబుచ్చారు, సామాన్య రైతు కుటుంబంలో జన్మించి సంహిత తల్లిదండ్రులు పెంటకోట అప్పారావు, పెంటకోట వెంకటరత్నం దంపతుల సరస్వతి పుత్రిక పెంటకోట దుర్గ నాగ సంహిత పదవ తరగతి, ఇంటర్మీడియట్ విశాఖలో చదివి ఎంబిబిఎస్ శ్రీకాకుళంలో రిమ్స్ విద్య యూనివర్సిటీలో పూర్తిచేసి నేడు డాక్టర్ అవార్డు తీసుకున్న పలువురు అభినందనలు తెలియజేశారు, తండ్రి పెంటకోట అప్పారావు హౌస్ ఇంటీరియర్ వర్క్ చేస్తూ జీవనోపాధి సాగిస్తూ కుమార్తెను డాక్టర్ చదివించి, అందరికీ ఆదర్శంగా నిలిచాడు.